


# వుదయం

VOODAYAM తెలుగు దినపత్రిక





హైదరాబాద్ | 14-12-2025 ఆదివారం | సంపుటి : 26 | సంచిక : 277 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | www.voodayam.com

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on


## తిరువనంతపురం కార్పొరేషన్ బీజేపీ వశం

- కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర..
- కార్యకర్తల కృషి వల్లే ఓడించాం
- కేరళ అభివృద్ధి బీజేపీతో మాత్రమే సాధ్యం
- ప్రధాని నరేంద్ర మోడీ హర్షం
- బీజేపీ నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు

12 లో



# ఉప్పల్‌లో మెస్సీ పండగ

## ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో సీఎం రేవంత్‌రెడ్డి మ్యాచ్

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- స్టేడియం పరిసరాల్లో సందడి
- గ్యాలరీలోని అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ గిఫ్ట్
- తెలుగు ప్రజల అభిమానం సంతోషాన్నిచ్చింది.. ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి
- వీక్షించిన రాహుల్‌గాంధీ, ప్రియాంక కుమారుడు, కుమార్తె



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్ బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్ బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఉప్పల్ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, లియోనెల్ మెస్సీ మ్యాచ్ నిర్వహించారు. సింగరేణి ఆర్ఆర్ టీంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉండగా అపర్ణ టీంలో లియోనెల్ మెస్సీ ఉన్నాడు. సరిగ్గా 8 గంటల సమయంలో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ సందర్భంగా రేవంత్‌రెడ్డి టీం అద్భుతంగా రాణించింది. వరుసగా రెండు గోల్స్ సాధించింది రేవంత్‌రెడ్డి టీం అనంతరం స్వయంగా లియోనెల్ మెస్సీ గ్రౌండ్‌లోకి దిగి మ్యాచ్ ఆడాడు. అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి గ్రౌండ్ లోకి దిగి, గోల్ కూడా కొట్టాడు.

మిగతా 12లో..



### పది నిమిషాల్లో వెళ్లిపోయిన మెస్సి..

- అభిమానుల ఆగ్రహం
- కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేస్తూ అసహనం
- క్షమాపణ చెప్పిన బెంగాల్ సీఎం మమత
- ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తా అరెస్ట్...

## విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు

- క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**


కాలానుగుణంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మక మార్పులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలుగా విద్యారంగాన్ని అత్యున్నత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, "విద్యార్థులకు నాణ్యమైన విద్య" అనే లక్ష్యంతో ప్రభుత్వం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని...

మిగతా 12లో..

## మంత్రాల నెపంతో వ్యక్తి హత్య

- కాల్చి బూడిద చేసిన గ్రామస్తులు..
- ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు
- తామే హత్య చేసినట్లు నిందితులు మల్లేష్, నరేష్
- నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

12 లో





ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్న

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్
- ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపాటు

12 లో

## రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం

### స్వాగతం పలికిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ తదితరులు

ఉప్పల్ వేదికగా మెస్సీతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరగనుంది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మెస్సీ మధ్య ఫుడ్‌బాల్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ ఘన స్వాగతం పలికారు. అనంతం ఎయిర్‌పోర్టు నుంచి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అనంతరం అక్కడి నుంచి ఉప్పల్‌కు చేరుకోనున్నారు. అక్కడ సీఎం రేవంత్ రెడ్డి, మెస్సీ మధ్య జరిగే ఫుడ్‌బాల్ మ్యాచ్‌ను రాహుల్ గాంధీ వీక్షించనున్నారు. అనంతరం తిరిగి ఢిల్లీ వెళ్తారు.





తెలంగాణ క్యూఆర్ కోడ్‌తో

## చేనేత శాలువా

- ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్లకు చెందిన నేతన్న నల్ల విజయ్ కుమార్‌కు అభినందన

12 లో

## రామేశ్వరం కేఫ్‌లో అఖిలేష్ యాదవ్, కేటీఆర్ భోజనం

### కేఫ్ రుచులను ఆస్వాదిస్తూ పలు అంశాలపై ఇరువురు నేతల చర్చ



- అద్భుతమైన రుచులు అంటూ యజమాని శరత్‌ను అభినందించిన అఖిలేష్
- అనంతరం తలసాని శ్రీనివాస్ నివాసానికి వెళ్లిన నేతలు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం హైదరాబాద్‌లోని ప్రసిద్ధ..

మిగతా 12లో..

## రోడ్డు ప్రమాదంలో నలుగురు స్పాట్‌డెడ్

### పంచాయతీ ఎన్నికలకు వెళ్తుండగా యాక్సిడెంట్



**వుదయం, మెదక్ :**

మెదక్ జిల్లాలో పెను విషాదం నెలకొంది. ఓ గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక సంఘటన పెద్ద శంకరంపేట సమీపంలోని 161వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఓటు వేయడానికి వెళ్తుండగా మృత్యువు కబళించింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగీ గ్రామానికి చెందిన లింగ మ య్య, సాయమ్మ, వారి పిల్లలు మానస, సాయిగా గుర్తించారు. వీరంతా హైదరాబాద్‌లోని లింగ ంప ల్లిలో నివాసం ఉ ంటున్నారు. స్వగ్రామంలో ఓటు వేసేందుకు తమ ద్విచక్ర వాహనంపై బయలుదేరిన ఈ కుటుంబం, గమ్యస్థానానికి చేరుకోకముందే రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు వారిని కబళించింది.

**ఘటనా స్థలిలో విషాద దృశ్యాలు..**

అతివేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. ప్రమాద ధాటికి నలుగురూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు గమనించి సమాచారం అందించేలోపే వారు తుదిశ్వాస విడిచారు. మృతదేహాలు రోడ్డుపై పడి ఉన్న తీరు చూసి స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

## నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక భూ సేకరణను నిరాకరించాలి
- కేంద్రానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ

**వుదయం, హైదరాబాద్ :**

కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.



2026–2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్ – కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక–కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై–ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్–2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు – రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క–సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరిత గతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.




వుదయం
సంపాదకీయం

# ‘ఉపాధి’ ఉసురు తీస్తున్న బిజెపి

్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన ి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ ట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు గ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య ర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి రత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె గలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారత శంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొని ాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిం ంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవు ంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని ాపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ ట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది కరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అభివృద్ధి వడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాది ంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపిం గలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని రింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక క్కడానికి పూనుకున్నారు.

005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు పయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే %-% ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశ పెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది.గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి. ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది.ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే- నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

# రాజీ ఎరుగని విప్లవ యోధుడు

త దేశంలో ప్రముఖ కమ్యూ నిస్టు ్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. ర్థి సంఘం నేతగా ప్రారంభమైన న రాజ కీయ ప్రస్థానంలో తొలుత ెస్ లోనే ఓనమాలు దిద్దుకున్నారు. ంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించ ి సీపీఐలో చేరారు. తెలంగాణ ుధ పోరాటంలో పాల్గొని అనంతరం ం ఆవిర్భా వంలో కీలక పాత్ర ంచారు. ఆ క్రమంలో ఆయన అంతర్జా స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, ిటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో లు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు ాలు మావోసేటుంగ్, చౌఎన్‌లై తోనూ య్య సన్నిహిత సంబంధాలు కలిగి ారు. 1952 నుంచి 1966 వరకు సభ సభ్యునిగా పని చేశారు. మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి, ాంతం రాజీ ఎరగని పోరాట ఘనిగా నిలిచి పోయారు. కామ్రేడ్ పున్నయ్య రేపల్లె మండలం ప్పపాలెం లోని భూస్వామ్య ుంబంలో 1914 డిసెంబరు 14న ంచారు. తల్లి దండ్రులు చారుమతి, య్య. భార్య జగదాంబ. ప్రారంభంలో ప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ యం స్కూల్‌లో చదివి, బందరు ల్ కళాశాలలో ఇంటర్మీ డియట్, మారు ఎ.సి. కాలే జీలో బి.ఎ.పూర్తి ు. 1930లో దేశ స్వాతంత్ర్యం కోసం టం సాగించిన నాటి తరం నేతలతో పనిచేసి అనుభవాలను పంచుకు ు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం మాన్ని తాత్కాలికంగా రద్దు టంతో అసంతృప్తి చెంది బసవ య్య ప్రజల సమస్యలు సోషలిస్టు స్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న సంతో 1934 -35లో కమ్యూనిస్టు లో చేరారు. గుంటూరులో జరిగిన ర్థుల సమ్మెకు నాయకత్వం వహించి, విద్యార్థుల్కెన వై.వి.కృష్ణారావు, మాద యణ స్వామి, మోటూరు హనుమంత , లావు బాగంగాధర రావుతో కసి లో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని చి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడ ప్రధాన కార్యదర్శిగా, అదే సమ లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ య కార్యదర్శిగా పని చేశారు. 0లో గుంటూరు జిల్లా పార్టీ కార్యద బాధ్యతను స్వీకరించారు. 1943లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికై .1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. య మహాసభలో కేంద్ర కమిటికి ఎన్ని య్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత ఐ.(ఎం) పొలిట్‌బ్యూరోకు ఎన్నిక రు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల తుదిశ్వాస విడిచే వరకూ కొనసా . మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు బడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం మైన సేవందించారు. నిర్దిష్ట పరిస్థి నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన ్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత కి, భారతదేశ ప్రజ విముక్తికి గణనీయ సేవలం దించారు. తెలంగాణ టంలో ప్రముఖ పాత్ర వహించిన ంకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. ాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ రయ్య, చండ్ర రాజేశ్వరరావు ల్కెన ప్రముఖులతో పాటు కీలక ను పున్నయ్య పోషించారు. తెలంగాణ ట నిర్వహణకు అవసరమైన నిధుల కరణ, ఆయుధాల కొనుగోలు, చేరవే ప్రధాన భాధ్యత బసవ పున్నయ్యదే. ుధ పోరాటాన్ని విరమించి విప్లవ ్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర హించారు. భారతదేశ కమ్యూనిస్టు మంలో అగ్రగణ్యుల్కెన నాయకులో ుగా ఎదిగారు.రహస్య జీవనం ంచిన సందర్భం, ప్రభుత్వం దమన కు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభ సాయంతో భారత దేశంలో విప్లవ నకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం కర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ పున్నయ్య కీలక పాత్రధారి. భారత ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరంగా స్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ ంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు మ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు. నాడు దేశంలోనూ, అంతర్జాతీయం గానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొం టున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ ఆయనకు లభిం చింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాంతం పట్ల నిబద్ధతతో కూడిన దేశభక్తి ప్రపూ ర్ణుడు బసవ పున్నయ్య.భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహా లను, ఎత్తుగడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచిం చారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించే వారు. పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు. రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. బసవ పున్నయ్య ఆరేళ్ల పాటు అజ్ఞాత వాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను రెండుసార్లు జైల్లో పెట్టింది . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్క రించుకోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చని పోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత పరమైన సూత్రీకరణల్లో క్రియాశీక పాత్ర నిర్వహించారు. 1990లో సోవియట్ యూనియన్ కుప్ప కూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించ బడినా సడలని కమ్యునిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు.మాకినేని నిరంతరం చదివేవారు, రు.

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం



మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపు కుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకు రావడమే కాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అను నిత్యం గృహోపకరణాలు అయిన లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా జీవన యానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవం లక్ష్యం. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది.అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి రహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియ కుండానే మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూ అదుపూ లేకుండా పెరు గుతున్నది. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదేవే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకు పోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యత వహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ (సముద్ర కెరటాలు) విద్యుత్ వనరులపై ఆధార పడాలి. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కవగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం,

ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాల వైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమై ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,

# బయో ఫ్యూయెల్‌కు ప్రోత్సాహం ఏదీ?



మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళి మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్ల గింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహోలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బొరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్చేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటిపోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజల నుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగా గల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కవగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని

ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# కోతుల బెడద మానవ తప్పిదమా!



రైతులకు కోతుల వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం అందించే విధానాలు కూడా అవసరం.

. వైద్య పరిశోధనలు, న్యూరాలజీ, ప్రవర్తనా శాస్త్రం, వ్యాక్సిన్ అభివృద్ధి వంటి రంగాల్లో కోతులు మానవాళికి ఎనలేని సేవ చేశాయి. ప్రకృతి పరంగా చూస్తే అడవుల్లో విత్తనాల వ్యాప్తి, అడవుల పునరుత్పత్తిలో కోతుల పాత్ర అపారం. అయితే నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.ఇటీవలి కాలంలో ''ఇందుగలదందు లేదని సందేహము వలదు'' అన్నట్లుగా పల్లె-పట్నం తేడా లేకుండా కోతుల సంచారం విపరీతంగా పెరిగి పోయింది. ఒకప్పుడు అడవులు, కొండలు, అటవీ అంచుల్లో మాత్రమే కనిపించిన కోతులు నేడు నగర వీధుల్లో, అపార్ట్ మెంట్లలో, ఆసుపత్రుల్లో, విద్యా సంస్థల్లో, మార్కెట్లలో, దేవాలయాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ మానవ నిత్య జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఈ నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలంటే అంతర్జాతీయ కోతుల దినోత్సవం భావన, కోతుల ప్రాధాన్యం, అలాగే ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న కోతుల బెడద – ఈ మూడు కోణాలను సమగ్రంగా చూడాల్సిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 14న అంతర్జాతీయ కోతుల దినోత్సవం జరుపు కుంటారు. 2000వ సంవత్సరంలో అమెరికాలో కళాశాల స్థాయిలో సరదాగా మొదలైన ఈ దినోత్సవం క్రమంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. అధికారికంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన దినం కాకపోయినా, కోతుల జీవితం, వాటి ప్రవర్తన, పర్యావరణంలో వాటి పాత్రపై అవగాహన కల్పించడంలో ఈ దినం కీలకంగా మారింది. జన్యుపరంగా మనిషికి అత్యంత దగ్గరైన జీవులలో కోతులు ముఖ్యమైనవి. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం మనిషి డీఎన్ఏతో కోతుల డీఎన్ఏకు 95 శాతం పైగా సామ్యముంది. వైద్య పరిశోధనలు, న్యూరాలజీ, ప్రవర్తనా శాస్త్రం, వ్యాక్సిన్ అభివృద్ధి వంటి రంగాల్లో కోతులు మానవాళికి ఎనలేని సేవ చేశాయి. ప్రకృతి పరంగా చూస్తే అడవుల్లో విత్తనాల వ్యాప్తి, అడవుల పునరుత్పత్తిలో కోతుల పాత్ర అపారం. అయితే నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, మానవ నివాసాలు అటవీ ప్రాంతాల్లోకి విస్తరించడం, రహదారులు, పరిశ్రమలు, గనుల తవ్వకాలు పెరగడం వల్ల కోతుల సహజావాసాలు నాశన మవుతున్నాయి. ఫలితంగా ఆహారం కోసం, ఆశ్రయం కోసం కోతులు గ్రామాలు, పట్టణాల వైపు వస్తున్నాయి. భారత దేశంలోనే సుమారు 30 కోట్లకు పైగా కోతులు ఉన్నాయని అంచనాలు చెబుతున్నాయి. ఇందులో రీసస్ మకాక్, లాంగూర్ వంటి జాతులు ప్రధానమైనవి. కొన్ని రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉత్తర భారతదేశం, మధ్య భారతదేశం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి ప్రాంతాల్లో కోతుల జనాభా గణనీయంగా పెరిగింది. కోతుల బెడద కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం కొన్ని ప్రాంతాల్లో పంట నష్టాల్లో 10 నుంచి 15 శాతం వరకు కోతుల వల్లే జరుగుతున్నాయి. వరి, మక్క, పప్పు దినుసులు, కూరగాయలు, పండ్ల తోటలు కోతుల ప్రధాన లక్ష్యంగా మారుతున్నాయి. గ్రామాల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు రాత్రింబగళ్లు పొలాల్లో కాపలా కాస్తున్న దృశ్యాలు సాధారణమయ్యాయి. పట్టణాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇళ్లలోకి చొరబడి ఆహారం ఎత్తుకుపోవడం, విద్యుత్ తీగలు తెంచడం, నీటి ట్యాంకులు ధ్వంసం చేయడం, వాహనాలకు నష్టం కలిగించడం వంటి సంఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కొన్ని సందర్భాల్లో కోతుల దాడుల్లో పిల్లలు, వృద్ధులు గాయపడిన ఘటనలు కూడా నమోదయ్యాయి. భారతీయ సమాజంలో కోతులకు ఆధ్యాత్మిక గౌరవం ఉంది. హనుమంతుడి ప్రతీకగా కోతులను పవిత్రంగా భావించడం వల్ల చాలాచోట్ల వాటిని అడ్డుకునేందుకు ప్రజలు సంకోచిస్తారు. అయితే ఆ గౌరవం, ప్రేమే కొన్నిసార్లు సమస్యకు కారణమవుతోంది. ఆలయాల వద్ద, రోడ్ల పక్కన కోతులకు ఆహారం పెట్టడం వల్ల అవి మానవ ఆహారానికి అలవాటు పడుతున్నాయి. సహజంగా అడవుల్లో దొరికే ఆహారం కంటే పట్టణాల్లో లభించే ఆహారం సులభంగా దొరకడం వల్ల కోతులు తిరిగి అడవులకు వెళ్లాలనే ఆసక్తి కోల్పోతున్నాయి. ఈ పరిస్థితికి పరిష్కారం కోసం సమగ్ర దృష్టితో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మొదటగా కోతుల సమస్యను కేవలం ''అవాంతరం''గా కాకుండా ఒక పర్యావరణ సమస్యగా ప్రభుత్వం గుర్తించాలి. కోతుల జనాభా, వాటి సంచారం, సమస్య తీవ్రతపై శాస్త్రీయ అధ్యయనాలు జరగాలి. రాష్ట్రాల వారీగా కోతుల జనగణన చేపట్టి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలి. రెండవది, కోతుల సహజావాసాలను పునరుద్ధరించాలి. అటవీ ప్రాంతాల్లో ఫల వృక్షాల పెంపకం, నీటి వనరుల అభివృద్ధి ద్వారా కోతులు తిరిగి అడవుల్లోనే నివసించేలా చర్యలు తీసుకోవాలి. మూడవది, పట్టణాల్లో కోతులకు ఆహారం పెట్టడంపై కఠిన నియంత్రణలు అవసరం. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఇది కోతులకే కాదు, మనిషికీ ప్రమాదకరమని వివరించాలి. నివారణ చర్యలుగా కొన్ని రాష్ట్రాల్లో అమలవుతున్న స్టెరిలైజేషన్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలి. కోతుల జనాభా నియంత్రణకు ఇది ఒక శాస్త్రీయ మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల నుంచి కోతులను సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించే విధానాలను మానవతా దృక్పథంతో అమలు చేయాలి. రైతులకు కోతుల వల్ల పంట నష్టం జరిగితే నష్టపరిహారం అందించే విధానాలు కూడా అవసరం. సౌర విద్యుత్ ఫెన్సింగ్, బయో ఫెన్సింగ్ వంటి ఆధునిక పద్ధతులకు ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వాలి. చివరగా చెప్పాలంటే, అంతర్జాతీయ కోతుల దినోత్సవం మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది. కోతులను ప్రేమించడం అంటే వాటిని పట్టణాల్లోకి ఆహ్వానించడం కాదుబీ వాటి సహజ జీవన విధానాన్ని గౌరవించడం. కోతుల సంరక్షణ, మానవ భద్రత – ఈ రెండింటికీ సమతుల్యత సాధించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాదు,

## ట్రంప్ దెబ్బకు
# హెచ్-1బి వీసాదారుల విలవిల !



అమెరికాకు రావాలనుకునేవారి సోషల్ మీడియా అకౌంట్‌లను సునిశితంగా పరిశీలించాల్సిందేనని ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ కొత్తగా తీసుకువచ్చిన విధానంతో వందలాది భారతీయ హెచ్-1బి వీసాదారులు, వారి కుటుంబాలు భారత్‌లో చిక్కుకుపోయాయి. ఈ పరిస్థితి మూకుమ్మడిగా వీసా నియామకాల రద్దుకు, రీ షెడ్యూలింగ్‌కు దారి తీసింది. దీనివల్ల అనేకమంది ఉద్యోగాలు ప్రతిష్టంభనలో పడ్డాయి, వారి కుటుంబ జీవితాలకు అంతరాయం కలిగింది. హెచ్-1బి వీసాలపై వున్న వందలాదిమంది భారతీయులు వారితో పాటూ హెచ్-4 మీద ఆధారపడిన వారి భాగస్వాములు, వారిపిల్లలు అందరూ కూడా భారత్‌లోనే వుండిపోయారు. కొన్ని కేసుల్లో, కుటుంబాలు విడిపోయాయి. కొంతమంది కుటుంబ సభ్యులు అమెరికాలో వుంటే మరికొంతమంది కుటుంబ సభ్యులు భారత్‌లో వుంటున్నారు. వెంటనే వెనక్కి తిరిగి వెళ్ళాలనుకున్నా వెళ్ళలేని పరిస్థితి, అంతులేని జాప్యం కొనసాగుతోంది. ఈ గందరగోళం చాలా ఎక్కువగా కనిపిస్తోంది. సోషల్ మీడియా పోస్టుల్లో, వాట్సాప్ గ్రూపుల్లో వారి ఆవేదన స్పష్టంగా వెల్లడవుతోంది. ఉద్యోగాలు ఎంతోకాలం వుండకపోవచ్చు, పాఠశాలలకు అటంకాలు కలుగుతున్నాయి. పిల్లలు వారి కుటుంబాల నుండి వేరుపడుతున్నారు. ఈ నెల మధ్య నుండి చివరి వరకు గల ఇంటర్వ్యూలన్నింటినీ అమెరికా కాన్సులేట్లు రద్దు చేశాయి. చాలా అప్పాయింట్‌మెంట్లను వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేశారు. మరికొన్నింటి జూన్ వరకు వెళ్ళిపోయాయి. ఇంతటి పెను మార్పులకు కారణం అమెరికా విదేశాంగ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానమే. డిసెంబరు 15నుండి హెచ్-1బి, హెచ్-4 దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ అదనపు ప్రక్రియతో ప్రతి రోజు చేయాల్సిన ఇంటర్వ్యూల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. మూకుమ్మడి రద్దులు కూడా చోటు చేసుకున్నాయి. మీ వీసా అప్పాయింట్‌మెంట్ రీ షెడ్యూల్ అయిందని మీకు ఇ మెయిల్ వచ్చినట్లైతే మీకు కొత్త అప్పాయింట్‌మెంట్ తేదీనివ్వడంలో మిషన్ ఇండియా మీకు సాయపడుతుంది అంటూ భారత్‌లోని అమెరికా ఎంబసీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

# మరోసారి పాక్ పరువు పాయే..

అంతర్జాతీయంగా మరోసారి పాకిస్తాన్ పరువు పోయింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలిసేందుకు ఆ దేశ ప్రధాని షాబాజ్ షరీఫ్ ఒంటరిగా కూర్చొని గోళ్లు గిల్లుకోవడం కనిపించింది. దాదాపు 40 నిమిషాల పాటు నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇందుకు సంబంధించిన వీడియోలో నెట్టింట వైరల్‌గా మారాయి. ఓ సమావేశంలో పాల్గొనేందుకు షాబాజ్ షరీఫ్ తుర్కమేనిస్తాన్ అష్గాబాత్‌కు వచ్చారు. ఇదే సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం వచ్చారు. ఈ సందర్భంగా పుతిన్‌తో సమావేశానికి పాక్ ప్రధాని ఆసక్తి చూపించారు. ఈ క్రమంలో ఇద్దరు నేతల సమావేశానికి షెడ్యూల్‌ను నిర్ణయించారు. ఈ మేరకు సమావేశం హాలు వద్దకు షాబాజ్ చేరుకోగా.. సహాయకులు పాక్ ప్రధానిని అడ్డుకున్నారు. షాబాజ్ వారిని పట్టించుకోకుండా బలవంతంగా లోపలికి వెళ్లిపోయారు. పుతిన్ కోసం దాదాపు 40 నిమిషాలు నిరీక్షించారు. సమావేశం హాలులో షాబాజ్ ఒక్కడే కూర్చొని గోళ్లు కొరుక్కుంటూ కనిపించాడు. దాదాపు 40 నిమిషాల తర్వాత పాక్ ప్రధానిని పుతిన్ కలిశారు. అయితే, పుతిన్ అదేసమయంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్‌తో సమావేశమయ్యారు. తుర్కమేనిస్తాన్ నేతతో మాట్లాడేందుకు ఆసక్తి చూపించిన పుతిన్.. పాక్ ప్రధానితో మాట్లాడేందుకు పెద్దగా ఆసక్తి చూపించలేదని తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. పాక్ ప్రధానిని పుతిన్ పెద్దగా పట్టించుకోకపోవడం ఇదే తొలిసారేం కాదు. సెప్టెంబర్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలోనూ పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వెంట పడుతూ కనిపించారు.

## ఎట్టకేలకు వీడిన సస్పెన్స్..
# 14న బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక





న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికపై ఎట్టకేలకు సస్పెన్స్ వీడింది. ఈ మేరకు ఎన్నికకు సంబంధించి రేపటి నుంచి ఆశావహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 14న బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల్లో జాతీయ కార్యవర్గ సభ్యులకూ నామినేషన్లు వేసే అవకాశం కూడా ఉంది. అయితే, 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జేపీ నడ్డా పదవీ కాలం 2023లో ముగిసింది. 2024 లోక్‌సభ ఎన్నికల, ఇతర కారణాలతో ఆయన పదవీ కాలం పొడిగించగా.. ప్రస్తుతం ఆయనే జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాగా, పార్టీ అధిష్టానం పాటు ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఓ అభ్యర్థిని జాతీయ అధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేసి నామినేషన్ వేయిస్తారు. అప్పుడు ఎన్నిక ఏకగ్రీవం అవుతంది. కానీ, ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే.. రాష్ట్ర రాజధానులలో ఓటింగ్ నిర్వహిస్తారు. అనంతరం పోలైన ఓట్లను ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయంలో లెక్కిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పోటీ చేయాలంటే అభ్యర్థి కనీసం 15 సంవత్సరాల పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలనే నిబంధన ఉంది. ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి 3 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు.

# మరోసారి హెచ్ఐవీ డెంజర్ బెల్స్..
## ఆ జిల్లాలో 7400 మందికి పాజిటివ్

న్యూఢిల్లీ: దేశంలోని పలు రాష్ట్రాల్లో మరోసారి హెచ్ఐవీ డెంజర్‌బెల్స్ మోగిస్తోంది. పరిస్థితి పైకి అంతా బాగానే ఉన్నా లోలోప వైరస్ జనాల మధ్య జోరుగా వ్యాపిస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తాజాగా బిహార్ రాష్ట్రంలో ఒకే జిల్లాలో 7,400 మంది హెచ్ఐవీ బాధితులు ఉండటం సంచలనం రేపుతోంది. వీరిలో ఏకంగా 400 మంది చిన్నారులు ఉండటం పరిస్థితిని మరింత ఆందోళన పెట్టిస్తోంది. హెచ్ఐవీ, ఎయిడ్స్ విషయంలో ఓ వైపు ప్రభుత్వాలు ఎంతగా ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఈ ఉదాంతాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చనే చర్చ జరుగుతోంది. బిహార్‌లోని సీతామఢీ జిల్లాలో 7400 హెచ్ఐవీ బాధితులు ఉన్నట్టు ఓ అధికారిక నివేదిక పేర్కొంది. జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ నిర్వహించిన పరీక్షల్లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. అయితే వైరస్ బారిన పడిన చిన్నారులకు వారి తల్లిదండ్రుల నుంచే ఈ వ్యాధి సంక్రమించినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు హెచ్ఐవీ బారిన పడితే వారి పిల్లలు పుట్టుకతోనే ఈ వైరస్ బాధితులవుతున్నారని వైద్యులు చెబుతున్నారు. తల్లితండ్రుల నిర్లక్ష్యం, తెలియని అమాయకత్వం వల్ల అభం శుభం తెలియని పసికందులు ఈ మహమ్మారికి బాధితులుగా మారుతున్నారు. దీంతో ఈ వైరస్ పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఐటీ రంగానికి చెందిన వారిలో హెచ్ఐవీ సంక్రమణ శాతం పెరుగుతోందని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాజాగా హెచ్చరించింది. విచ్చలవిడి వీకెండ్ పార్టీలు, డ్రగ్స్, మత్తు ఇంజెక్షన్ల వినియోగంతో ఈ సమస్య పెరుగుతోందని తెలిపింది.

# అన్నా హజారే పోరాటం..




వచ్చే నెల 30న నిరాహార దీక్ష ప్రకటన

ముంబై: ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే మరోసారి నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. ఈసారి బీజేపీ ప్రభుత్వంపై తన నిరసన అస్త్రాన్ని ప్రయోగించబోతున్నారు. పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో మహారాష్ట్రలోని బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు జనవరి 30న మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధితో నిరాహార దీక్షకు దిగబోతున్నట్లు తాజాగా ప్రకటించారు. ఇప్పుడు తాను చేపట్టబోయే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందని 88 ఏళ్ల అన్న అజారే స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో విఫలమైందని చాలా కాలంగా అన్నా అజారే ఆరోపిస్తున్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022లోనే రాలేగావ్ సిద్ధిలో హజారే నిరాహార దీక్షకు దిగారు. అయితే లోకాయుక్తను అమలు చేస్తామని నాటి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హామీతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి లోకాయుక్త చట్టం ముసాయిదాను రూపొందించారు. ఈ చట్టాన్ని మహారాష్ట్ర శాసనసభ ఉభయ సభలు ఆమోదించాయి. తరువాత రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అయితే ఇంకా ఆ చట్టం క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నా హజారే పేర్కొన్నారు. ఇదే విషయంలో తాను సీఎం ఫడ్నవీస్ కు ఏడు లేఖలు రాసినా స్పందన రాలేదని దీంతో ఇక తాను నిరాహార దీక్షకు దిగుతానని స్పష్టం చేశారు.

# శాంతి, సయోధ్యకు సహకరించండి
## మణిపూర్ ప్రజలను కోరిన రాష్ట్రపతి ముర్ము

శాంతి, సయోధ్య, సామ రస్యత, అవగాహనలతో కలిసి మెలిసి జీవించడానికి జరిగే ప్రయ త్నాలకు మద్దతునివ్వాల్సిందిగా మణిపూర్‌లోని అన్ని కమ్యూనిటీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి వుందని చెప్పారు.సేనాపతి జిల్లాలో ఒక రిసెప్షన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గిరిజన వారసత్వానికి, సంస్కృతికి గర్వకారణ మైన ఈ జిల్లాలో పర్యటించడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. సానుకూల సామాజిక మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాన మహిళా స్వరమైన నుపీ లాల్ స్మారక దినోత్సవాన్ని ఈరోజు దేశం జరుపుకుంటోందని ఆమె పేర్కొన్నారు. అధిక సంఖ్యలో గిరిజన కమ్యూనిటీలు కలిగిన సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం కలిగిన రాష్ట్రం మణిపూర్ అని ఆమె కొనియాడారు. సేనాపతి జిల్లాల్లో ఈ వైవిధ్యత స్పష్టంగా కనిపిస్తుందన్నారు.అన్నికమ్యూనిటీల మధ్య శాంతి, సయోధ్యలు, సామరస్యత, అవగాహనలు నెలకొనాలని, ఇందుకు గానూ జరిగే కృషికి అందరూ తోడ్పడాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. శాంతి కోసం ఈ రాష్ట్ర ప్రజలు పడుతున్న తపనను ప్రభుత్వం అర్థం చేసుకుందన్నారు.

## నోబెల్ శాంతి పురస్కార గ్రహీత
# నర్గెస్ మొహమ్మది మళ్లీ అరెస్ట్



నోబెల్ శాంతి పురస్కార గ్రహీత, ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదిని స్థానిక పోలీసులు మరోసారి అరెస్టు చేశారు. ఇటీవల మరణించిన ఓ మానవ హక్కుల న్యాయవాది స్మారక చిహ్నం వద్ద నివాళులర్పిస్తుండగా ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె మద్దతుదారులు, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు వెల్లడించాయి. అయితే, ఆమె అరెస్టుపై ఇరాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. మహిళల హక్కుల కోసం, ఇరాన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నర్గెస్ మొహమ్మది మూడు దశాబ్దాలకు పైగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ఆమె అనేకసార్లు జైలుకు వెళ్లారు, కఠిన శిక్షలు అనుభవించారు, కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఆమె అలుపెరగని పోరాటానికి గుర్తింపుగా 2023లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఆ పురస్కారం ప్రకటించే సమయానికి కూడా ఆమె జైల్లోనే ఉన్నారు.

## యూరప్‌లో చర్చలకు
# అమెరికా బృందం?

ఉక్రెయిన్-రష్యా సంక్షోభంపై యూరప్‌లో జరిగే చర్చలకు అమెరికా తన బృందాన్ని పంపే అవకాశం ఉంది. ఈ విషయాన్ని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. అయితే ఎలాంటి ఒప్పందాలు కుదరని ఇలాంటి చర్చలతో అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ విసిగిపోయారని తెలిపింది. వైట్‌హౌస్ మీడియా సెక్రటరీ కరోలిన్ లీవిట్ విలేకరులతో మాట్లాడుతూ రెండు దేశాల వైఖరితో ట్రంప్ నిరాశ చెందారని, యూరప్‌లో జరిగే చర్చల్లో శాంతి ఒప్పందం కుదరడానికి నిజమైన అవకాశం ఉంటే ట్రంప్ ప్రతినిధి బృందాన్ని పంపుతారని తెలిపారు. 'సమావేశాల కోసమే సమావేశాలంటే ట్రంప్ విసుగ్గా ఉన్నారు' అని లీవిట్ చెప్పారు. అయితే ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ నాయకులతో ట్రంప్ ఫోన్లో మాట్లాడారని, ఈ సంభాషణల్లో యూరప్‌లో చర్చల ప్రస్తావన కూడా వచ్చిందని తెలిపారు. ఉక్రెయిన్-రష్యా సంక్షోభం ముగింపునకు త్వరగా చర్యలు తీసుకోవాలని ట్రంప్ కోరుకుంటున్నారని, ఈ రెండు దేశాలతో గతరెండువారాల్లో అమెరికా అధికారులు 30 గంటలకు పైగా చర్చలు జరిపారని, కానీ ఎలాంటి ఒప్పందం కుదరలేదని లీవిట్ తెలిపారు.

## ఎలాన్‌మస్క్‌కు ఇమ్రాన్ ఖాన్
# మాజీ భార్య బహిరంగ లేఖ



పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మాజీ భార్య జెనీమా గోల్డ్‌స్మిత్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు బహిరంగ లేఖ రాశారు. తన ఖాతాలో విజిబిలిటీ ఫిల్టరింగ్ సరిచేయాలని కోరారు.జైలులో శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్ పరిస్థితి గురించి తాను పెడుతున్న పోస్టులు ప్రజలకు చేరడం లేదని వెల్లడించారు. తాను ఇమ్రాన్ ఖాన్ గురించి పెడుతున్న పోస్టులను ఎక్స్ వేదికగా అణచివేస్తున్నారని ఆరోపించారు. వాక్ స్వాతంత్ర్యం ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఎవరూ వినని వాక్ స్వాతంత్ర్యం కాదు కదా అని ప్రశ్నించారు. కనీసం తన కుమారులు కూడా ఆయనను కలిసేందుకు అనుమతించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇమ్రాన్ ప్రాథమిక మానవ హక్కుల లేని ఒక రాజకీయ ఖైదీ అని ప్రపంచానికి చెప్పడానికి తనకు ఎక్స్ మాత్రమే మిగిలి ఉందని జమీమా ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దానికి కూడా రీచ్ సున్నా అని ఆరోపించారు. ఇదిలా ఉంటే ఇమ్రాన్ ఖాన్ 1995లో టీవీ జర్నిలిస్ట్ అయిన జమీమాను వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2004లో వీరు విడాకులు తీసుకున్నారు. అప్పటికే వీరికి ఇద్దరు కుమారులు జన్మించారు. విడిపోయినప్పటికీ జమీమా ఇమ్రాన్ ఖాన్ మంచి స్నేహితులుగా ఉండేవారు.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలి..
# రాహుల్ గాంధీ ప్రతిపాదన



న్యూఢిల్లీ: ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపాదన పెట్టారు. కాలుష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం ప్రభావం ఉందని చెప్పారు. దుప్పటిలా కప్పుకున్న విషపూరితమైన గాలిలో ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిలియన్ల కొద్ది చిన్నారులు విషపూరిత గాలి వల్ల ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారని వాళ్ల జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారని, వృద్ధులు శ్వాస తీసుకోలేక ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈ విషయం సభలో ఉన్న ప్రతిఒక్కరూ అంగీకరించాల్సిందేనని వ్యాఖ్యానించారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్చ జరపాలని రాహుల్ కోరారు. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఢిల్లీలో అయితే దారుణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాలుష్యం నేపథ్యంలో అక్కడ ఆంక్షలు విధించాల్సి వస్తోంది. చలికాలం వచ్చిందంటే ప్రజలు కనీసం ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి.

## ఉపాధి హామీ రోజులు 125కు పెంపు..
# పథకం పేరు మార్పు!

జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్ 2005 (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరును కేంద్ర ప్రభుత్వం మార్చనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పేరును మార్చి 'పూజ్య బాపూ రోజ్‌గార్ గారంటీ యోజన' (పీజీఆర్‌జీవై)గా నామకరణం చేసే నిర్ణయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కొత్త పేరుతో పాటు ఈ స్కీం కింద కనీసం ఉపాధి రోజుల సంఖ్యను కూడా కేంద్రం పెంచనుంది. ఇంతకుముందు ఈ పథకం కింద ఏటా కచ్చితంగా వంద రోజుల ఉపాధిని అందించేవారు. ఈ సంఖ్యను 125కు పెంచడంతోపాటు రోజు కూలీని రూ.240కు కేంద్రం సవరించినట్లు తెలుస్తోంది. దీని కోసం కేంద్రం 1.5 లక్షల కోట్ల నిధులను కూడా కేటాయించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, ప్రస్తుతం ఈ పథకం ద్వారా 15.4 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని. వీరిలో మూడోవంతతు మహిళలున్నారని అంచనా.

# వాషింగ్టన్‌లో రికార్డు స్థాయి వరదలు



కొన్ని రోజుల నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా వాషింగ్టన్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరదలు సంభవించాయి. ఈ వరదల్లో కొన్ని వంతెనలు, రెండు ఇళ్లు పునాదులతో సహా కొట్టుకునిపోయాయి. అనేక కుటుంబాలు ఇళ్లపై కప్పులపై చిక్కుకునిపోయాయి. ఈ వరదలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వరదల కారణంగా వాషింగ్టన్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. కనీసం 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గవర్నర్ బాబ్ ఫెర్గూసన్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు ఎక్స్ ఖాతాలో తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు వరద ప్రభావానికి గురయ్యాయి. అనేక వంతెనలు, ప్రధాన రోడ్లు మునిగిపోయాయి. వీటిలో కొన్ని కొట్టుకునిపోయాయి. సియాటిల్‌కు తూర్పున ఉన్న రోడ్డుపై కొండచరియలు విరిగిపడ్డంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కెనడా సరిహద్దున ఉన్న నగరాలు సుమాస్, నూక్‌సాక్, ఎవర్సన్‌ల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించారు. సుమాస్ మేయర్ బ్రూస్ బాష్ మాట్లాడుతూ ఇలాంటి వరదలు రావడం నాలుగేళ్ల తరువాత ఇదే మొదటిసారని చెప్పారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని నదులు కూడా ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఆదివారం వరకూ కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో వరద ఉధృతి మరింతగా పెరుగుతుందనే ఆందోళన అధికారులు, ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# గాజాలో పున:ప్రారంభమైన
## విశ్వవిద్యాలయాలు

గాజాలో దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విశ్వవిద్యాలయాలు పున:ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గాజా సిటీలో ఇస్లామిక్ యూనివర్సిటీకి చెందిన అహ్మద్ తోటా అనే విద్యార్థి ఎన్నో భయాలు, భవిష్యత్తు మీద ఆశతో తొలిసారి తన క్లాస్‌రూమ్‌కి చేరుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ యూనివర్సిటీ క్యాంపస్ ఇప్పటకే చాలా వరకు ధ్వంసమైంది. చెల్లాచెదురుగా పడిపోయిన భవనాలు, వాటి శిథలాలే మధ్యే ఉన్న ఈ యూనివర్సిటీ క్లాస్‌రూమ్‌లో తాను కూర్చోవడం, ఇలాంటి క్షణం ఇంత త్వరగా రావడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. అహ్మద్ జూలైలో ఉన్నత పాఠశాల నుండి 93 శాతంతో ఉత్తీర్ణుడయ్యాడు. ఇతను ఇజ్రాయిల్ వరుస వైమానిక దాడుల వల్ల, ఫోన్, కొవ్వొత్తి వెలుగుల్లోనే చదువుకున్నట్టు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. 'నా చుట్టూ ఉన్నవన్నీ శిథిలావస్థకు చేరుకుంటున్నాయనే భావిస్తూనే చదువుకున్నాను. ప్రతిరాత్రి నాకు నేను చెప్పుకున్నాను. మేము అన్నీ కోల్పోయినా, చదువును మాత్రం కోల్పోకూడదు అని దృఢంగా అనుకున్నాను' అని అన్నారు. హిబా అమె అనే యువతి కూడా రెండేళ్ల తర్వాత యూనివర్సిటీకి చేరింది. 2023 నుంచి ఆమె ఆన్‌లైన్‌లోనే చదువుకుంది. ఇప్పుడు క్లాస్‌రూమ్‌లోకి అడుగుపెట్టగానే ఉద్వేగానికి గురైనట్లు తెలిపారు. 'ఖాళీ సీట్లు, దెబ్బతిన్న గోడలను చూసినప్పుడు.. తిరిగి వెనక్కి చూసుకుంటే..కేవలం చదువుకోవడం మాత్రమే కాదని నేను గ్రహించాను. భవిష్యత్తు ముగిసిపోలేదు. మనం మన జీవితాలను పునర్మించుకోగలమని ఇది రుజువు చేస్తోంది' అని ఆమె అన్నారు.


# 40 మిలియన్ డాలర్లు చెల్లించండి..
## జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి కోర్టు ఆదేశం




సుమారు 40 ఏళ్ల పాటు స్నానం చేసిన తర్వాత జాన్సన్ బేబీ పౌడర్ వాడినట్లు ఆ ఇద్దరు మహిళలు తమ కేసులో ఆరోపించారు. టాల్కమ్ పౌడర్ వల్ల ఆరోగ్యం దెబ్బతిన్నదని, పలు మార్లు శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని, కీమోథెరపీ కూడా చేయించుకున్నట్లు చెప్పారు. కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మరో పిటీషన్ దాఖలు చేయనున్నట్లు జాన్సన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. జాన్సన్ అండ్ జాన్సన్ ఉత్పత్తులపై సుమారు 67 వేల మంది కేసు ఫైల్ చేశారు. బేబీ, టాల్కమ్ పౌడర్లతో క్యాన్సర్ వస్తున్నట్లు ఆరోపించారు. కానీ తమ ఉత్పత్తులు సురక్షితమైనవని కంపెనీ చెబుతున్నది. తమ ఉత్పత్తుల్లో ఆస్‌బెస్టాస్ ఉండదని, క్యాన్సర్ రాదు అని కంపెనీ చెప్పింది. 2020 నుంచి అమెరికాలో జాన్సన్ కంపెనీ టాల్కమ్ పౌడర్‌ను అమ్మడం లేదు.

జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీకి కాలిఫోర్నియా కోర్టు భారీ జరిమానా విధించింది. ఇద్దరు మహిళలకు సుమారు 40 మిలియన్ల డాలర్లు చెల్లించాలని తన తీర్పులో ఆదేశించింది. ఆ కంపెనీకి చెందిన టాల్కమ్ బేబీ పౌడర్ వాడడం వల్ల తమకు ఒవేరియన్ క్యాన్సర వచ్చినట్లు ఆ ఇద్దరు మహిళలు కోర్టులో దావా వేశారు. కెంట్ అనే మహిళలకు 2014లో క్యాన్సర్ నిర్ధారణ అయ్యింది. ఇక 2018లో స్కల్జ్ అనే మహిళకు క్యాన్సర్ నిర్ధారించారు. ఇద్దరూ కాలిఫోర్నియా నివాసితులే.

## కాలుష్య కోరల్లో దిల్లీ



దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం సమస్య తీవ్రమైంది. శీతాకాలం కావ డంతో పరిస్థితి మరింత దిగజారింది. తాజాగా వాయు నాణ్యత సూచీ 387గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. శనివారం తెల్లవారుజామున నగరంలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పివేయడంతో దృశ్యగోచరత తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. ఎయిర్‌పోర్టులో విమాన సర్వీసులు సాధారణంగానే కొనసాగుతున్నాయని.. విమానాల సమయాల్లో మార్పు లను తెలుసుకోవడానికి ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. రాజధానిలోని 18 ప్రాంతాల్లో 400కంటే ఎక్కువ వాయు నాణ్యతసూచీలు నమోదైనట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు.



# నాలుగు గ్రామాలు విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం

**ఖానాపురం, డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు కోసం సొసైటీ పిఏసి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ జడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్ అభ్యర్థులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని కొత్తూరు, రంగాపురం, వేపచెట్టుతండా,బద్రుతండా గ్రామాల లోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు జాటోత్ రమేష్, భూక్య వెంకన్న, వీరన్న, గాడుదల రామదుడయ్యతోపాటు వార్డు సభ్యులతో కలిసి ఆయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఈ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను మాయమాటలను ప్రతి ఇంటి వ్యక్తులకు తెలుపుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరుతున్నారు. వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకై వేపచెట్టుతండా, కోమటిపల్లితండా, రేవతాండలో నాయకులతో కార్యకర్తలతో మహిళలతో పాదయాత్ర నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రేవతండలో ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో సర్పంచ్ అభ్యర్థికి పూర్తి మద్దతు తెలుపుతూ తేజావత్ శ్రీను అనే యువకుడు తన వంతు సహాయంగా ఒక వెయ్యి రూపాయలు విరాళంగా అందించుకుంటూ నా వంతుగా ఓట్లు వేయించే బాధ్యత నాదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుస అశోకు, కోరే రాము, బూస కుమారు, సొంటి లక్ష్మణ్, బంధరపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఎంబడి రవీందర్ జయంతి వేడుకలు

## మహా అన్నదాన, వేడుకలలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు అయూబ్

**వరంగల్, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ కీర్తిశేషులు ఎంబడి రవీందర్ జయంతి సందర్భంగా అండర్ బ్రిడ్జి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, కార్పొరేటర్ గుండేటి నరేందర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాట ప్రభాకర్, విడుద వీరన్న, మైమూర్ భాష, కమాలుద్దీన్, చిరు వ్యాపారుల అధ్యక్షులు గజ్జల లింగన్న పాల్గొన్నారు. ఎంబాడి రవీందర్ కుమారులు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వరంగల్ నగరానికి ఎనలేని సేవ చేశారని, వారి సేవలను కొనియాడుతూ అతని మరణం కాంగ్రెస్ పార్టీకి వరంగల్ నగరానికి తీరని లోటని గుర్తు చేశారు. కార్పొరేటర్ గుండేటి నరేందర్ మాట్లాడుతూ ఒక మంచి మిత్రుని కోల్పోవడం దురదృష్టకరమని అతని సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంబడి రవీందర్ కుమారులు కూడా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాలని వారి డివిజన్లోని సమస్యల పరిష్కారానికి ముందుండాలని అలాగే ప్రజలకు అండగా ఉండాలని సూచన చేశారు.

# మంచి గుణగణాలు గల అభ్యర్థులని గెలిపియండి

## బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్

**నర్సంపేట డిసెంబర్ 13 వుదయం ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజా ఐక్య కూటమి చైర్మన్ దాసు సురేష్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో రేపు 14, 17 వ తారీకు జరగబోయేటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని మచ్చ లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతా మనీ హామీ ఇస్తున్నటువంటి మంచి నీతి నిజాయితీపరులు గల అభ్యర్థులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచి అభ్యర్థులను గెలు పొందించుకొని తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని అటువంటి దృఢ సంకల్పంతో మనందరం కూడా కలిసి ముందుకు పోవాలని ఏదైతే గ్రామంలో వచ్చేటువంటి నిధులతోటి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామనే నాయకులనే ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడి అనునిత్యం ప్రజల వెనువెంట ఉండే అటువంటి అభ్యర్థులను ఎన్నుకొని ఈ రాష్ట్ర ఈ జిల్లా మరియు మండల గ్రామ అభివృద్ధికి పాటు పడుతా అనేటువంటి వ్యక్తులను మాత్రమే ఎన్నుకొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు.

# పాస్‌పోర్టు గల్లంతు...సమాచారం ఇవ్వగలరు

## దొరికిన వారికి తగిన పారితోషకం

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తుమ్మెనల గ్రామానికి చెందిన వెల్ముల ధర్మాయి వంశీ (లచ్చన్న కుమారుడు) కు సంబంధించిన W3061991 నంబర్ పాస్‌పోర్టు గల్లంతైంది.ఇటీవల ధర్మపురి నుంచి తుమ్మెనల గ్రామానికి బైక్‌పై ప్రయాణిస్తున్న సమయంలో ఈ పాస్ పోర్టు ఎక్కడో పోయినట్లు గుర్తించారు. పాస్‌పోర్టు వ్యక్తిగతంగా అత్యంత ముఖ్యమైన పత్రం కావడంతో,ఎవరి కైనా ఇది దొరికినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా నేరుగా 7386465506 సెల్ నంబర్‌కు సమాచారం అందించాలని బాధితుడు కోరుతున్నారు.పాస్‌పోర్టును అందించిన వారికి తగిన పారితోషకం అందజేస్తా మని బాధితుడు తెలిపారు.సంబంధిత అధికారులు మరియు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జైనా సర్పంచ్ అభ్యర్థి రమాదేవి భువనేశ్వర్

**ధర్మపురి డిసెంబర్ 13(వుదయం విలేకరి):**



జైనా గ్రామ సర్పంచ్ అభ్యర్థి కట్ట. రమాదేవి భువనేశ్వర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.ఆమె నిర్వహిస్తున్న ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేసి, జైనా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ప్రచార కార్యక్రమాల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# రాజారం అభివృద్ధికి సర్పంచ్ అభ్యర్థి ఎదులాపురం. మహేందర్ హామీలు

## కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిచండి

**ధర్మపురి డిసెంబర్ 13(వుదయం విలేకరి):**



రాజారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏదులాపురం మహేందర్ రాజారం గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వచ్చారు. గెలుపొందిన వెంటనే రామాలయ నిర్మాణం, ప్రతి వాడలో మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు–డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. రైతులకు ధాన్య కొనుగోలు కేంద్రాల్లో న్యాయమైన తూకం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కుల సంఘ భవనాల నిర్మాణం హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఉచిత కారు సౌకర్యం, యువత కోసం ఓపెన్ జిమ్, వీధి దీపాలు, ప్రతి ఆరు నెలలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ప్రకటిం చారు.గ్రామ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని విజ్ఞప్తి చేశారు.

# కొండాపురం గ్రామ సర్పంచ్ గా

## కనుకుట్ల మంజుల అశోక్ రాయపర్తి

**డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని కొండాపురం గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కనుకుట్ల మంజుల అశోక్ బిఆర్ఎస్ అభ్యర్థి చిర్ర దేవేంద్ర పోటీలో పాల్గొనగా గ్రామంలో 1279 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థికి 625, టిఆర్ఎస్ అభ్యర్థికి 472 రాగా టిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి కనుకుట్ల మంజుల అశోక్ 153 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్ కనుక్కుట్ల మంజుల అశోక్ మాట్లాడుతూ కొండాపురం గ్రామ ప్రజలు మా పై నమ్మకంతో అత్యధిక మెజార్టీ తో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని ప్రగతి పతంలో ముందుకు నడిపిస్తానని,అందరం కలిసి మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని నన్ను ఆశీర్వదించిన ప్రజానేకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..

**జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**

జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 54 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల మోతే రోడ్డు పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు వివిధ హోదాల నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సేవే లక్ష్యం

**ధర్మపురి డిసెంబర్ 13(వుదయం విలేకరి):**

కోసునూర్‌పల్లి గ్రామంలో ఉపసర్పంచ్‌గా, సర్పంచ్‌గా మొత్తం 10 సంవత్సరాల అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశారు. వెంకటమ్మ చెరువు రోడ్డు,సిసి రోడ్లు, ప్రతి ఇంటికి నల్లా నీరు, వీధిదీపాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డ్, పోచమ్మ తల్లి ఆలయం, హనుమా న్ ఆలయం వద్ద కెనాల్ స్లాబ్ వంటి పనులు చేపట్టారు.

# ఎన్నికల శంఖారావంలో ఎదుర్కోలేక ప్రత్యర్థులకు ఓటమి భయం..ఖన్నా

**వర్ధన్నపేట/ఐనవోలు డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



ఎన్నికల వేళ గ్రామాల్లో వెల్లువెత్తుతున్న ప్రజా మద్దతును జీర్ణించుకోలేక ప్రత్యర్థులు అక్కసుతో దిగజారిన రాజకీయాలకు పాల్పడుతున్నారని బీజేపీ అభ్యర్థి ఖన్నా తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఓటమి ఖాయమని గ్రహించిన ప్రత్యర్థులు భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యంపై నేరుగా చేసిన దాడేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధినే జీవిత లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్న తనపై దాడులు చేయడం ద్వారా ప్రజల స్వేచ్ఛాయుత ఓటు హక్కును కాలరాస్తున్నారని ఖన్నా ఆరోపించారు. సకల కులాల ఐక్యతకు ప్రతీకగా కమ్యూనిటీ భవనాల నిర్మాణం, అంగన్వాడీ సెంటర్ భవనాల ఏర్పాటు, వృద్ధాప్య–వితంతు పింఛన్లను వేగవంతంగా అమలు చేయడం తమ తొలి ప్రాధాన్యాలుగా స్పష్టం చేశారు.యువత భవిష్యత్తే లక్ష్యంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మద్యపానం, బెల్ట్ షాపులు, గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తప్పవని ఖన్నా తేల్చిచెప్పారు. మండలాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రజల మధ్య నిలబడితే నీరాజనాలు పలుకుతున్నారని, అదే ప్రత్యర్థులకు మంట పుట్టిస్తోందని విమర్శించారు.ఎన్ని బెదిరింపులు, ఎలాంటి దాడులు ఎదురైనా ప్రజల ఆశయాల సాధన కోసం తాను వెనుకడుగు వేయబోనని ఖన్నా స్పష్టం చేశారు. అభివృద్ధి, పారదర్శక పాలనతో గ్రామ భవిష్యత్తును మార్చే శక్తి బీజేపీకే ఉందని, తుది తీర్పు ప్రజలే బ్యాలెట్ ద్వారా చెప్పబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత సర్పంచ్ రాయిని యాకన్న

**రాయపర్తి డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన రాగి శోభారాణి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండూరు గ్రామ నూతన సర్పంచ్ రాయిని యాకన్న కొలనపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి కలసి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గిరగని రాజు ఉప సర్పంచ్ మహమ్మద్ బుషీర బేగం యూసఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నూరు గ్రామ సర్పంచ్ గా చినపాక రజిత రాంబాబు

**రాయపర్తి డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని సన్నూరు గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చినపాక యాకమ్మ ఎల్లయ్య, బిఆర్ఎస్ అభ్యర్థి చినపాక రజిత రాంబాబు పోటీలో పాల్గొనగా కాంగ్రెస్ అభ్యర్థి పై టిఆర్ఎస్ అభ్యర్థిక 143 ఓట్ల మెజారీతో టిఆర్ఎస్ అభ్యర్థి చినపాక రజిత గెలుపొందారు.ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్ చినపాక రజిత రాంబాబు మాట్లాడుతూ సన్నూరు గ్రామ ప్రజలు మా పై నమ్మకంతో అత్యధిక మెజార్టీ తో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని ప్రగతి పతంలో ముందుకు నడిపిస్తానని,అందరం కలిసి మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని నన్ను ఆశీర్వదించిన ప్రజానీ కానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడే రెండో విడత పోలింగ్

## హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

**హనుమకొండ, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి):**



రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలుహనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు -961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# సులుభతరం చేసే మేనేజ్మెంట్ యాప్

**వరంగల్, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి):**




డాక్టర్ అశోక్ పాండే ప్రముఖ విద్యావేత్త ఫౌండర్ ఆఫ్ బ్రెయిన్ ఫీడ్ కాకాని బ్రహ్మం అన్నారు. నగరంలోని ఈటి టెక్ ఎక్స్ సమ్మిట్ లో లైఫ్ బోర్డ్ టెక్నాలజీ వారు డెవలప్ చేసిన స్కూల్ ఫస్ట్ యాప్ లాంచ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్రహ్మం మాట్లా డుతూ యాప్ స్టడీ మెటీరియల్ ఆబ్జెక్టివ్ ఆన్లైన్ పరీక్షల పనితీరును విశ్లేషణలు అందిస్తుందని తెలిపారు. ఒయాసిస్ విద్య సంస్థల చైర్మన్ డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి మాట్లాడుతూ స్కూల్ ఫస్ట్ యాప్ ను స్కూల్ జోన్ ఫ్యామిలీ జోన్ అనేది రెండు భాగాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకున్నటు వంటి అవకాశాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత దేశం లోని ఉన్న అన్ని రాష్ట్రాల విద్యావేత్తలు స్కూల్ లీడర్స్ కరస్పాండెంట్స్ పాల్గొని పాఠశాలకు విద్యార్థులకు తల్లిదండ్రులకు మంచి ఉపయకరమైనటువంటి యాప్' గా అందరూ ప్రశంసించారు.

# బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

## రమదూడయ్య విస్తృత ప్రచారం

**ఖానాపురం, డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని రంగాపురం గ్రామం లోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాదుదల రామదూడయ్య కత్తెర గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధి రైతుబంధు రైతు బీమాతో పాటు పలు పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని వివరిస్తూ, యూరియా టోకెన్ల కోసం లైన్ లో మహిళలు వృద్ధులు రైతులు యువకులు విద్యార్థులు రాత్రనకా పగలనకా ఎండనక వాననక నిలబడ్డ సంఘటనలను ఓటర్లకు గుర్తుచేస్తూ, రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం వేదిస్తున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ, ప్రజలకు కత్తెర గుర్తు చేస్తూ, ఈ నెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సర్పంచిగా నన్ను నా ప్యానల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేను షాడో లీడర్ ని కాదు..

## ప్రజల సమస్య నా సమస్యగా భావిస్తా

**సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత**

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 13(వుదయం జిల్లా ప్రతినిధి):**



నేను షాడో లీడర్ ని కాదని ప్రజల సమస్య నా సమస్యగా భావించి గత 18 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రజలకు సేవలందిస్తున్నానని మహాదేవపూర్ బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత అన్నారు శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు దానిలో భాగంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను గెలిపిస్తే సుపరిపాలన అందిస్తానని అన్నారు. మహదేవపూర్ సర్పంచ్ రిజర్వేషన్ మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు రాజకీయంగా కొనసాగుతూనే ప్రజల మధ్య ఉంటు సమస్యలపై ప్రశ్నించడం నా తత్వమని అన్నారు సర్పంచ్ గా అవకాశం ఇస్తే మహాదేవపూర్ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే దిశగా సేవలందిస్తానని అన్నారు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. గత బీ ఆర్ ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆన్కారి ప్రకాష్, తడకల రమేష్, కూర తోట శ్రీహరి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండి ఆలీం ఖాన్, బీ అర్ ఎస్ బలపరిచిన ఆయా వార్డు సభ్యులు ఎండి సల్మాన్ ఖాన్, సాగర్ల రాజు, మమత, రేవెల్లి రాజశేఖర్, మానస, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**నర్సంపేట డిసెంబర్ 13 వుదయం ప్రతినిధి:**



నర్సంపేట పట్టణంలోని ద్వారకాపేటలో ద్వారకా శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవ కరపత్ర ఆవిష్కరణ ధర్మకర్తలు అర్చక బృందం, వికాస తరంగిణి, భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల. శ్రీధరాచార్యలు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీధర ఆచార్యులు మాట్లాడుతూ విశేషమైన మాసం ధనుర్మాసం అని 16 డిసెంబర్ నుండి 14 జనవరి 2025 వరకు నెల రోజుల్లో శ్రీగోదా అమ్మవారికి నిత్య పూజలు అభిషేకలు, తిరుప్పావై ప్రవచనములు, తులసి దళార్చన, సువాసిని ప్రత్యేక పూజలు, ముత్తైదువలకి, 27 న కూడారోత్సవం, 30 న వైకుంఠ ఎకాదశి ప్రత్యేక పూజలు, ఉత్తర ద్వారా దర్శనం, జనవరి 14 న శ్రీ గోదా రంగనాయక కళ్యాణం పల్లకి సేవ తిరువీధి సేవ చివరగా భోగి సంక్రాంతి పర్వదినం వరకు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఆలయ కమిటీ బృందం మట్లాడుతూ కార్యక్రమాల్లో నర్సంపేట గ్రామం ప్రజలు ద్వారకపేట భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమం పరిపూర్ణము చెయ్యాలని చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి వేడుకల్లో వికాస తరంగిణి మరియు ద్వారక పేట భక్త బృందంచే ఆధ్యాత్మిక సేవలు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణములు ఘనంగా జరుగుతాయని వేడుకల్లో పరమహంస పరివ్రాజాకాచార్యులు శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి వారి ఒక రోజు అనుగ్రహబాషణం ఉంటుందని కార్యదర్శి రంగనాథ స్వామి తెలిపారు. ప్రధాన అర్చకులు ఆరుట్ల.వెంకటాచార్య అందరికి మంగళశాసనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గంధ నరేందర్, బూరుగు. సాంబయ్య, మోతె నరేందర్ రెడ్డి, నంధ్యాల సురేష్ రెడీ, గాండ్లోజు. బాష్కరా చారి, వొరంగంటి. సాధానందం, ప్రభాకర్, గుండం కుమారస్వామి, ద్యాగల సురేష్, పాపాని. వేణు, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, తోట అశోక్, మోతె గోవర్ధన్ రెడ్డి, నీరజ గొపగాని వెంకటేశ్వర్లు, మొతె. సవిత, సునీత, విటి మహిళలు కోశాధికారి. మెరుగోజు. రేణుక, ఉపాధ్యక్షులు కోట కల్పన, గర్రెపల్లి. శ్రీనివాస్, యతిపతి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల సెషన్ ను పరిశీలన – డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్

**వరంగల్, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :**



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల ప్రకారం జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ నేడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోర్టు వరంగల్ పరిధిలోని విద్యానగర్ అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల సెషన్ పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వరకు నిర్దేశించిన కాలమన ప్రకారం బాల బాలికలకు అందించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని అవగాహన కల్పించినారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తప్పనిసరిగా టీకాలను తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్నాయని అందులోని సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అందించి అందరికీ ఆరోగ్యం అందుబాటులో ఉండేటట్లు సేవలందించాలని తెలిపారు. సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు వృద్ధి చెందుచున్నాయని వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూచనలతో ప్రజలు ఆరోగ్య ప్రమాణాలు పాటిస్తూ జీవనశైలిలో మార్పు తెచ్చుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు సృజన, సుస్మిత ,అంగన్వాడీ టీచర్ సంధ్య, అంగన్వాడీ ఆయా శుక్రాణి ,ప్రజలు పాల్గొన్నారు.

# పాలకుడిగా కాదు..సేవకుడిగా పని చేస్తా

## కోసునూరు పల్లె సర్పంచ్ అభ్యర్థి ఎన్నం.మౌనిక మధుకర్ రెడ్డి

**ధర్మపురి డిసెంబర్ 13(వుదయం విలేకరి):**



కోసునూరుపల్లె పాలకుడిగా కాదు... మీ ఇంటి సేవకుడిగా పనిచేస్తాను.నా బలం మీ నమ్మకం, నా లక్ష్యం మన గ్రామ అభివృద్ధి అని, కొసునూరుపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థి మౌనిక మధుకర్ రెడ్డి అన్నారు.గ్రామ ప్రజలకు సుపరిచితుడైన మౌనిక మధుకర్ రెడ్డి గత కొంతకాలంగా గ్రామాభివృద్ధికి సేవలందిస్తున్నారని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ప్రజల సేవలోనే కొనసాగుతానని తెలిపారు. కొసునూరుపల్లెను అన్ని రంగాల్లో ముందుండే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని తెలిపారు.రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి, అభివృద్ధి పథంలో కొసునూరుపల్లెను ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు.

# ఆశీర్వదించండి..అందుబాటులో ఉంటా

**ధర్మపురి డిసెంబర్ 13(వుదయం విలేకరి):**



గోవిందుపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజారపు లలిత రాజేశం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేసే పనిలో పట్టుదల, మాటల్లో విశ్వాసం,గ్రామ అభివృద్ధే నా ఆశయం.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని అన్నారు.గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధి,పారిశుధ్యం,తాగునీటి సదుపాయం,మహిళలు,యువతకు ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

# రెండవ దశ పోలింగ్ ప్రక్రియతో పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సజావుగా ఏర్పాట్లు పూర్తి

- ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సజావుగా ఏర్పాట్లు పూర్తి,ఉదయం 7 నుంచి ఒంటిగంట వరకు పోలింగ్,

ఓట్ల లెక్కింపు సమయం, ఉదయం 7.00 గంటల నుండి 1.00 గంట వరకు, మధ్యాహ్నం 2 గం. నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం,మొత్తం సర్పంచ్ స్థానాలు : 151,147 పంచాయతీల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం,ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు :04, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి)** జిల్లాలో 2వ విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా 2వ విడత ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి సంసిద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూల్ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలో రెండోవ విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా 2వ విడత ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పరంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 2వ విడత ఎన్నికల కోసం 1,694 పిఓలు,2411 ఓపిఓలు పాటు వివిధ రకాల బాధ్యతలతో 6 వేల మంది పైగా ఎన్నికల అధికారులు 2వ విడత ఎన్నికల్లో వివిధ హోదాల్లో నిధులు విధుల్లో పాల్గొంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో రెండోవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో 151 గ్రామ పంచాయతీలు ఉండగా , 4 గ్రామ పంచాయతీలు సర్పంచలు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 147 గ్రామ పంచాయతీలకు గాను 473 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. మూడు విడుతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసామని, ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్–2 రిటర్నింగ్ అధికారులకు ముడు విడుతలలో శిక్షణ ఇచ్చాం. సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటివి నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.1412 వార్డులకు గాను , 143 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, 1,269 వార్డులకు గాను 3228 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఆయా అభ్యర్థులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలియజేశారు. బిజినపల్లి, కోడేరు, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, తిమ్మాజీపేట 7 మండలాల్లో 1,269 పోలింగ్ కేంద్రాలు, 1,269 పిఓ లు, 4001 ఓపిఓలు, 151 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. రెండవ విడత పోలింగ్ మండలాల వారీగా ఓటర్ల వివరాలు.......... 1) బిజినపల్లి మండలంలో 35 గ్రామపంచాయతీ లు 324 వార్డులు,పురుష ఓటర్లు 30,695మహిళా ఓటర్లు 31,040ఇతరులు...1మొత్తం..........61,7362) కోడేరు మండలంలో 16 గ్రామపంచాయతీలు,156 వార్డులు,పురుష ఓటర్లు 14900,మహిళా ఓటర్లు 14384,మొత్తం.......... 29,284,3) కొల్లాపూర్ మండలంలో 18 గ్రామపంచాయతీ లు, 168 వార్డులు,పురుష ఓటర్లు 14,748,మహిళా ఓటర్లు 14178,మొత్తం...........28,926,4) నాగర్ కర్నూల్ మండలంలో 18 గ్రామపంచాయతీలు, 178 వార్డులు,పురుష ఓటర్లు 17,091,మహిళా ఓటర్లు 17,324,మొత్తం..........34,415,5) పెద్దకొత్తపల్లి మండలంలో 28 గ్రామపంచాయతీ లు,258 వార్డులు, పురుష ఓటర్లు 24,658,మహిళా ఓటర్లు 24,347,ఇతరులు....3,మొత్తం.......49,008,6) పెంట్లవెల్లి మండలంలో 10 గ్రామపంచాయతీలు, 92 వార్డులు,పురుష ఓటర్లు 9013,మహిళా ఓటర్లు 8886,మొత్తం...........17,899,7) తిమ్మాజీపేట మండలంలో 26 గ్రామపంచాయతీలు, 236 వార్డులు,పురుష ఓటర్లు 16,037,మహిళా ఓటర్లు 16,443,ఇతరులు....1మొత్తం...........32,481,రెండవ విడతలు జరిగే ఎన్నికల్లో 1,27,142 మంది పురుష ఓటర్లు, 1,26,602 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 5 మంది మొత్తం 2,53,749 మంది ఓటర్లు రేపు ఆదివారం ఏడు మండలాల్లో జరిగే రెండోవ విడతలో జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.2వ విడత లో జరిగే ఎన్నికలకు 40 మంది మైక్రో అబ్జర్వర్లతో పాటు 42 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగి పోలింగ్ ప్రక్రియలను జిల్లా కలెక్టరేట్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో నేరుగా వీక్షించేలా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారుపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరిస్తూ, పోటీచేస్తున్న అభ్యర్థులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహించామని, శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఓట్ల లెకింపు పూర్తయి, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలాల్లో మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పారు

. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.

# రెండో విడత పోలింగ్ ఏర్పాట్ల పరిశీలన

రెండో విడత ఎన్నికల పోలింగ్‌కు సన్నద్ధం,

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి తనిఖీ,ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం,

జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎవరైనా సిబ్బంది అనధికారికంగా గైర్హాజరైనట్ల యితే వెంటనే వారి పేర్లను సస్పెన్షన్కు సిఫారసు చేయాలని డిఇఓ ను కలెక్టర్ ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లా రెండోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగావ్యవహరించాలని ,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆయన సందర్శించి ఏర్పాట్ల తీరుతెన్నులను సమీక్షించారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో గుడ్ షెఫర్డ్ హై స్కూల్ ,ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని విడిగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల్లో బందోబస్తు నిర్వహించేందుకు నియమించిన పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ తనిఖీ చేశారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని మైక్రో అబ్జర్వర్లకు సూచనలు చేశారు.బ్యాలెట్ పత్రాలను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేసి ప్యాకింగ్ చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఓటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లతో కూడిన అన్ని బృందాలు హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు వంటి కీలక పోలింగ్ సామాగ్రి తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసు బందోబస్తు ఉండాలని స్పష్టం చేశారు.ఎలాంటి లోపాలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ సదుపాయాలు, రాకపోక మార్గాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం తిమ్మాజీపేట మండల పరిధిలోని అవంచ గ్రామంలో......... రెండోవ విడుత ఆదివారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా తిమ్మాజీపేట మండలంలోని అవంచ గ్రామంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం సందర్శించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్ స్థానిక మండలాధికారులు తదితరులు ఉన్నారు.

## గూడెందొడ్డి సర్పంచ్ గా పద్మావతి నర్సింహులు విజయం



***గద్వాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి)*** ధరూర్ మండల గూడెందొడ్డి గ్రామపంచా యతీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బలపరిచన సర్పంచ్ అభ్యర్థి పద్మావతి నర్సింహులు తన సమీప అభ్యర్థి కుర్వ శారదమ్మ పై 302 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గూడెందొడ్డి లో 1176 ఓట్లు నమోదు కాగా ఉంగరం గుర్తు అభ్యర్థి పద్మావతి నర్సింహులుకు 752 ఓట్లు రాగ బ్యాట్ గుర్తు అభ్యర్థి కుర్వ శారదమ్మకు 450 ఓట్లు వచ్చాయి. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన కుర్వ శారదమ్మ బరిలో నిలిచా రు. కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి సరిత సర్పంచి అభ్యర్థిగా పద్మావతి నర్సింహులు బరిలో నిలిచారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి హోరా హోరి గా జరిగిన ప్రచారం లో భాగంగా గురువారం జరిగిన పోలింగ్లో కె.పద్మావతి నర్సింహులు 302 పైచిలుకు ఓ ట్లతో విజయం సాధించారు. గ్రామస్తులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తమ గెలుపుకు సహకరించారని వాళ్ళందరికీ ధన్యవాదాలు నూతన సర్పంచ్ పద్మావతి తెలిపారు. గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పొలం మధునక్క జోరుగా ప్రచారంజయశంకర్




**భూపాలపల్లి డిసెంబర్ 13(వుదయం జిల్లా ప్రతినిధి):** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పొలం మధునక్క వార్డు సభ్యులతోపాటు నాయకులతో కలిసి శనివారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని యూరియా బస్తాల టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం పెడుతున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ ఈ నెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచిగా



నన్ను నా ప్యానల్ను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి బిఆరెస్ పార్టీ, నాయకులు బండం లక్ష్మీనారాయణ ,కుంభం లక్ష్మారెడ్డి,రత్న లచ్చిరెడ్డి, రత్న రమేష్ రెడ్డి, రత్న లచ్చిరెడ్డి,బందెల వెంకటేష్, మేకల గట్టయ్యా, భూపెల్లి రవితేజ,తలారి రవీసాగర్,రత్న శ్రీకాంత్, ముల్కల పొచ్చిరేడి, తోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**శాయంపేట13 (వుదయం ప్రతినిధి)** పంచాయితీ స్థానిక ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏనుగుల శిరీష & అశోక్ ఈ సందర్భంగా తెలిపారు మైలారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ వీధి వీధికి ప్రచారం చేస్తూ ఉంగరం గుర్తు గెలుపొందాలని ప్రచారం చేయడం జరిగిందిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ నాయకత్వంలో పనిచేస్తూ గ్రామానికి నిధులు తెప్పించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కోరుతున్నాను

# ప్రభుత్వ ఆసుపత్రులను.. బలోపేతమే లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ 13 డిసెంబర్ (వుదయం ప్రతినిధి):** పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులే పేద ప్రజలకు అన్ని రకాలైన వైద్య సేవలు అందుబాటులోనికి తీసుకురావడానికి మా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించి, మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ప్రత్యేకంగా రూపొందించిన యెన్నం హెల్త్ కిట్‌లను పంపిణీ చేశారు. ప్రసవానంతరం తల్లులు, శిశువులకు అవసరమయ్యే కీలక వస్తువులు ఈ హెల్త్ కిట్‌లలో పొందుపరిచినట్లు తెలిపారు. తల్లి–శిశు ఆరోగ్య పరిరక్షణే సమాజ భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానాలు, సిబ్బంది పనితీరును ఆయన సమీక్షించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సేవలను అభినందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర చికిత్సలు, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై ఆర్ఎంఓ డాక్టర్ శ్వేత , డాక్టర్ అర్చన తో చర్చించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా అవసరమైన అన్ని పరికరాల జాబితాను సిద్ధం చేసి, వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ సహకారంతో పాటు తనవంతు కూడా ఆసుపత్రి అభివృద్ధికి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, రోగులతో పాటు ఆసుపత్రికి వచ్చే సహాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వారికి స్నాన సౌకర్యం కల్పించేందుకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా బలోపేతం చేసి, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు సమానమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ మోసిన్, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మిస్తానని బాండ్ పేపర్ హామీ జయశంకర్

**భూపాలపల్లి డిసెంబర్ 13(వుదయం జిల్లా ప్రతినిధి)** మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి సర్పంచిగా గెలిపిస్తే గెలిచిన వంద రోజుల్లో చంద్రుపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని చంద్రుపల్లి గ్రామంలో నిర్మిస్తానని గ్రామస్తులకు బాండ్ పేపర్ ద్వారా చంద్రుపల్లి గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి గురిసింగ బాపు హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మిస్తాడని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి ప్రచారానికి ధీటుగా సర్పంచ్ గా గెలిపిస్తే తప్పకుండా వంద రోజుల్లో



చంద్రుపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మాణం చేపట్టి చూపిస్తానని తెలిపారు.ఈ విషయంపై గ్రామస్థులకు మాట ఇస్తూ బాండ్ పేపర్ లో వ్రాసి ఇస్తున్నానని మాట తప్పితే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. ఇదిలా ఉంటే అధికార పార్టీ చెందిన సర్పంచ్ అభ్యర్థి ప్రజలకు బాండ్ పేపర్ ద్వారా హామీ ఇచ్చిన విషయం వాట్సాప్ గ్రూపులలో హల్చల్ చేయడంతో మండల వ్యాప్తంగా మంత్రి నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకుల పై పలు రకాల చర్చలు జరిగాయి.?

## మల్లు నందిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న సర్పంచ్ ఖన్నా సాహెబ్

**మధిర డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి):** తొండల గోపవరం గ్రామ పంచాయితీ నుండి నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి షేక్ ఖన్నా సాహెబ్ వార్డ్ సభ్యులు చేబ్రోలు కృష్ణ,మేడేపల్లి భవాని,బొబ్బిల వీరవేంకయ్యా,షేక్ బికారసాహెబ్, సుంకర రామారావు,కాశీబోయిన రాధా నరసింహారావు,ఐలపోగు కృపవర, కాశీబోయిన అరుణ, శేషుకుమార్,మరియు గ్రామ పంచాయితీ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ క్యాంపు ఆఫీస్ నందుఅమ్మ ఫౌండేషన్ చైర్మన్తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినిని కలిసిఆశీర్వాదం తీసుకోడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్,వాసిరెడ్డి రవి,నారెడ్లవెంకటరెడ్డి,నల్లమల్లబాబురావు,వాసిరెడ్డి వెంకటరావు టీడీపీ నాయకులు నబి,సూర్యదేవార



పూర్ణచంద్, వేల్పుల సత్యం,బొబ్బిల రాంబాబు,కాశీబోయినరామకృష్ణ,వేల్పుల గోపి వేల్పుల సంబయ్యా,మామిళ్ళ నరేష్,పగడాల సురేష్,చేబ్రోలు సంబయ్యా,కాశీబోయిన సీతయ్యా బాబు,షేక్ ఉద్దాండు,షేక్ సుభాని,వేల్పుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలి

దమ్మపేట పోలీస్



**దమ్మపేట డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):**దమ్మపేట మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా రేపు అనగా ఆదివారం స్థానిక సంస్థల రెండో పేజ్ ఎలక్షన్ దమ్మపేట మండలంలో జరుగుతున్నందున, ఈ యొక్క ఎలక్షన్ 31 పంచాయతీలు గాను 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ప్రజలందరూ సహకరించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. అలాగే పోలింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున ఎవరు కూడా 100 మీటర్ల లైన్ లోపల ఎటువంటి వాహనాలు కానీ మరియు గుమ్మిగుడి ఉండడం కానీ చేయరాదు. అలాగే పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల లోపల గాని మరియు బయట గాని ఎటువంటి టెంట్లు వేయడం కానీ కుర్చీలు వేయడం గాని మీటింగులు పెట్టడం కానీ చేయకూడదు. దమ్మపేట పోలీసు వారి హెచ్చరించడం జరిగింది

## జమలాపురం పాదయాత్రగా బయలుదేరిన చిలుకూరు గ్రామ ప్రజలు



మధిర,డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క సూచనల మేరకు చిలుకూరు గ్రామంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన కుక్కమల్ల సునీల్ కుమార్ గెలుపొందడం జరిగింది. గెలుపొందిన సందర్భంగా మొక్కుబడులు తీర్చుకునేందుకు వెంకటేశ్వర స్వామి సన్నిధానం జమలాపురం కు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాదయాత్రగా బయలు దేరినారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భట్టి విక్రమార్క సహకారంతో గ్రామంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల మూలంగానే చిలుకూరు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని తెలిపారు. గెలుపొందిన వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి):** గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించనున్న చిన్న చింతకుంట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవరకద్రం మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, కౌకుంట్ల, మిడ్జిల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకు రాలు క్యాత్యాయని,జిల్లా కలెక్టర్ విజయేంది రాబోయ, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ సామాగ్రి ఏర్పాట్లను, భోజన సదుపాయాన్ని పరిశీలించారు.



## మధిర అంబేద్కర్ సెంటర్‌లో బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు. రోడ్డుపైనే పడిగాపులు ఎండ,వానలో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**.మధిర డిసెంబర్ 13, వుదయం ప్రతినిధి**: మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మధిరకు ప్రధాన కూడలిగా ఉన్న ఈ ప్రాంతం విజయవాడ,నందిగామ, మీనవోలు ఎర్రుపాలెం,తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తుంటారు.బస్సు కోసం ఎదురుచూసే సమయంలో కనీసం నిలబడేందుకు నీడ లేక రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.ఎండాకాలంలో మండుతున్న ఎండకు తట్టుకోలేక, వర్షాకాలంలో తడిచిపోతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా ఇబ్బందిపడుతున్నారని స్థానికులు తెలిపారు. కొందరు ప్రయాణికులు రోడ్డు పక్కన నిలబడి బస్సు కోసం ఎదురుచూడాల్సి రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అంబేద్కర్ సెంటర్ చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు, కార్యాలయాలు, జనసంచారం



ఎక్కువగా ఉన్నప్పటికీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.కనీస సదుపాయాలైన సీటింగ్, నీడ, లైటింగ్‌తో కూడిన బస్సు షెల్టర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటేనే ప్రయాణికుల ఇబ్బందులు తీరుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# కాంగ్రెస్ పాలనలోనే సమగ్ర సంక్షేమం



- సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- కాసులపల్లి సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్

పెద్దపల్లి,డిసెంబర్ 13: (వుదయం ప్రతినిధి):) కాసులపల్లి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు తనకు సర్పంచ్‌గా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన శ్రీనివాస్,ప్రజల శ్రేయస్సును కాంక్షించే బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ వివక్ష లేకుండా,పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని శివాల శ్రీనివాస్ వివరించారు.గత బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు కొందరికి మాత్రమే అందేవని,వాటి అమలులో లోపాలు ఉండేవని ఆయన ఆరోపించారు. ప్రజలు ఆలోచించి,ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్న తనను సర్పంచ్‌గా గెలిపిస్తే,కాసులపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో అర్హతలను బట్టి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఐదేళ్లలో కాసులపల్లి ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని శ్రీనివాస్ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ ప్రచారంలో కాసులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాల శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు



గద్వాల ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గట్టుమండలం చిన్నోనిపల్లె గ్రామ పంచాయంతి ఎన్నికల్లో గెలుపొందిన ఉప్పరి దేవేందర్ కు సీనియర్జర్నలిస్టులు విల్సన్, రవికుమార్, వరప్రసాద్ లు శాలువా కప్పి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుంది



- బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి

జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 13(వుదయం జిల్లా ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి ఆరోపించారు మహాదేవపూర్ మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యం లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మహాదేవపూర్ లో ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లనారాయణరెడ్డి,ప్రచారం నిర్వహించారు దానిలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి అక్కడ ఉన్న హమాలీ కార్మికులకు కండువాలను పంపిణి చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,గ్రామపంచాయితీ కి వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వనివే అని ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ నాయకుల మోసపురితమైన మాటలు నమ్మొద్దని, మహాదేవపూర్ ను అభివృద్ధి చేయాలన్న, ఆదర్శ గ్రామంగా తీర్చిద్దాలన్న అది బీజేపీ తోనే సాధ్యం అని, అందరు తప్పకుండ మహాదేవపూర్ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి రవీందర్ బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,ప్రజలను అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,వెంకటస్వామి, సందీప్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలి




- జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

నారాయణపేట టౌన్ ,డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లాలో రెండవ విడతలో ఆదివారం నారాయణ పేట, దామరగిద్ద, ధన్వాడ మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికలు2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ధన్వాడ, నారాయణపేట పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొదటి విడత పోలింగ్ లో విధులు నిర్వహించిన వారిలో కొందరు రెండో విడత పోలింగ్ విధులకు నియమింప బడ్డారని, తొలి విడత ను విజయవంతంగా ముగించిన విధంగానే రెండో విడత పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా చెక్ చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవేక్షించే అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాల్లో కెమెరాలను ఎవరూ ఆఫ్ చేయవద్దని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాల లోపలికి పోలీసులు వెళ్లరాదని, కేంద్రాల ఆవరణలోనే బందోబస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలన్నారు. ఆదివారం సరిగ్గా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని, అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలనీ, ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత అబ్జర్వర్ ఆదేశాల అనంతరమే ఫలితాలను వెల్లడించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కాగా జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను దామరగిద్ద, మరికల్ పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరముల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలి

- టీకా ద్వారా గర్భాశయ (సర్వైకల్ )క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చు
- హనుమకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య



హనుమకొండ, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా 14 సంవత్సరముల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా వారిని గర్భాశయ ముకద్వార(సర్వైకల్ )క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చునని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. శనివారం రోజున హనుమకొండ కలెక్టరేట్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు హెచ్పివి వ్యాక్సినేషన్ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళల్లో వచ్చే కాన్సర్ లలో హెచ్పివి వైరస్ వలన వచ్చే కాన్సర్ రెండవ స్థానంలో ఉందన్నారు.14 సంవత్సరముల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ కు సంబంధించిన వ్యాక్సిన్ ఇవ్వడం వలన భవిష్యత్తులో మహిళల ఆరోగ్య భద్రత, చికిత్స వ్యయ భారాన్ని తగ్గించడం, దేశంలో సర్వైకల్ క్యాన్సర్ వలన వ్యాధి ప్రబలత మరణాలను నివారించడంలో కీలకమైన అంశం అన్నారు. ఐసీఎంఆర్ 2022 సర్వే ప్రకారం ప్రతి సంవత్సరం 79,103 కొత్త కేసులు నమోదు అవుతుండగా 34,805 మరనములు సంభవిస్తున్నాయనారు. ప్రస్తుతం కేసులు తో పాటు మరనముల సంఖ్య ఇంకా చాలా ఎక్కువగా ఉందన్నారు. వాక్సిన్ గురించి అవగాహన తో పాటు తల్లిదండ్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎ. మహేందర్, ట్రైనర్ డాక్టర్ భార్గవ్ హెచ్పివి వాక్సినేషన్ క్యాంపెయిన్ గురించి ముఖ్య విషయాలను వివరించారు. హెచ్పి వల్ల వచ్చే గర్భాశయ ముకద్వార క్యాన్సర్ (సెర్వికల్ క్యాన్సర్) ఇతర హెచ్పీవి vi సంబంధిత కాన్సర్ ల పై వాక్సిన్ ఇచ్చే రక్షణను వివరించారు. 14 సంవత్సరముల బాలికలకు సింగిల్ డోసు షెడ్యూల్ ,పాఠశాల లో వేసే విధానం, 100% కవరేజ్ సాధించడానికి సమన్వయ చర్యలను వివరించారు. ఆరోగ్య సిబ్బంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేస్తే హెచ్పీవి క్యాంపెయిన్ ను పూర్తిగా విజయవంతం చేయవచ్చని డీఎంహెచ్ఓ తెలిపారు. ప్రస్తుతం సిబ్బంది కి శిక్షణ ఇవ్వడం, యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరుగుతుందని,ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తదుపరి వాక్సినేషన్ నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్ డాక్టర్ రుబీనా, డాక్టర్ భార్గవ్ , వైద్యాదికారులు,జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, విసిసిఎం శిరీష, డిడిఎం ప్రవీణ్ ,సునీల్ జయంతి , విప్లవ్ , జ్యోతి, మురళి పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలను ఓటర్లు నమ్మవద్దు

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా హసీనాబానో అక్బర్ ఖాన్
- హసీనాబానో అక్బర్ ఖాన్ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్




జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 13,(వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా హసీనాబానొ అక్బర్ ఖాన్ ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పేర్కొన్నారు శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనే ప్రశ్నలు తలెత్తుతున్న గ్రామంలో జిల్లా అధ్యక్షుడు బతుకు కరుణాకర్ హసీనా భాను అక్బర్ ఖాన్ పేరు ప్రకటించి ఉత్కంఠకు తెరదించారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టి పి సి సి ప్రధాన కార్యదర్శి వృద్ధుల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థిగా హసీనా భాను అక్బర్ ఖాన్ ను ప్రకటించినట్లుగా తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరైనా చెప్పుకుంటూ ప్రచారం చేస్తే అది తప్పుడు ప్రచారమని ఓటర్లు వారి మాటలను నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి హసీనాబాను అక్బర్ ఖాన్ ను భారీ మెజారిటీ తో గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు కొందరు వ్యక్తులు తామే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమని చెబుతూ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమోదంతో ప్రకటించిన అభ్యర్థి ఒక్కరే అని అదే హసీనా బానొ అక్బర్ ఖాన్ అని స్పష్టం చేశారు మహాదేవపూర్ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, అధికార కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు హసీనా బాను గెలుపు వ్యక్తిగత విజయం కాదని, అది కాంగ్రెస్ పార్టీ సమిష్టి విజయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి మద్దతుగా ఈ ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.అంతర్గత విభేదాలు, వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. హసీనా బాను గెలుపు సమిష్టి బాధ్యత అని, ప్రతి ఓటు కోసం చివరి క్షణం వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి జిల్లా గ్రంథాలయా చైర్మన్ కోట రాజబాబు,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ వాఖ్ బోర్డు డైరెక్టర్ శిరాజ్ హుసేన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, నాయకులు వామన్ రావు,ఆశ్రర్, అక్తర్, నాయుమ్, తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధరూర్ సర్పంచుగా డి.ఆర్.విజయ్ ఘన విజయం



- 2616 ఓట్ల మెజారిటీతో గెలుపు
- ఉపసర్పంచ్ గా కురువ ఈదన్న
- శుభాకాంక్షలు తెల్పిన మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కరెప్ప

గద్వాల ,డిసెంబర్ 12 ,(వుదయం ప్రతినిధి); జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ గ్రామ సర్పంచ్ గా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి డి.ఆర్. విజయ్ కుమార్ స్థానిక ఎన్నికలలో 2616 ఓట్ల మెజారిటీతో గెలుపొంది సర్పంచ్ గా ఎన్నికయ్యారు.గద్వాల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ధరూర్ కర్రెప్ప డి.ఆర్ విజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు నడుమ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, డిసెంబర్ 13 (వుదయం జిల్లా ప్రతినిధి) : పంచాయితీ మొదటి విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1894 మంది పపోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, ఏసిపిలు, 18మంది ఇన్‌స్పెక్టర్లు, 32మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, 333, కానిస్టేబుళ్ళు 1133, హోంగార్డ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని,ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# సదాశివుని పాలెం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జోరుగా ప్రచారం

- గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా




సత్తుపల్లి ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బాక యశోద చందు విజయాన్ని కాంక్షిస్తూ వారి యొక్క కత్తెర గుర్తుపై ఓటు వేసే ఆఖండా మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను లో అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మూరు దామోదర్ రెడ్డి మందపాటి సూర్య ప్రకాష్ రెడ్డి కాల్నేని వెంకటేశ్వరరావుఆళ్ల రమేష్ కర్నాటి భద్రం చింతల రవి మునిపట్ల సాంబశివరావు పర్సా కృష్ణ మామిళ్ళ వెంకటేశ్వరరావు జానీ పాషా కందుకూరు వెంకయ్య బలుసుపాటి పుల్లారావు సాకి నాగేశ్వరరావు తుమ్మూరు నాగిరెడ్డి ముఖ్య కార్యకర్తలు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 3013 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు

- అండగా నిలిచిన కార్యకర్తలతో..
- మిత్రపక్ష అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ గెలుపు....





డిసెంబర్13 ,పినపాక నియోజకవర్గం (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో 11వ తేదీన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. అభ్యర్థులు పోటాపోటి గా ప్రచారాలు సాగిస్తూ డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేశారు. ఖర్చుకు వెనకాడకుండా గెలుపు కోసం శతవిధాల కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ,టిడిపి, సిపిఐ,సిపిఎం బహుజన వర్గాలు మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన కిషోర్ శివరాం నాయక్ పోటీగా ఇండిపెండెంట్ అభ్యర్థి ధారావాద్ చందు నాయక్, భూక్య ప్రవీణ్, కారం హనుమంతు ప్రత్యర్థులుగా నిలబడ్డారు. అను వర్గాలను కలుస్తూ ప్రచార పోరు కొనసాగింది. స్పష్టమైన హామీల లిస్టు కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగింది పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే ఇప్పటికే గ్రామ అభివృద్ధికి పలు కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేపట్టినట్లు రాబోయే రోజుల్లో సారపాక గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు ఆదివారం సంతకు ,ఇ ఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కు స్థలం కేటాయింపు చేస్తామని హామీ గుప్పించారు.విద్యార్థులకు ఆటస్థలం ఈ ప్రాంతంలో కాలేజీ, అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యం అందించేలాగా మంచి ఆసుపత్రి నిర్మాణం, రహదారులు డ్రైనేజీలు నిర్మాణం చేయడంతో పాటు ఎన్నో ప్రాంతాలలో ఆవాసాలు ఏర్పరచుకున్న వారికి ఇప్పటివరకు ఇంటి పన్ను ఇంటి నెంబరు లేనందున వాటిని మంజూరు చేసేందుకు కృషి చేయనున్నట్లుగా హామీలు కిషోర్ నాయక్ ఇవ్వడం జరిగింది.అతిరథ మహారాజులు అందరూ కూడా ఈ ఎన్నికల్లో కీలక పాత్ర వహించారు కాంగ్రెస్ పార్టీని అభ్యర్థిని గెలిపించడానికి సాయి శక్తుల కృషి చేశారు.అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థి ధరావత్ చందు నాయక్ వర్సెస్ కాంగ్రెస్ అనుకున్న చివరకు ఇండిపెండెంట్ అభ్యర్థి భూక్య ప్రవీణ్, బిజెపి బలపరిచిన అభ్యర్థి కారం హనుమంతు అనూహ్యంగ ఓట్లు సాధించుకున్నారు. 11వ తారీకు 1:00 గంటకు ముగిసిన ఎన్నికలు కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యం అయింది బిపిఎల్ స్కూల్ పక్కనున్నటువంటి ఫంక్షన్ హాల్ నందు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ మరుసటి రోజు శుక్రవారం 10 గంటల వరకు పూర్తిస్థాయిలో ఫలితాలు వెల్లడయ్యాయి. 18 వార్డులకు గాను మూడు టిఆర్ఎస్ ఇండిపెండెంట్ గెలుచుకోగా కాంగ్రెస్తో మిగతా వార్డులను కైవసం చేసుకున్నారు.గెలుపొందిన అభ్యర్థుల కోసం గేటు బయట అభిమానులు కార్యకర్తలు వేచి ఉండి సందడి చేశారు కోలాహలంగా బయటకు వెళ్లారు. ఈ ఎన్నికల ప్రక్రియ గతంలో ఎప్పుడూ జరగని విధంగా ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఎన్నికల ఫలితాలు ఆలస్యం కావడంతో అందరిలోనూ ఆందోళన ఉత్కంఠత పెరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ నాయక్ గెలుపు ఖాయం కావడంతో ఆయా వర్గాలలో ఆనందం వెల్లివిరిసింది డాన్సులతో నినాదాలతో ఆ ప్రాంతం మొత్తం మారుమోగింది మహిళలు పిల్లలు పెద్దలు అందరూ కూడా పాటలు డాన్స్ చేశారు.కాంగ్రెస్ లో ఉండి సర్పంచిగా టిక్కెట్ ఆశించి టికెట్ రాకపోతే ఒకరు రెబల్ గాను , ఇంకొకరు బిజెపి జనసేనలోకి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు ఓట్లు చీల్చడంతో రంగంలోకి దిగిన తెలుగుదేశం పార్టీ సిపిఐ, సిపిఎం దారుగా ఇండిపెండెంట్ యూనియన్ బహుజన సంఘాలు, బిఆర్ఎస్ పార్టీ తో సహా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ అండగా నిలిచి ఆయన గెలుపుకు కారకులయ్యారు. కిషోర్ నాయక్ నాయకులు ,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు. తెలుగుదేశం పార్టీ కార్మిక సంఘం నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిస్థాయిలో కేడర్ మొత్తం కిషోర్ నాయక్ గెలుపు కోసం కృషి చేసినట్టుగా కనకమెడల హరిప్రసాద్, పో టు రంగారావు, తాళ్లూరి జగదీష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ టి ఐ ఎన్ టి యు సి నాయకులు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఏదైతే ప్రకటించారు వాటిని తప్పకుండా అమలు చేస్తామని సారపాక గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని సర్పంచ్ అభ్యర్థిని గెలిపించినందుకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి, పిచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.టిఆర్ఎస్ నాయకులు ఏసుబాబు తమ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తెలియజేసినట్లు ఆయన గెలుపుకు పాము కూడా దోహద పడినట్లు కిషోర్ నాయక్ గెలుపుకు విశేషం వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గెలుపొందిన కిషోర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ తనపై ఎంతో నమ్మకంతో ప్రేమ అభిమానంతో తమ అమూల్యమైనటువంటి ఓట్లను తమ కత్తెర గుర్తుపై వేసి గెలిపించినందుకు అకాడమీ మెజార్టీ ఇచ్చినందుకు శిరసు ఉంచి నమస్కరిస్తూ వారందరికీ కూడా రుణపడి ఉన్నట్లు రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామము అభివృద్ధి చేసేందుకు అందరి సహాయ సహకారాలతో ఐటిసి సహకారంతో నేతల సహకారంతో ఈ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని సారపాక గ్రామ ప్రజలకు తన రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కిషోర్ నాయక్ తోనే సాధ్యమని కిషోర్ గెలుపు సారపాక అభివృద్ధికి మలుపు అంటూ పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే పొలం బాట

- విద్యుత్ శాఖ ఏఈ గణేష్



లక్షెట్టిపేట, డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి): విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ గణేష్ అన్నారు. శనివారం మండలంలోని గంపలపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ....వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందా లేదా అనే అభిప్రాయాలను తెలుసుకోవడానికి రైతు పొలం బాట ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు ప్రతి రైతు విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యుత్ సిబ్బంది, రైతులు కలిసి వంగిన పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగ్, విద్యుత్ స్తంభాలపై లూస్ అయినా లైన్లను సరి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం నాగేశ్వరరావు, ఎల్ ఐ సత్యనారాయణ, ఎల్ఐ దేవి కుమార్, ఎల్ఐ రాజమౌళి, లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# లెదర్‌పార్క్ నిర్మాణం చేపట్టాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ.



మధిర,డిసెంబర్13 (వుదయం ప్రతినిధి): దళిత నిరుద్యోగ యువత కోసం లెదర్ పార్క్ నిర్మాణం తక్షణమే చేపట్టారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మడుపల్లిలో లెదర్ పార్కుకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మార్పీఎస్ బృందం సందర్శించింది.ఈ సందర్భంగా సునీల్‌మాదిగమాట్లాడుతూ,నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని దళితుల్ని ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు.ఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పిడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు.ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు.133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ అయన చేశారు.ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని సునీల్ మాదిగ భట్టి విక్రమార్కని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మధిర మండల ఇంచార్జ్ పార్శపు ఎనోక మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండల ఇంచార్జి గట్టి గుండె కిషోర్ మాదిగ,మాదిగ యువసేన నాయకులు కూరపాటి సురేష్ మాదిగ,భాస్కర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మధిర టివీఎంలో ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశపరిక్ష



మధిర,డిసెంబర్13 (వుదయం ప్రతినిధి); జాతీయస్థాయిలో నవోదయ పాఠశాలలో ప్రవేశంకోసం నిర్వహించే జవహర్ నవోదయ ఎంట్రన్స్ శనివారం మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది.ఆంగ్ల,తెలుగు మధ్యమాలలో నిర్వహించిన ఈ పరిక్షకు178 మంది విద్యార్థులకు,150 మంది విద్యార్థులు హాజరుకాగా,28 మంది అబ్సెంట్ గా నమోదు కావడం జరిగిందని మండల విద్యాశాఖధికారి వై ప్రభాకర్ తెలియజేశారు.ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించడానికి కృషి చేసిన,విద్యార్థుల తల్లిదండ్రులకు ,ఇన్విజిలేటర్స్ కు, పోలీస్ అధికారులకు,ఆరోగ్య సిబ్బందికి, ప్రెస్ మిత్రులకు ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు.ఈ పరీక్షలకు పాలేరు నవోదయ నవోదయ విద్యాలయ సమితికి చెందిన టీ జ్యోతి సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్ గా, మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, బ్లాక్ లెవర్ అబ్జర్వ్ గా పెన్మత్స భీమరాజు సెంటర్ సూపరింటెండెంట్ గా,పరిక్ష నిర్వాకులుగా మేడేపల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు.

# అల్లినగరంలో టిడిపి గెలుపు

- తెలుగుదేశం విజయప్రస్థానానికి నాంది
- డాక్టర్ వాసిరెడ్డి



మధిర,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి వుందనటానికి మొదటి విడత జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అల్లినగరం, పెదగోపతి గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవటమే నిదర్శనమని టిడిపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అల్లినగరం సర్పంచ్ గా ఎన్నికైన ఆవుల కృష్ణకుమారి,ఎన్నికైన వార్డు సభ్యుల అభినందన సమావేశం,పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ స్థానిక నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు కార్యకర్తల కృషి వల్లనే అల్లినగరంలో తెలుగుదేశం పార్టీకి గెలుపు సాధ్యమైందని తెలుపుతూ గెలుపుకు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీనాయకులను,సర్పంచ్ ఆవుల కృష్ణ కుమారిని,గెలుపొందిన వార్డు సభ్యులను అభినందించారు. దెందుకూరులో సర్పంచ్ గా పోటీచేసి 473 ఓట్లు సాధించి గట్టి పోటీ యిచ్చిన బొట్టా దేవయ్యను కృషి చేసిన ఐతం వెంకటేశ్వరరావు,వలీ, కట్టా నరసింహారావు తదితర నాయకులను, కార్యకర్తలను అభినందించారు.త్వరలో జరగబోయే యమ్ పిటిసి,జడ్ పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీలసహకారంతో టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని పంచాయితీ ఎన్నికలు స్ఫూర్తిగా తీసుకుని నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పోరాడాలని పార్టీని గెలుపు దిశగా నడిపించాలని పిలుపు నిచ్చారు. అల్లినగరం సర్పంచ్ ఆవుల కృష్ణకుమారి దంపతులను గెలుపొందిన వార్డు సభ్యులను ,పుష్పగుచ్ఛం,శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు,పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు,పట్టణ టిడిపి మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు,వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు, తేళ్ల శివకోటేశ్వరరావు, ఐతం వెంకటేశ్వరరావు, వలీ, దేవయ్య, కట్టా నరసింహారావు, గుర్రం సుబ్బారావు, ములకలపల్లి వినయ్, పాశం రామనాథం, రేళ్ల కృష్ణవేణి, చిర్రా నాగమణి, చెన్నం స్వామి,ఆవుల నరసింహారావు, గోసు ఉమ, గోపాలరావు,కుర్రా పావని, నీరుకొండ శ్రీనివాసరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


## శవాన్ని ఆలస్యంగా బయటికి తీసిన పోలీసులు

- ముసలమడుగు వాగులో గత నాలుగు రోజులుగా నీటిలో తేలాడిన శవం



పినపాక ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామంలోనిఉదయం గుట్ట లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోరెం నాగేశ్వరరావు , మడకం లక్ష్మన్ లు కలసి ముసలిమాదుగు గ్రామ శివారు గండమళ్ళ రాజు మొక్క జొన్న చేను వద్ద వాగులో గాలలతో చేపలు పట్టుటకు ఉదయం 1000 గంటలకు వెళ్ళగా అక్కడ వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉండగా చుచి వెంటనే మూలా వెంకట నాగిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ కృష్ణ కి ముసలిమడుగు జీప్ వద్దకు వెళ్లి ముసలిమాడుగు శివారు వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉన్నది ఇట్టి శవం గత మూడు నుండి నాలుగు రోజుల క్రితం నీటిలో పడి చనిపోయి ఉండవచ్చును. ఇట్టి శవము బాగా కుళ్ళి పోయి ఉంది గుర్తు వేలులేకుండా ఉన్నాది అని చెప్పగా వెంటనే పంచాయతీ సెక్రెటరీ వెళ్లి చూచి ఇట్టి గుర్తుతెలియని మగ మృతదేహం వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు ఉండవచ్చు అని తెలుపు మరియు నలుపు రంగులు అడ్డం గీతలతో హాఫ్ హ్యాండ్ టీ షర్టు గోధుమ రంగులో లోయర్ మృతుడి మెడలో నలుపు పూసలు, లేత ఎరుపు మరి గోధుమ వర్ణంలో దారం కలిగిన ఉంది, శవం పూర్తిగా శరీరము ఉబ్బి కుళ్ళిపోయిన శరీరంఉన్నది చర్మం ఊడి పోవుచున్నాది అని ముక్కు, నోటి మరియు చెవి నుండి ఎర్రని నె తు టి దారలుతోకూడిన నీరు బయటికి వచ్చుచున్నది,మృతుడి ఎత్తు సుమారు 5'4 ఉండును అని పిర్యాది ఇవ్వగా సబ్ ఇనస్పెక్టర్ నాగ బిక్షం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇట్టి మృతదేహానికి సంబంధించి సమాచారం తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు తెలుపగలరు.:8712692055 8712682057 వివరాల్లోకి ఉంటే భద్రాచలం మణుగూరు హైవే పోతే సుకుమార్ బీజాపూర్ భూపాల్ పట్నం వెళ్లడానికి హైవే రోడ్డు కావడంతో ప్రతి సంవత్సరం ముసలిమడుగు గ్రామం పరిధిలోని జరుగుతుంది శవాలకోటగా మారింది ముసలమడుగు గ్రామం ఏం జరుగుతుంది అనేది గ్రామ ప్రజల్లోఆరోపణలు వినిపిస్తా ఉన్నాయి ఎవరైనా చంపి వేశారా లేకపోతే ఎక్కడో చంపి ఇక్కడే ఎందుకు తీసుకొచ్చి వేశారు అనేది ముసలిమడుగు గ్రామస్తులకు వణుకు పుట్టిస్తున్న శవాలు ఇప్పటివరకు నాలుగు సవాలు తేలిన అప్పటికైనాను అధికారులకు పూర్తి ఆధారాలు దొరకకపోవడంతోచర్యలు తీసుకోవట్లేదని గ్రామస్తులు అనుకుంటున్నారు ఇకనుంచైనా ముసలిమడుగు రామాపురం గ్రామాలపై పోలీసులు దృష్టి బాగుంటుందని పలువురు గ్రామస్తులు కోరారు

## వేంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పుసాక నూతన అభ్యర్థి



పినపాక ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంఉప్పుసాక పంచాయతీ నూతన సర్పంచ్ వర్స.మంగమ్మ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులుగా ఘన విజయం సాధించిన ప్రజాప్రతినిధులు ఈ రోజు మణుగూరు ఎమ్మెల్యేగృహం నందు పినపాక నియోజకవర్గం శాసన సభ్యులుపాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాసేవలో నిబద్ధతతో పని చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు

**ఈ కార్యక్రమంలో...**

ఉప్పు సాక పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు

## ప్రజలు ఓటు హక్కువినియోగించుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట ,డిసెంబర్ 13, (వుదయం ప్రతినిధి); ప్రజలు నిస్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.శనివారం చివ్వేంల మోదీ నడిగూడెం కోదాడ అనంతగిరి చిలుకూరు మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ నేడు రెండవ విడత పోలింగ్ మొత్తం ఎనిమిది మండలాల్లో 181 గ్రామ పంచాయతీల్లో 30 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 158 గ్రామపంచాయతీలు ,1460 వార్డులకు ఎన్నిక నిర్వహించేందుకు 1462 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవోసూర్యనారాయణ, ఎంపిడివో ఇషాక్ హుస్సేన్,తహశీల్దార్ వాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకే దిక్కులేదు... సర్పంచులకు ఇంకెక్కడ..!

- బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి



నారాయణపేట టౌన్, డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); గడిచిన రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో ఏకంగా ఎమ్మెల్యేలకే నియోజకవర్గ అభివృద్ధి నిధులకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులకు ఎలా నిధులు ఇస్తుందో ప్రజలు గమనించి, సర్పంచి ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నేను అనడం లేదని స్వయంగా కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మహబూబ్ నగర్, జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఈ విషయాన్ని బహిరంగంగా అంటున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వని కాంగ్రెస్, ఇక గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఎలా నిధులు ఇస్తుందో స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. దేశంలో 20 ఉత్తమ అవార్డులు ప్రకటిస్తే అందులో 19 అవార్డులు కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్టానికి వచ్చాయని అన్నారు. కానీ నేడు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం ట్రాక్టర్లకు డీజిల్ పోసే పరిస్తితి లేదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమని, మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులను ఓడించడమే లక్ష్యంగా ఓటు వేసి బిఆర్ఎస్ మద్దతు దారులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని అప్పుడు మళ్ళీ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేతిలో ప్రజలు మరోసారి మోసపోవద్దని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో నారాయణపేట నియోజకవర్గం లోని కోయిలకొండ మండలంలోని గార్లపాడు ను, దామరగిద్ద మండలం కాన్ కూర్తిని అదేవిధంగా నారాయణపేట మండలం కోటకొండ ను మండలంగా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ రెండేళ్లయిన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కొత్త మండలాల పేరుతో నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాల్సిన బాధ్యత నారాయణపేట నియోజకవర్గ ప్రజల చేతుల్లో ఓటు రూపంలో ఉందని, ఆ ఓటును సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీని అతో పాతాలానికి తొక్కాలని పిలుపునిచ్చారు.

## ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు

- పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం..
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి, సెంబర్ 13 ( వుదయం ప్రతినిధి); పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను జనాభా మరియు ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని.. పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్ ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్ కు వివరించారు. ప్రధానంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో లక్ష 20 వేలకు పైగా ఓటర్లు, రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని.. పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటు చేశారని.. వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు అనగా తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరుతో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని.. వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్.. అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్మిక నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం , (వుదయం ప్రతినిధి); కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాదులోని సింగరేణి భవన్ సమీక్ష సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి బిఎంఎస్ నాయకులు పి. మాధవ నాయక్ ,ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి టిఎస్ పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నైని వికె 7 పూసపల్లి దొర్లి తదితర గనులకు అనుమతులు మంజూరు చేసి బొగ్గు ఉత్పత్తి సింగరేణి అభివృద్ధికి సహకరించినందుకు బిఎంఎస్ యూనియన్ తరపున మంత్రికి అభినందనలు తెలియజేశారు. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో నుంచి రావలసిన బాకాయలను వెంటనే చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 43 వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండడంతో సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షేపాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు .సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా కొత్త గనులను కేటాయింపు అలాగే విద్యుత్ ఉత్పత్తి రంగంలో ముఖ్యంగా సోలార్ విద్యుత్తు విస్తీర్ణకు అవసరమైన అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి సింగరేణి యాజమాన్యం కోల్ మినిస్ట్రీకి పంపిన ప్రతి ఫైల్ ను అత్యంత సానుకూలంగా పరిశీలించి దశల వారీగా సమస్యలను పరిష్కరి స్తూ సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ ,13 డిసెంబర్ (వుదయం ప్రతినిధి); గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.శనివారం దేవరకద్ర మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో,చిన్న చింత కుంట మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, కౌకుంట్ల మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ నెల 14వ తేదీన జరుగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. బోజన ఏర్పాట్లను పరిశీలించారుపి. ఓలు, ఓ.పి.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి హాజరు ఎన్నికల విధులకు హాజరు కాకుంటేవారిపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సస్పెన్షన్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చిన్న చింత కుంట, కౌకుంట్ల ,దేవరకద్ర, హన్వాడ, మిడ్జిల్ కోయిల్ కొండ మండలాల్లో రెండవ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డ్ సభ్యుల స్థానాలకు ఎన్నికలు ఈ నెల 14 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. నిర్వహించనున్నట్లు తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును జోనల్ అధికారులు, రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు.

**గ్రామ పంచాయతీ ఎన్నికలు,సిబ్బంది వివరాలు**

దే వ ర క ద్ర , సి . సి . కుం ట , కౌకుంట్ల,కోయిల్ కొండ, మిడ్జిల్, హన్వాడ 6 మండలం లలో 151 జి.పి. లు,1334 వార్డ్ లకు ఎన్నికల కు గాను 9 సర్పంచ్ లు,267 వార్డ్ లకు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

ఏకగ్రీవం పోను 142 సర్పంచ్ లు,1065 వార్డ్ లకు ఎన్నికలు జరుగనున్నాయిరిటర్నింగ్ అధికారులు 164 మంది రిజర్వ్ తో కలిపి నియమించినట్లు,3503 మంది పి ఓ. లు,ఓ.పి.ఓ లు రిజర్వ్ తో కలిపి కేటాయించినట్లు తెలిపారు.45 జోన్ లకు 45 మంది జోనల్ అధికారులను,48 రూట్ లకు 67 మంది రూట్ అధికారులను రిజర్వ్ తో కలిపి నియమించారు. పోలింగ్ సిబ్బంది,సామాగ్రి తరలింపు కు 148 బస్సులు రిజర్వ్ తో కలిపి ఏర్పాటు ప్రతి మండలం కు పర్యవేక్షణ కు జిల్లా స్థాయి అధికారి

## కమలపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- కమలాపూర్ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి(జాబు)రవి

ధర్మపురి ,డిసెంబర్ 13 (వుదయం విలేకరి): కమలాపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి,ఎల్లవేళలా గ్రామస్తుల అందరికి అందుబాటు లో ఉండే కుమ్మరి (జాబు) రవి ఇప్పుడు సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్నారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఉపయోగించి,రవిని గెలిపించేందుకు ముందుకురావాలని పిలుపుని చ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను విజ్ఞప్తి చేశారు.




## ఘనంగా అయ్యప్ప పడిపూజ



నారాయణపేట ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా సాయంత్రం వరకు అయ్యప్ప స్వామి భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. జై భవాని ఫ్రూట్ మర్చంట్ యజమాని చందు ఇంట్లో ఈ పూజా కార్యక్రమాన్ని గురుస్వాములు అప్పి, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు పట్టణ అయ్యప్ప స్వాములు మహిళలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన రాంనగర్ వాసులు



జన్నారం, డిసెంబర్ 13(వుదయం విలేకరి) ; జన్నారం మండలం పొనకల్ లోని రాంనగర్ కాలనీవాసులు ప్రజాప్రతినిధులను సన్మానించారు. పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, 2,3 వార్డు మెంబర్లు పిల్లి మల్లయ్య, జాజాల శ్రీలత శ్రీకాంత్ లను శనివారం రోజున కాలనీవాసుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## లక్కీడ్రాలో కుక్కర్ గెలుచుకున్న వుదయం ప్రతినిధి



నిజాంసాగర్, డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల వుదయం దినపత్రిక ప్రతినిధి, మాగి గ్రామ వాస్తవ్యుడు గుర్రపు వెంకన్న శనివారం నిర్వహించిన లక్కీడ్రాలో కుక్కర్ గెలుచుకున్నారు. పిట్లం మండలకేంద్రంలోని సాయిరాం ఆటో ఫ్యూయెల్ హెచ్పీ పెట్రోలు బంకులో దీపావళి పండుగ సందర్భంగా లక్కీడ్రా కూపన్లను సదరు బంకు యజమాని తమ పెట్రోలు బంకులో పెట్రోలు కొట్టించుకున్న వారికి కూపన్లను పంపిణీ చేశారు. అట్టి కూపన్లను శనివారం లక్కీడ్రా తీయగా గుర్రపు వెంకన్న అందులో కుక్కర్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బంకు యజమాని జి.కృష్ణారెడ్డి వెంకన్నకు కుక్కర్ను అందజేశారు.

## గట్టు మేజర్ గ్రామ పంచాయంతి ఎన్నికల్లో గెలిచిన నాగరాజు



- సన్మానించిన ఉప్పరి బ్రదర్స్

గద్వాల ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి); జోగులాంబ గద్వాలజిల్లా గట్టు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా యు సి బ్రదర్స్ కూటమి బలపర్చిన ఎం. నాగరాజు 564 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. మాజీ సర్పంచ్ ధన లక్ష్మి కృష్ణ మూర్తితో పాటు ఉప్పరి సోదరులు,కూటమి నాయకులు కీలక పాత్ర పోషించారు. గట్టు మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో సుమారు 4 వేల ఓట్లు ఉండగా 2వేల 981 ఓట్లు పోలు కాగా కూటమి అభ్యర్థి కి 1657 ఓట్లు వచ్చాయి. 14 వార్డులలో 11 వార్డులు కూటమి అభ్యర్థులు గెలుపొందారు. నూతన సర్పంచ్ గా ఎన్నుకున్న సందర్భంగా గట్టు గ్రామం సర్పంచ్ నాగరాజు మాజీ సర్పంచ్ యు ధనలక్ష్మి కృష్ణమూర్తి ఉమ్మడి లీడర్లకు శాల్వా పూలదండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యు సి గోవిందప్ప, రిటైర్డ్ ఎంఈఓ యుసి సత్యనారాయణ,న్యాయవాది యుసి యుగేందర్, క్లాసు వన్ కాంట్రాక్టర్ కృష్ణమూర్తి, రామారావు, గట్టు మండల సీనియర్ నాయకుడు శ్రీనాథ్, దోమ వీరన్న, కే చంద్రశేఖర్, రోల్లి కృష్ణ, టీనాగరాజు సాగమల్లి, జక్కుల ముని, బోయ దేవన్న, టీ గోపి, ఎరుకల తిమ్మప్ప, గుండన్న, టీ.రాజన్న,కుణ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట ,డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి): మద్దూరు మండలం కేంద్రంలోని మహిళా సమైక్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు మగ్గం వర్క్ (స్టిచింగ్)45 రోజుల్లో నేర్చుకున్న సందర్భంగా మహిళలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి సర్టిఫికేట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగవారితో సమానంగా ఆడవారు నేటి సమాజంలో రాణిస్తున్నారని అన్ని రంగాలలో ముందుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## పంచాయితీఎలక్షన్లలో గెలుపొందిన వారికి సన్మానం



- ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర సన్మానంనాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

ఊర్కొండ ,డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లలో గెలుపొందినటువంటి సర్పంచులకు మరియు డిప్యూటీ సర్పంచులకు వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రావడం జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల్లో ఉండి ప్రజా ఉద్యమాలు చేసి పార్టీని బలోపేతం చేసి ఈరోజు సర్పంచులుగా గెలుపొందినటువంటి అభ్యర్థులకు మరియు పోరాడి ఓడిన అభ్యర్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అలివేలు ఆంజనేయులు మరియు తిరుపతమ్మ మణికంఠ ఉప సర్పంచులు శ్రీనివాస్ రేపని తిరుపతి గారు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పరశురాం ఉపాధ్యక్షులు శివ గారు ప్రవీణ్ రెడ్డి కొమ్ము శీను సుందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

## మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి 25వేల ఆర్థిక సాయం



- పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు

వెల్దండ ,డిసెంబర్ 13 (వు దయం ప్రతినిధి): మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన 10 టీవీ జర్నలిస్ట్ బూత్కూరి మల్లేష్అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు 25వేల ఆర్థిక సహాయాన్ని భాస్కరరావు అనుచరులు, మాజీ సర్పంచ్ సూగూరు సాయి కుమార్ అతని భార్య స్వాతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లేష్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దేవునిగూడెం జిపిపాలకవర్గానికి సన్మానం



జన్నారం, డిసెంబర్ 13(వుదయం విలేకరి) ; జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాంటెంకి రాజేష్, ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులను గ్రామస్తులు, నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామస్తులు వార్డు సభ్యుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

# గ్రామ కమిటీ అధ్యక్షుని సస్పెన్షన్...

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం**

కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జక్కుల రాజన్న ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థిని కాదని మరో వ్యక్తికి మద్దతు తెలిపినందున కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు ఇందుకు సంబంధించి వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని లేదంటే ఇట్టి సస్పెన్షన్ అమల్లోకి వస్తుందని కొంతం రాజం తెలిపారు

# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) తేదీ 14 12 2025 ఆదివారం రెండవ విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శనివారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలం లోని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని ఎలాంటి లోటుపాట్లు గందరగోళానికి తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు పోలింగ్ సామాగ్రి ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి వైద్య శిబిరం అల్పాహారం భోజన వసతి ఎలక్ట్రిసిటీ వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో పాటు జడ్పీ సీఈవో గౌతం రెడ్డి జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్ తహసిల్దార్ లు ఎంపీడీవో లు ఎంపిఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మారెడ్డిని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన లక్ష్మారెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమి చెందారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో గల లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని కావున గెలుపోటములను సమానంగా తీసుకుంటూ ముందుకు సాగాలి తప్ప అధైర్యపడవద్దని సూచించారు ఇట్టి పరామర్శలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి...

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**





జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) తేదీ 14 12 2025 ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ తెలిపారు శనివారం కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణి ని పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ పేపర్లను పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి తహసిల్దార్ లు ఎంపీడీవో లు ఎంపిఓ లు పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండి డబ్బులు చోరీ.

ఖానాపురం, డిసెంబర్ 13 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని హుండి డబ్బులను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి హుండి పగలగొట్టి దొంగలిచ్చినట్లు గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఇట్టి విషయమే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చైర్మన్ తెలిపారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు వులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా ఆలయంలో దొంగలు పడిన సంఘటనలు ఉన్నాయి.

# మద్దెల వీడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ డిసెంబర్ 13( వుదయం ప్రతినిధి)జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ జరిగే దామరగిద్ద మండలం మద్దెలబీడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఆదివారం పోలింగ్ కోసం సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో ఎన్ని వార్డులు?ఎంత మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 10 వార్డులు, 2003 మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో తెలిపారు. అయితే 10 వార్డుల పోలింగ్ కోసం గదుల కొరత ఉందని పోలింగ్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఉన్న గదిలో పార్టిషన్ చేయాలని, పక్కన ఉన్న అదనపు గదిని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఒక ఓపీవో కూడా అవసరమని ఆర్వో కోరగా రిజర్వ్ లో ఉన్న వారిని రప్పించాలని కలెక్టర్ ఎంపీడీవో ను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతి కల్పించాలని, రాత్రి భోజనం ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో దామర గిద్ద తహాసిల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


# మద్దెల వీడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట టౌన్ డిసెంబర్ 13( వుదయం ప్రతినిధి)జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ జరిగే దామరగిద్ద మండలం మద్దెలబీడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఆదివారం పోలింగ్ కోసం సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో ఎన్ని వార్డులు?ఎంత మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 10 వార్డులు, 2003 మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో తెలిపారు. అయితే 10 వార్డుల పోలింగ్ కోసం గదుల కొరత ఉందని పోలింగ్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఉన్న గదిలో పార్టిషన్ చేయాలని, పక్కన ఉన్న అదనపు గదిని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఒక ఓపీవో కూడా అవసరమని ఆర్వో కోరగా రిజర్వ్ లో ఉన్న వారిని రప్పించాలని కలెక్టర్ ఎంపీడీవో ను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతి కల్పించాలని, రాత్రి భోజనం ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో దామర గిద్ద తహాసిల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీలో చేరిన కడారి రాజేష్

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం మేడిపల్లి గ్రామ సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి కడారి రాజేష్ గెలుపొందారు శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా కడారి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు మేడిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కడారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన దగ్గర్లో సర్పంచ్ కుంటల లక్ష్మినరేష్

**కథలాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లపల్లి అంజయ్య**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) ఇటీవల జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కథలాపూర్ మండలం దగ్గర గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన కుంట లక్ష్మీ నరేష్ కథలాపూర్ మార్చి మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లపల్లి అంజయ్య వార్డు సభ్యులు రమేష్ ను శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి ప్రభుత్వం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు దగ్గర్లో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రెండవ వార్డ్ సభ్యులు బీర్కూరి రమేష్ మూడో వార్డు సభ్యులు మార్గం శ్రీనివాస్ లైశెట్టి గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారపు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పెగ్గర్ల గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కుంటల లక్ష్మీ నరేష్ కథలాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెర్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి...

**చెక్ లిస్ట్ చూసుకోవాలి...**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) తేది 14 12 2025 ఆదివారం జరగ బోయే రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శనివారం బీర్పూర్ మండలంలో ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణి ని పరిశీలించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ను చెక్ చేశారు పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్ల ను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ పేపర్లను పోలింగ్ బాక్సులను పరిశీలించారు ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం కల్పించాలని విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని త్రాగునీరు లైటింగ్ పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జడ్పీ సీఈవో గౌతం రెడ్డి జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ నోడల్ ఆఫీసర్ మదన్ మోహన్ తహసిల్దార్ లు ఎంపీడీవో లు ఎంపిఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**ఎన్నికలు నిర్వహణకు 853 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు...**



జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ 946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుందని దీనికి సంబంధించి (853) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని (57) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఎస్ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఓటరు స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు మందుగుండు సామాగ్రి ఇంక్ బాటిల్స్ వాటర్ బాటిల్స్ పోలింగ్ బూతు లోనికి తీసుకు వెళ్లారాదని సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు సభలు బైక్ ర్యాలీలు డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు ఎంసిసి అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు

# అయ్యప్పస్వామి అన్నప్రసాద క్షేత్రం పనులను పరిశీలించిన.. ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ 13 డిసెంబర్ (వూదయం ప్రతినిధి)భక్తుల సేవే పరమావధిగా, ఆధ్యాత్మికతతో పాటు మానవీయ విలువలను పెంపొందించే కేంద్రంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అయ్యప్ప స్వామి అన్నప్రసాద క్షేత్రాన్ని త్వరగా అభివృద్ధి చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న అయ్యప్ప స్వామి అన్నప్రసాద క్షేత్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గురు స్వాములు వేణుగోపాల్, నారాయణ, గుండా మనోహర్ తదితరులతో కలిసి క్షేత్రంలో ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, భవిష్యత్తులో అవసరమయ్యే వసతులు, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. అయ్యప్పస్వామి అన్నప్రసాద క్షేత్రం నందు నిర్మాణంలో ఉన్న వంటశాల, స్నానాల గదులను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నప్రసాద క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజన వసతులు, తాగునీరు, విశ్రాంతి ప్రదేశాలు, పరిశుభ్రత, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా అవసరమైన పనులు ప్రారంభించి, ఈ క్షేత్రాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే ఆదర్శవంతమైన, గొప్ప అన్నప్రసాద క్షేత్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప పుణ్యకార్యమని, ఇటువంటి ఆధ్యాత్మికసామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమంలో చల్వగాలి శ్రీనివాసులు, ఇటుక బట్టీ శ్రీను, రాఘవేందర్, ఎమ్మెల్యే పిఎ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ...



జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) శనివారం జగిత్యాలలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న 4 కేంద్రాలు శ్రీనిధి గౌతమి చైతన్య ప్రభుత్వ పురాతన పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా పరిశీలించారు పరీక్ష జరుగుతున్న తీరును కల్పించిన సౌకర్యాలను పరిశీలించి పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ పరిశీలనలో అర్బన్ మండల తహసిల్దార్ రామ్ మోహన్ నవోదయ పరీక్ష కేంద్రాల ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు

# పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ ల తరలింపు...



**అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

జగిత్యాల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) తేదీ 14 12 2025 ఆదివారం జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరిగిందని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు కోడిమ్యాల బీర్పూర్ సారంగాపూర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సందర్శించారు ఇట్టి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా 57 రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



జన్నారం, డిసెంబర్ 13(వుదయం విలేఖరి) అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని రేంజ్ కు తరలించామని ఇంధనపల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు.ఎఫ్ డి ఓ కు అందిన సమాచారం మేరకు శనివారం రోజున కవ్వాల్ అటవీ బీట్ లో ఒక ట్రాక్టర్ ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా దానిని పట్టుకొని ఇందనపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అటవీ ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేసిన, వన్యప్రాణులను వేటాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, ఎఫ్బిఓ రుబీనా, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

# వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన తమ్మిశెట్టి విజయ్



మందమర్రి, డిసెంబర్ 13 (వుదయం విలేకరి): మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్ష పదవికి తమ్మిశెట్టి విజయ్ వ్యాపారస్తుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. మందమర్రి మార్కెట్ ఏరియా సాహితీ బుక్ స్టాల్ ఎదురుగా నామినేషన్ పత్రాలను శనివారం ఎలక్షన్ కమిటీ సిబ్బందికి అందజేశారు ఈ సందర్భంగా తమ్మిశెట్టి విజయ్ మాట్లాడుతూ, మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు అధ్యక్షుడిగా ఎన్నుకున్న వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలిపారు. గడిచిన కాలంలో మార్కెట్ ప్రాంతంలో రోడ్లు నాళాలు పలు అభివృద్ధి పనులకు కృషి చేశానని చెప్పారు. 2026 సంవత్సరానికి వ్యాపార సంఘం అధ్యక్షుడిగా వ్యాపారస్తులందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ధర్మపురి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు

ధర్మపురి డిసెంబర్13(వుదయం విలేకరి): ధర్మపురి సమస్త ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును సులభంగావినియోగించుకోగలుగునట్లు, ధర్మపురి మండల పరిషత్ కార్యాల యంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. ఈ సౌకర్యం14 ,15 డిసెంబర్ 2025 తేదీలలో ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలను కుంటున్న ఉద్యోగులు తమ ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ కాపీ, ఏదైనా ఫోటో ఐడి కార్డ్తో సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ జ్యూస్‌లు తాగారంటే..
## పీరియడ్ పెయిన్ మాయం!

డిస్మెనోరియా అని కూడా పిలువబడే ఋతుక్రమ నొప్పి చాలా మంది మహిళలకు ఒక సాధారణ సమస్య. ఇది తేలిక పాటి నుండి తీవ్రమైన వరకు ఉంటుంది. తరచుగా గర్భాశయ సంకోచాలు, హార్మోన్ల మార్పులు లేదా అంతర్లీన వైద్య పరిస్థితుల వల్ల వస్తుంది.



కొన్ని జ్యూసులు తాగితే పీరియడ్స్ నొప్పుని దూరం చేయవచ్చు అంటున్నారు. క్యారెట్ రసంలోని విటమిన్లు, ఖనిజాలు వాపును తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలోని సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ రసం కూడా ఋతుక్రమ నొప్పిని దూరం చేస్తుంది. చెర్రీ జ్యూస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు మంటను తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. బొప్పాయిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి, ఇవి కండరాలను సడలించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. దోసకాయ రసంలో శోథ నిరోధక, ఉపశమన లక్షణాలు గర్భాశయ కండరాలను సడలించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. సెలెరీలోని సమ్మేళనాలు మంటను తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సెలెరీ జ్యూస్ తగిన కూడా ఋతుక్రమ నొప్పి దూరం అవుతుంది. నెలసరి సమయంలో వచ్చే ఇబ్బందుల నుంచి అల్లం జ్యూస్ ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ లో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. గర్భాశయ లైనింగ్ సంకోచాల కారణంగా పిరియడ్స్ నొప్పి వస్తుంది. ఆ సమయంలో పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గర్భాశయం రిలాక్స్ అవుతుంది. దీంతో నొప్పి తగ్గుతుంది. నారింజ రసంలోని విటమిన్ సి వాపును తగ్గించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌లోని నైట్రేట్లు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పీరియడ్స్ పెయిన్ ఉన్నప్పుడు బీట్‌రూట్ జ్యూస్ తాగితే ఉపశమనం లభిస్తుంది.

## పీచులా మారిన జుట్టుకి పోషణ!



వాతావరణంతోపాటు పోషకాల లోపం, వయసు, అనారోగ్యసమస్యలు, వాడే మందులు, సరైన పోషణ లేకపోవడం వంటివెన్నో జుట్టు పొడిబారడానికి కారణాలు. ఇంటి చిట్కాలతోనే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. తిరిగి కురులను మెరిపించొచ్చు. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెకు చెంచా ఆముదం కలిపి వేడి చేయాలి. దీన్ని తలస్నానం చేయడానికి గంట ముందు మాడుకి రాసి మృదువుగా మర్దన చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు పట్టులా మెత్తగా మారుతుంది. ఒకటిన్నర చెంచాల యాపిల్ సిడార్ వినెగర్‌ను లీటరు నీళ్లల్లో కలిపి వాటితో తలను తడపండి. ఆపై అర గంట ఆరనిచ్చి తలస్నానం చేస్తే సరి. శిరోజాలు మృదువుగా మెరిసిపోతాయి. గుడ్డులోని తెల్లసొనకు అరకప్పు పెరుగు కలిపి కుదుళ్లనుంచి కురుల చివరి వరకూ పట్టించాలి. ఇది ప్రొటీన్ బూస్ట్‌లా పనిచేస్తుంది. అరగంట తరవాత తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతుంది. మీ సమస్యా దూరమవుతుంది.

## గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?

జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. మనం రోజూ తీసుకునే కొన్ని ఆహారాలు తెలియకుండానే గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. పకోడీలు, సమోసాలు, చిప్స్ వంటి డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌లో కొవ్వు, కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్, ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ ఎల్‌డిఎల్ స్థాయి పెరుగుతుంది. దీనివల్ల ధమనులలో అడ్డుపడటం జరిగి, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది.



కోల్డ్ డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు మరియు శక్తినిచ్చే పానీయాలలో చక్కెర, ఫ్రక్టోజ్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్‌కు, గుండె కండరాలు బలహీనపడటానికి కారణమవుతాయి. అధిక చక్కెర ఇన్ఫ్లమేషన్‌ను పెంచుతుంది, ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది. సాసేజ్‌లు, బేకన్, సలామీ, ప్రాసెస్ చేసిన పౌల్ట్రీ ఉత్పత్తుల్లో సోడియం, నైట్రేట్స్, సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటాయి. అధిక సోడియం రక్తపోటును పెంచుతుంది, ఇది గుండెపై అదనపు భారం మోపుతుంది. మైదా పిండితో చేసిన బ్రెడ్, బిస్కెట్లు, పాస్తా వంటి ఆహారాలు శరీరంలో చక్కెరలాగే త్వరగా జీర్ణమైపోతాయి. ఇవి ఇన్సులిన్ స్థాయిలను పెంచి, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు పెరగడానికి కారణమవుతాయి. ప్యాక్ చేసిన సూప్‌లు, కొన్ని రకాల చీజ్ మరియు రెడీమేడ్ భోజనాలలో సోడియం అధికంగా ఉంటుంది. రక్తంలో ఎక్కువ సోడియం ఉండటం వల్ల శరీరం నీటిని నిలుపుకుంటుంది, దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ఆరోగ్యకరమైన నూనెలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ ఐదు రకాల ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా మీ గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు.

## అర్ధరాత్రి ఆకలి అవుతుందా?


రాత్రి, ఉదయం అధిక ఆకలి సాధారణం కాదు. ఇది రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులు, నిద్రలేమి, సరైన ఆహారం లేకపోవడం లేదా హార్మోన్ల మార్పుల వంటి ఆరోగ్య సమస్యలు లేదా జీవనశైలి లోపాలను సూచిస్తుంది. ఆలస్యంగా తినడం, ప్రోటీన్-ఫైబర్ తక్కువగా తీసుకోవడం ప్రధాన కారణాలు. జీవనశైలి మార్పులు, సమతుల్య ఆహారం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఉదయం నిద్ర లేచినప్పుడు భరించలేని ఆకలిగా అనిపించడం లేదా రాత్రి ఆకలి కారణంగా నిద్రపోవడంలో



ఇబ్బందిపడటం అనేది సాధారణ విషయం కాదు. ఆరోగ్యవంతమైన శరీరం రాత్రి నిద్రలో ఆకలి లేకుండా ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటుంది. అయితే రాత్రి, ఉదయం అధిక ఆకలి కొన్ని ఆరోగ్య సమస్యలకు లేదా జీవనశైలి లోపాలకు సంకేతం కావచ్చు. రాత్రిపూట ఆలస్యంగా తినడం, నిద్ర లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కొన్ని మందుల వాడకం వంటివి ఈ పరిస్థితికి దారితీయవచ్చు. సరళమైన జీవనశైలి మార్పులు చేయడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. రాత్రిపూట అధికంగా ఆకలి వేయడానికి ప్రధానంగా మీ ఆహారపు అలవాట్లు, శరీర హార్మోన్లు కారణమవుతాయి. రాత్రిపూట ముఖ్యంగా పడుకునే ముందు మీరు పిండి పదార్థాలు, తీపి పదార్థాలు ఎక్కువగా తింటే మీ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నియంత్రించడానికి క్లోమం, ఇన్సులిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా తగ్గిపోతాయి. దీని కారణంగా రాత్రిపూట లేదా ఉదయం లేవగానే మీకు మళ్లీ వెంటనే తీవ్రంగా ఆకలిగా అనిపిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యొక్క సహజ సిర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుంది. ఇది లెప్టిన్ వంటి హార్మోన్ల స్థాయిలను తగ్గిస్తుంది. లెప్టిన్ అనేది మనకు కడుపు నిండిన అనుభూతిని కలిగించే హార్మోన్. దీని స్థాయి తగ్గడం వల్ల రాత్రిపూట ఆకలి పెరుగుతుంది.

## పెదాలు నల్లబడుతున్నాయా?


దొండ పండు లాంటి ఎర్రటి పెదాలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తాయి. అయితే చాలామంది విషయంలో అధరాలు తమ చిన్నతనంలో ఉన్నంత మృదువుగా, గులాబీ వర్ణంలో ఉండవనే చెప్పాలి. కొంతమందికి పెదాలు నల్లగా మారడం, పొడిబారిపోవడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. దీన్నే 'లిప్ పిగ్మెంటేషన్'గా చెబుతారు నిపుణులు. మరి, ఈ సమస్య ఎందుకొస్తుంది? దీన్నుంచి బయటపడాలంటే ఏం చేయాలి? రండి.. తెలుసుకుందాం..! లిప్ పిగ్మెంటేషన్‌కి మనం పాటించే అనారోగ్యపూరిత జీవన శైలితో పాటు వివిధ రకాల కారణాలున్నాయంటున్నారు నిపుణులు. కెఫీన్ అధికంగా ఉండే పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, రసాయనాలుండే సౌందర్య ఉత్పత్తుల్ని వాడడం, అతినీలలోహిత కిరణాల ప్రభావం, శరీరంలో మెలనిన్ ఉత్పత్తి అధికమవడంతో పాటు కొంతమంది గర్భిణుల్లోనూ ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఇంట్లో లభించే కొన్ని సహజ పదార్థాలతో ఈ సమస్యను దూరం చేసుకోవచ్చంటున్నారు.



విటమిన్-ఎ పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంలో సహకరిస్తుంది. అందుకే ఈ పదార్థం ఉన్న లిప్‌బామ్‌లు, లిప్‌క్రీమ్‌లు తరచూ ఉపయోగించడం వల్ల ఫలితం ఉంటుందట. అలాగే 'ఎ' విటమిన్ అధికంగా ఉండే చిలగడదుంప, క్యారట్, పాలకూర, బ్రకలీ.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడమూ ముఖ్యమే. రాత్రి పడుకునే ముందు పెదాలకు ఆలివ్ ఆయిల్ రాసుకున్నా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది పొడిబారిపోయి పాలిపోయిన పెదాలకు తేమనందిస్తుంది. తద్వారా అధరాలు మృదువుగా మారడంతో పాటు మంచి రంగులోకి వస్తాయట. మెలనిన్ స్థాయుల్ని అదుపు చేసే శక్తి కలబందకు ఉందని చెబుతోంది ఓ అధ్యయనం. అందుకే కలబంద గుజ్జును రోజూ రాత్రి పూట పెదాలపై రాసుకొని కాసేపు మర్దన చేసుకోవాలి. తద్వారా చర్మానికి తేమ అంది పెదాలు మృదువుగా మారతాయంటున్నారు. కొంతమందికి పదే పదే పెదాలను నాలుకతో అద్దడం, పంటితో కొరకడం అలవాటు! దీనివల్ల కూడా పెదాలు పొడిబారి రంగు మారిపోయే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి ఈ అలవాటును పూర్తిగా మానుకోవడం మంచిదంటున్నారు.


## ఆరోగ్యానికి కంచుకోట నక్షత్రహులి

సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. స్టార్ ఫ్రూట్ రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలంలో చర్మం పగిలిపోకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచుతుంది. మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



## టేస్టీగా ఉన్నాయని ఆ ఫుడ్స్ అతిగా తినేశారంటే..

శరీరంలో ఉన్న భాగాల్లో కిడ్నీ చాలా ముఖ్యం.ఇలాంటి సమయంలో కిడ్నీల ఆరోగ్యం గురించి ఖచ్చితంగా ఆలోచించాలి. లేదంటే తీసుకునే ఆహారం కిడ్నీ సమస్యలు, వ్యాధుల ప్రమాదానికి కారణం అవుతుంది. డయాబెటిస్, బీపీ ఉన్నవారు కిడ్నీ వ్యాధులకు అవకాశం ఎక్కువగా ఉంది. కిడ్నీ శరీరం ఆరోగ్యం కోసం కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలో వ్యర్థాలను, అదనపు ద్రవాన్ని తొలగించడంలో సహాయపడతాయి. రక్తం సరఫరాకి అవసరమయ్యే నీరు, లవణాలు, ఖనిజాలను నిర్వహించడంలో సహాయపడతాయి. అయితే ఈ 5 ఆహారాల అధికంగా తీసుకుంటే కిడ్నీలు దెబ్బతింటాయి. డీ ఫ్రై చేసిన బంగాళదుంపలు: బంగాళదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ తినడానికి చాలామంది ఇష్టపడతారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుంది. వీటి కారణంగా విలువైన మూత్రపిండాలు ప్రమాదంలో పడుతుంది. గుండె, కిడ్నీ వ్యాధులు రాకుండా ఉండాలంటే డీప్ ఫ్రైడ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. బంగాళాదుంపలలో పొటాషియం అధికంగా ఉన్న కారణంగా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు వీటిని తగ్గించాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. మయోన్నైస్: సలాడ్ లేదా శాండ్‌విచ్‌లో కోసం మయోన్నైస్ ఉపయోగిస్తారు. ఇది ఎక్కువగా తీసుకుంటే అనే సమస్యలు వస్తాయి. శాకాహార ఫుడ్ పోషకాలను ఇది పాడు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మయోనైస్‌లో 103 కేలరీలతో పాటు సంతృప్త కొవ్వు కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని కారణం బరువు మెరగడమే కాదు కిడ్నీ సమస్యలు కూడా వస్తాయి. అందుకే దీన్ని ఆరోగ్యకరమైన గ్రీక్ పెరుగుతో భర్తీ చేయండి. ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతుంది. ఈ ఆహారాలలో చక్కెర, సోడియం, కొవ్వు అధికంగా ఉంటాయి. దీని కారణం మూత్రపిండాలు దెబ్బతింటాయి. ప్రాసెస్ చేసిన మాంసం: ప్రాసెస్ చేసిన మాంసాంలో సోడియం అధికంగా ఉంటుంది. దీన్ని తరు చూ తీసుకుంటే రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని పడుతుంది. జంతు ప్రోటీన్లను అతిగా తింటే కిడ్నీ వ్యాధి బారిన పడతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సోడా లో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటాయి. అస్సలు ఎలాం టి పోషక విలువలు ఇందులో లేవు.ఇందులో ఉన్న అదనపు కేలరీలు కారణంగా బరువు పెరుగుతారు. దీన్ని తరుచూ తీసుకోవడం వల్ల ఎముకల బోలుగా మారతాయి.



## పచ్చిగా తింటేనే ఎక్కువ ప్రయోజనాలు?

మనం ఆరోగ్యంగా ఉండేందుకు కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతాయి. వాటిలో ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయి. కూరగాయలను ఉడికించి తినడం వల్ల వాటిలోని హానికరమైన పదార్థాలు నాశనమైన.. మనకు తినడానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే త్వరగా జీర్ణం అవుతాయి. కానీ కొన్ని కూరగాయలను ఉడికించి తినడం కన్నా.. పచ్చిగా తింటేనే వాటి ప్రయోజనాలను ఎక్కువగా పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రెడ్ బెల్ పెప్పర్: ఈ బెల్ పెప్పర్‌ను పోషకాహార పవర్ హౌస్ అని అంటారు. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. కాన్ని దీన్ని ఉండికించడం, లేదా వండడం ద్వారా దానిలోని విటమిన్ సి శాతం తగ్గుతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం వల్ల దానిలోని విటమిన్ సి మనకు పుష్కలంగా లభిస్తుంది. బ్రోకలీ: బ్రోకలీలో గ్లూకోరాఫనిన్ ఉంటుంది, ఇది దాని శోథ నిరోధక, కీమో ప్రొటెక్టివ్ ప్రభావాల కోసం అధ్యయనం చేయబడిన సమ్మేళనం. ఇది సల్ఫోరాఫేన్‌గా మారడానికి మైరోసినేస్ అనే ఎంజైమ్ అవసరం, ఇది పచ్చి బ్రోకలీలో ఉంటుంది. కానీ దీన్ని ఉడికించడం ద్వారా అది తొలగిపోతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడమే ఉత్తమం.



వెల్లుల్లి: పచ్చి వెల్లుల్లిని గ్రైండ్ చేసినప్పుడు లేదా తరిగినప్పుడు, అందులో ఉండే అల్లినేస్ అనే ఎంజైమ్ దానిని అల్లిసిన్‌గా మారుస్తుంది, ఇది యాంటీమైక్రోబయల్, హృదయనాళ ప్రభావాలతో సంబంధం ఉన్న సమ్మేళనం. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం ప్రయోజకరంగా ఉంటుంది. దీన్ని నేరుగా తినడం కొంచె కష్టమైనప్పటికీ.. దానిని తేనెతో తీసుకోవడం ఉత్తమం. అయితే కొన్ని దీన్ని పచ్చిగా తింటే కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దానిని తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించండి. ఉల్లిపాయ: ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్, సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ, హృదయ సంబంధ ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కాబట్టి ఉల్లిపాయలను ఎక్కువగా ఉడికించడం వల్ల ఈ సమ్మేళనాలు తొలగిపోవచ్చు. అలాగే వీటిని ఉడికించడం ద్వారా వీటిలో ఉండే కొన్ని ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ సమ్మేళనాలు తగ్గుతాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. కాబట్టి కొన్ని సార్లు వీటిని పచ్చిగా తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వాటర్‌క్రెస్: వాటర్‌క్రెస్ ఇలాంటి సలాడ్ ఆకుకూరల్లో విటమిన్ సి అధికంగా ఉంటాయి. దాంతో పాటు వాటిలో వేడిని తగ్గించే ఫైటోకెమికల్స్ ఉంటాయి. వాటిని ఎక్కువసేపు ఉడికించడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి, ఫైటోకెమికల్ క్వాంటిటీ తగ్గుతుంది, కాబట్టి వాటిని సలాడ్‌లు, స్మూతీలు లేదా డ్రెస్సింగ్‌గా పచ్చిగా తినడం వల్ల మీరు ఎక్కువ పోషక విలువలను పొందవచ్చు.

## చర్మ సంరక్షణ కోసం..!

పంచదారతో..
గిన్నెలో రెండు కప్పుల పంచదార, పావుకప్పు బాదం నూనె, టీ స్పూన్ పెప్పర్‌మింట్ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఒకవేళ ఈ మిశ్రమం మరీ జారుడుగా ఉన్నట్లు కనిపిస్తే ఇంకాస్త పంచదార వేసి కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో భద్రపరచుకొని నెల రోజుల పాటు ఉపయోగించుకో



వచ్చు. రోజూ స్నానం చేయడానికి ముందు ఈ మిశ్రమంతో శరీరాన్ని మర్దన చేసుకున్నట్లయితే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. గిన్నెలో మూడు టేబుల్‌స్పూన్ల ఉప్పు, రెండు చెంచాల ఆలివ్ నూనె, నాలుగు చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలి. దీంతో ముఖం, మెడను మృదువుగా, గుండ్రంగా రుద్దుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం స్క్రబ్‌లా పనిచేసి చర్మంపై చేరిన మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఫలితంగా చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుందట. విటమిన్ 'ఇ' నూనె, జొజోబా ఆయిల్‌ను సమపాళ్లలో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొన్ని చుక్కల పెప్పర్‌మింట్ నూనెను కూడా కలపాలి. ముఖానికి మొటిమలు ఎక్కువగా ఉన్న వారు ఈ మిశ్రమాన్ని రోజూ రాత్రి నిద్రపోయే ముందు నేరుగా మొటిమలపై రాయడం ద్వారా.. మొటిమలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. రెండు చెంచాల కీరాదోస తురుము, టీస్పూన్ పెప్పర్‌మెంట్ ఆయిల్ తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనిలో రెండు టీస్పూన్ల గ్రీన్ క్లే (ఇది సూపర్ మార్కెట్లలో, ఆన్‌లైన్ స్టోర్స్‌లో లభిస్తుంది)ను కూడా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగేసుకుంటే చర్మం తాజాగా మారుతుందట. అలాగే ఇది చర్మం జిడ్డుగా మారకుండా కూడా కాపాడుతుందని చెబుతున్నారు నిపుణులు.

# కొత్త ఖాతాల ఓపెనింగ్ బంద్.. బ్యాంకుల షాకింగ్ నిర్ణయం




దేశంలో ఇటీవలి కాలంలో మ్యూల్ అకౌంట్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ప్రధాన బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. పెరుగుతున్న మోసాలను అరికట్టే చర్యలలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులు తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా అకౌంట్ ఓపెనింగ్ నిబంధనలను కఠినతరం చేసినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. మ్యూల్ అకౌంట్ అనేది మోసగాళ్లు ఇతరుల ఖాతాలను ఉపయోగించి అక్రమంగా సంపాదించిన డబ్బును ఒకచోటి నుంచి మరొక చోటికి తరలించే ప్రక్రియ. సైబర్ నేరగాళ్లు అమాయకులను లేదా ఆర్థికంగా అవసరమున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, వారి పేరు మీద బ్యాంక్ ఖాతాలను తెరిపిస్తారు. ఈ ఖాతాల ద్వారానే మోసాలకు సంబంధించిన డబ్బు లావాదేవీలు జరిపిస్తారు. దీనివల్ల అసలు మోసగాళ్లను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మ్యూల్ అకౌంట్ కార్యకలాపాలు ఎక్కువగా వీడియో కేవైసీ, డిజిటల్ అకౌంట్ ఓపెనింగ్ ప్రక్రియల ద్వారానే జరుగుతున్నాయని బ్యాంకులు గుర్తించాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రధాన బ్యాంకులు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో ప్రధానంగా డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంహా నిలిపివేశాయి. కొత్తగా పొదుపు ఖాతాలు, ముఖ్యంగా జీరో-బ్యాలెన్స్ లేదా బేసిక్ సేవింగ్స్ ఖాతాలను పూర్తిగా డిజిటల్‌గా తెరవడాన్ని బ్యాంకులు తాత్కాలికంగా ఆపేశాయి. డిజిటల్‌గా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వినియోగదారులు ఖాతాను యాక్టివేట్ చేయడానికి భౌతికంగా బ్రాంచ్‌ను సందర్శించడం లేదా బ్యాంక్ అధికారి తనిఖీని పూర్తి చేయడం తప్పనిసరి చేశాయి. చిన్న మొత్తంలో బ్యాలెన్స్ ఉండే ఖాతాలకు మరింత కఠినమైన ధృవీకరణ, నిఘాను అమలు చేస్తున్నాయి. అయితే ఈ చర్యల కారణంగా కొత్త ఖాతా తెరవడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు ఆలస్యం జరుగుతోంది. గతంలో కొన్ని నిమిషాల్లో పూర్తయ్యే ప్రక్రియ ఇప్పుడు పూర్తి కావడానికి 15 రోజుల వరకు సమయం పడుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ మ్యూల్ ఖాతాలను అరికట్టేందుకే డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంగా ఆపేస్తున్నట్లు ఆయా బ్యాంకులు చెబుతున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా ఈ మ్యూల్ అకౌంట్ల సమస్యను తీవ్రంగా పరిగణించింది.

# బీమాలో 100% ఎఫ్‌డీఐ..

దేశీయ బీమా రంగం.. పరదేశీ సంస్థల గుప్పిట్లోకి వెళ్తోంది. అవును.. విదేశీ పెట్టుబడులకు మోదీ సర్కారు తలుపులు బార్లా తెరిచింది. భారత్‌లో ఆయా దేశాల కంపెనీలు స్వేచ్ఛగా బీమా వ్యాపారం చేసుకోవడానికి శుక్రవారం కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగానే ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు అనుమతించాలని నిర్ణయించింది. ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం చూస్తున్నది. అయితే ఈ నెల 19తో ఈ సెషన్ ముగియనున్న విషయం తెలిసిందే. దీంతో వచ్చే వారం సభకు బిల్లు పరిచయం కానుందని చెప్తున్నారు. ఇంకా చెప్పాలంటే సోమవారమే తేవచ్చని తెలుస్తున్నది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రకటించిన బడ్జెట్‌లోనే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. దేశీయ బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐని అనుమతించే ప్రతిపాదనను పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీలో నిర్ణయం వెలువడింది. ఇప్పుడు భారతీయ బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డీఐకే అనుమతి ఉన్నది. అంటే.. దేశంలో ఓ విదేశీ కంపెనీ బీమా వ్యాపారం చేయాలంటే 26 శాతం స్వదేశీ సంస్థ వాటాతోనే సాధ్యం. కానీ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న తాజా నిర్ణయం.. పరదేశీ సంస్థలకు భారతీయ కంపెనీలతో జట్టు కట్టాల్సిన అవసరమే లేకుండా చేస్తున్నది. ఆసక్తిగల విదేశీ కంపెనీలు భారతీయ బీమా రంగంలోకి యథేచ్ఛగా వచ్చి పూర్తి స్వయం ప్రతిపత్తితో బిజినెస్ చేసుకోవచ్చన్నమాట. ఫలితంగా భారత్‌కు చెందిన కంపెనీలకు ఇక తీవ్ర పోటీనే ఉంటుందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ లోక్‌సభ వివరాల ప్రకారం బీమా చట్టాల (సవరణ) బిల్లు 2025తో దేశ ప్రజలకు బీమా సదుపాయం మరింత చేరువ అవుతుందని, 2047కల్లా అందరికీ బీమా భరోసా లభిస్తుందని, భారీ పెట్టుబడులతో బీమా రంగం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని, సులభతర వ్యాపార నిర్వహణకు వీలు కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం అంటున్నది. పాలసీదారుల ప్రయోజనాల రక్షణకు, వారి ఆర్థిక భద్రతకు, భారతీయ బీమా మార్కెట్‌లో ప్రగతి-మెరుగైన ఉద్యోగావకాశాలకే ఈ చట్టాల సవరణలు, విదేశీ సంస్థలకు అనుమతినిస్తున్నామని చెప్తున్నది.




# నవంబర్‌లో 0.71 శాతానికి
## పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం గత నెల స్వల్పంగా పెరిగింది. అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో 0.25 శాతం కనిష్టానికి చేరిన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్(సీపీఐ) ద్రవ్యోల్బణం నవంబర్‌లో 0.71 శాతానికి చేరింది. కూరగాయలు, ఇంధన ధరలు పెరగడమే ఇందుకు కారణమని శుక్రవారం కేంద్ర గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) డేటాను విడుదల చేసింది. కూరగాయలతో పాటు ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాల ధరలు కూడా ప్రభావితం చేశాయి. అయినప్పటికీ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉండటం ఇది వరుసగా 10వ నెల. మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణంలో అధిక భాగం కలిగిన ఆహార పదార్థాల ధరలు -3.91 శాతంగా, కూరగాయల ధరలు -22.20 శాతంగా నమోదయ్యాయని గణాంకాలు తెలిపాయి. పప్పుధాన్యాలు, రవాణా, కూరగాయలు, ధాన్యాల ధరలు తగ్గడం వల్ల మొత్తంగా ఆహార, రిటైల్ ద్రవ్యోల్బణం తక్కువగా నమోదయ్యేందుకు ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ వెల్లడించింది.

# అమెరికాలో తగ్గిన వడ్డీ రేట్లు

అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేటులో 25 బేసిస్ పాయింట్ల మేర కోత విధించింది. ఇటీవలి యుఎస్ ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం కోసం వడ్డీ రేటును 0.25 శాతం తగ్గించి 3.50 - 3.75 శాతంగా నిర్ణయించింది. ఇంతక్రితం సెప్టెంబరు, అక్టోబరు సమావేశాల్లోనూ అమెరికా ఫెడ్ రేట్ల కోత విధించింది. అమెరికా వడ్డీ రేట్ల తగ్గింపునతో భారత స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల మద్దతు చోటు చేసుకుంది. గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 427 పాయింట్ల లాభంతో 84,818 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 140.55 పాయింట్ల లాభంతో 25,899 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఎటెర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాలను చవి చూశాయి.



# వెండి ధరలు భారీగా పడిపోయాయ్



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ వెండి ధరలు గణనీయంగా తగ్గాయి. ఒక్కసారిగా కేజీ వెండి ధర రూ.5,000 వరకు పడిపోవడం గమనార్హం. ఫలితంగా ప్రస్తుతం ఒక కేజీ వెండి ధర రూ.2,10,000కు చేరుకుంది. ఈ తగ్గుదల వల్ల వెండి కొనుగోళ్లు చేయాలని ఆలోచిస్తున్న వారికి ఇది మంచి అవకాశంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్ బలోపేతం మరియు పారిశ్రామిక డిమాండ్‌లో వచ్చిన మార్పులు వెండి ధరలపై ప్రభావం చూపినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత కొన్ని రోజులుగా వెండి రేట్లు ఒడిదొడుకులకు లోనవుతున్న నేపథ్యంలో ఈ భారీ తగ్గుదల మార్కెట్‌ను ఆకర్షణీయంగా మార్చింది. దీనితో వెండి ఆభరణాలు, బార్లు కొనుగోలు చేసే వినియోగదారులకు ఊరట లభించింది. అటు బంగారం ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. 24 క్యారెట్ పద్ద పసిడిలో 10 గ్రాముల ధర రూ.270 తగ్గి రూ.1,33,910కు స్థిరపడింది. ఇక 22 క్యారెట్ బంగారం 10 గ్రాముల రేటు రూ.250 తగ్గి రూ.1,22,750కు చేరింది. మొత్తంగా బంగారం మార్కెట్‌లో కూడా కొనుగోలుదారులకు అనుకూల వాతావరణం నెలకొంది. ఈ ధరల తగ్గుదల నేపథ్యంలో పెళ్లిళ్ల సీజన్‌లో ఆభరణాల కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు ఆశిస్తున్నారు. అయితే అంతర్జాతీయ సూచికలు, ఆర్థిక పరిణామాల ఆధారంగా రాబోయే రోజుల్లో ధరలు మళ్లీ మారే అవకాశం ఉంది. కాబట్టి ఇన్వెస్ట్‌మెంట్ లేదా కొనుగోళ్లకు ముందు తాజా రేట్లు తెలుసుకోవడం మంచిది.

# బిజినెస్

## జనవరి నుంచి కార్ల ధరలను
# 2 శాతం పెంచిన మెర్సిడెస్ బెంజ్

ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ కార్ల ధరలు పెంచుతున్నట్టు ప్రకటించింది. యూరోతో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడటం వల్ల కార్ల సరఫరాలో ఖర్చులు పెరుగుతున్నాయని, దీన్ని భర్తీ చేసేందుకు 2026, జనవరి నుంచి అన్ని కార్లపై 2 శాతం పెంపు అమలు చేయాలని నిర్ణయించామని కంపెనీ శుక్రవారం ప్రకటనలో తెలిపింది.ఫారెక్స్ ఒత్తిళ్లకు అనుగుణంగానే ధరలను 2 శాతానికి పరిమితం చేస్తున్నట్టు పేర్కొంది. ఈ ఏడాది కరెన్సీ మారకంలో ఎదురుగాలులు ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగాయి. యూరో స్థిరంగా రూ. 100 మార్కుకు పైనే ఉంది. దీనివల్ల స్థానిక ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకున్న విడిభాగాలు మొదలుకొని, పూర్తిగా నిర్మించిన యూనిట్ల వరకు అన్ని కార్యకలాపాలపైనా ప్రభావితం కనిపిస్తోందని మెర్సిడెస్-బెంజ్ ఇండియా ఎండీ,సీఈఓ సంతోష్ అయ్యర్ అన్నారు. పెరిగిన ఖర్చులను స్థానిక విడిభాగాలను కొనుగోలు చేయడం ద్వారా తగ్గించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, కార్యకలాపాల నిర్వహణ కోసం కొంత పెంపు తప్పనిసరి. అంతేకాకుండా ద్రవ్యోల్బణ ఒత్తిడి, ఇన్‌పుట్ ఖర్చులు, కమొడిటీ ధరలు, పెరిగిన లాజిస్టిక్ ఖర్చులు కంపెనీ లాభాలపై ఒత్తిడి కలిగిస్తాయని, అందుకే ధరలను సర్దుబాటు చేస్తున్నట్టు కంపెనీ వివరణ ఇచ్చింది.



# కార్ల టోకు విక్రయాల్లో 19% వృద్ధి

పండగల సీజన్ తర్వాత కూడా గిరాకీ కొనసాగడంతో.. నవంబరులో కంపెనీల నుంచి డీలర్లకు ప్రయాణికుల వాహనాల (పీవీలు- కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్లు) సరఫరా 19% పెరిగినట్లు వాహన తయారీదార్ల సమాఖ్య (సియామ్) తెలిపింది. నవంబరులో మొత్తం ప్రయాణికుల వాహన విక్రయాలు 4,12,405గా నమోదయ్యాయి. 2024 ఇదే నెలలో విక్రయమైన 3,47,522 వాహనాలతో పోలిస్తే ఇవి 18.7% అధికం. మారుతీ సుజుకీ సరఫరాలు 1,41,312 నుంచి 21% అధికమై 1,70,971కు చేరాయి. మహీంద్రా అండ్ మహీంద్రా 56,336 కార్లను, హ్యుందాయ్ 50,340 కార్లను డీలర్లకు పంపింది. ఏడాది వ్యవధిలో ద్విచక్రవాహన టోకు విక్రయాలు 16,04,749 నుంచి 21% వృద్ధితో 19,44,475కు పెరిగాయి. స్కూటర్ల విక్రయాలు 29% పెరిగి 7,35,753కు చేరగా, మోటార్ సైకిల్ సరఫరాలు 17.5% అధికమై 11,63,751గా నమోదయ్యాయి. తిచక్ర వాహనాల సరఫరా 21% పెరిగి 71,999 కు చేరింది. 'జీఎస్‌టీ రేట్ల కోత ఫలితంగా, పండగల తర్వాతా భారత వాహన పరిశ్రమ విక్రయాల జోరు కొనసాగించింది. పీవీలు, ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు విక్రయాలు రికార్డుస్థాయిలో సాగాయి. రాబోయే రోజుల్లో ఇదే ధోరణి కొనసాగొచ్చు' అని సియామ్ డైరెక్టరు జనరల్ రాజేశ్ మీనన్ తెలిపారు. మెక్సికో సుంకాల పెంపుతో వ్యయ ఒత్తిళ్లు: ఏసీఎంఏ: భారత ఉత్పత్తులపై మెక్సికో సుంకాలను పెంచడంతో, దేశీయ వాహన విడిభాగాల తయారీదార్లపై వ్యయ ఒత్తిళ్లు పడతాయని పరిశ్రమ సంఘం ఏసీఎంఏ డైరెక్టర్ జనరల్ విన్నీ మెహతా పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య నడుస్తున్న చర్చలతో స్థిరత్వం లభించొచ్చని తెలిపారు. 2024-25లో మెక్సికోకు వాహన విడిభాగాల ఎగుమతులు 834 మి.డాలర్లు (సుమారు రూ.7500 కోట్లు)గా, 2025-26 ప్రథమార్ధంలో 370 మి.డాలర్లు (సుమారు రూ.3,330 కోట్లు)గా ఉన్నాయి. 2026 జనవరి 1 నుంచి 5-50% మేర నూతన సుంకాలు ఉంటాయి.



## విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ .. దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొనేందుకు అంగీకరించాడు. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో వరుస సెంచరీలతో సత్తాచాటిన కోహ్లీ.. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలోనూ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ పేరు ఉంది. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ధ్రువీకరించింది. కోహ్లీ ఈ టోర్నీలో పాల్గొంటానని సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది. "విజయ్ హజారే ట్రోఫీలో తాను ఆడతానని విరాట్ కోహ్లీ ధృవీకరించాడు. అయితే అతడు ఎన్ని మ్యాచ్‌లలో ఆడతాడో ఇంకా స్పష్టంగా తెలియదు. విరాట్ కోహ్లీ జట్టులో ఉండటం అనేది డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండే ఆటగాళ్లలో ఎంతో ఉత్సాహం నింపుతుంది" అని అని డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ తెలిపారు. ఢిల్లీ జట్టు విజయ్ హజారే ట్రోఫీ లో డిసెంబర్ 24న ఆంధ్రప్రదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. కర్ణాటకలోని ఆలూరులో ఈ మ్యాచ్ జరగనుంది. కాగా విరాట్ కోహ్లీ.. చివరిసారిగా 2010లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడాడు. ఢిల్లీ, సర్వీసెస్ మధ్య జరిగిన మ్యాచులో అతడు బరిలోకి దిగాడు. ఒకవేళ ఇప్పుడు అతడు తుది జట్టులోకి వస్తే.. సుమారు 15 ఏళ్ల తర్వాత ఈ ట్రోఫీలో రీఎంట్రీ ఇచ్చినట్లు అవుతుంది. విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ప్రాబబుల్స్‌లో విరాట్ కోహ్లీతో పాటు.. రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల సౌతాఫ్రికాతో సిరీస్‌లో 2 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సహా 302 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అయితే వన్డే ప్రపంచకప్ 2027లో ఆడాలంటే.. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతూ ఫిట్‌నెస్ కాపాడుకోవాలని బీసీసీఐ ఇటీవల సూచించింది.

## డబ్ల్యూటీసీ టేబుల్‌లో
# ఆరో స్థానానికి పడిపోయిన భారత్

సొంతగడ్డపై సౌతాఫ్రికా చేతిలో 0-2 తేడాతో టీమిండియా టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన తర్వాత డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేయడం, ఆ తర్వాత వెస్టిండీస్‌తో సిరీస్‌ను 2-0తో గెలిచాక టీమిండియా డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానానికి చేరింది. తాజాగా ఆరో స్థానానికి పడిపోయింది.నిన్నా మొన్నటి వరకు పాయింట్స్ టేబుల్‌లో ఎక్కడో అట్టడుగున ఉన్న న్యూజిలాండ్.. ఒక్కసారిగా పైకి దూసుకొచ్చింది. వెస్టిండీస్‌తో తొలి టెస్టును డ్రా చేసుకుని, రెండో టెస్టులో ఘన విజయం సాధించిన కివీస్.. తన స్థానాన్ని గణనీయంగా మెరుగుపర్చుకుంది. దీంతో ఏకంగా మూడో ర్యాంక్‌కు చేరుకుంది. ఫలితంగా టీమిండియాకు షాక్ తగిలింది.డబ్ల్యూటీసీలో వరుసగా రెండుసార్లు ఫైనల్ ఆడిన టీమిండియా.. క్రితం సారి ఫైనల్ చేరలేకపోయింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 0-3తో క్లీన్‌స్వీప్‌కు గురైంది. ఆపై ఆస్ట్రేలియాలోనూ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఓడిపోయింది. దీంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ ఆడలేకపోయింది. ఇక ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ 2025-2027 సైకిల్‌లోనూ భారత్ దారుణ ప్రదర్శన చేస్తోంది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ గురవ్వడంతో మూడు నుంచి ఐదో స్థానానికి పడిపోయింది. తాజాగా న్యూజిలాండ్ గెలవడంతో మరో స్థానం కిందకు పడిపోయింది. దీంతో ఫైనల్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుత సైకిల్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆడిన 5 మ్యాచులలో ఆ జట్టు విజయాలు సాధించింది. 100 శాతం విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. సౌతాఫ్రికా (75 విజయశాతం), న్యూజిలాండ్ (66.670 విజయ శాతం), శ్రీలంక (66.670 విజయశాతం), పాకిస్థాన్ (50 విజయ శాతం) జట్లు భారత్ కంటే ముందంజలో ఉన్నాయి. ఇంగ్లాండ్ (30.950 విజయశాతం), బంగ్లాదేశ్ (16.670 విజయశాతం), వెస్టిండీస్ (4.760 విజయశాతం)తో వరుసగా ఏడు, 8, 9 స్థానాల్లో నిలిచాయి. డబ్ల్యూటీసీ సైకిల్ ముగిసే సరికి తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. తొలి ఎడిషన్‌లో న్యూజిలాండ్, రెండోసారి ఆస్ట్రేలియా, మూడోసారి సౌతాఫ్రికా డబ్ల్యూటీసీ టైటిల్ సాధించాయి.




# శుభ్‌మన్ గిల్ రాణించడానికి సమయం ఇవ్వాలి

ఈ ఏడాది జరిగిన ఆసియా కప్‌తో టీ20ల్లోకి పునరాగమనం చేసిన శుభ్‌మన్ గిల్ పెద్దగా రాణించడం లేదు. ప్రస్తుతం సఫారీలతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లోనూ నిరాశ పరుస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు పరుగులు చేసిన గిల్.. రెండో టీ20లో డకౌటయ్యాడు. అయితే, శుభ్‌మన్‌కు భారత మాజీ పేసర్, గుజరాత్ టైటాన్స్ కోచ్ ఆశిష్ నెహ్రా మద్దతుగా నిలిచాడు. కొన్ని పేలవ ప్రదర్శనలతో గిల్‌ను అంచనా వేయలేమని, అతను రాణించడానికి ఇంకా సమయం ఇవ్వాలన్నాడు. 'ఐపీఎల్ ముంగిట శుభ్‌మన్ గిల్ ఇలాంటి ఫామ్‌లోనే ఉన్నా నేను చింతించను. ఎందుకంటే మనం టీ20 ఫార్మాట్ గురించి మాట్లాడుతున్నాం. దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌లే ఆడాము. టీ20 క్రికెట్ చాలా వేగంగా ఉంటుంది. ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్‌లో రెండు, మూడు మ్యాచ్‌లతో శుభ్‌మన్ గిల్ వంటి ప్లేయర్లను అంచనా వేయడం కష్టం. జట్టులో మార్పులు చేయాలనుకుంటే టీమ్ఇండియాకు చాలా ఆప్షన్లు ఉన్నాయి. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను తప్పించి సాయి సుదర్శన్, రుతురాజ్ గైక్వాడ్‌తో ఓపెనింగ్ చేయించండి. వారు వద్దనుకుంటే వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్‌ను ఆడించండి. గణాంకాలు బాగా లేవని ఆటగాళ్లను మార్చడం గురించి చర్చిస్తే ఇలా ఎన్నో ఆప్షన్లు ఉంటాయి. కానీ, ఇలా చేసుకుంటూ వెళ్తే రానురాను పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది' అని ఆశిష్ నెహ్రా వివరించాడు. భారత్, సౌతాఫ్రికాల మధ్య ఐదు టీ20ల సిరీస్ విషయానికొస్తే.. తొలి మ్యాచ్‌లో భారత్, రెండో టీ20లో సఫారీలు నెగ్గారు. ఆదివారం (డిసెంబరు 14) మూడో మ్యాచ్ ధర్మశాలలో జరగనుంది.



# క్రీడలు


# లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పోటీ పడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపిన వినేశ్



ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఒలింపిక్ కలను నెరవేర్చుకోవడానికి మళ్లీ రెజ్లింగ్ రింగ్‌లోకి అడుగుపెట్టాలనుకుంటున్నట్లు తెలిపింది. 2028లో లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో పోటీ పడేందుకు సిద్ధమవుతున్నట్లు 'ఎక్స్' వేదికగా ఆమె వెల్లడించింది.2024లో ప్యారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కేజీలో విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ రజతం ఖాయం చేసుకుంది. కానీ, రెండో రోజు బరువు చూసే సమయానికి 100 గ్రాములు అదనంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడింది. ఈ ఆవేదనతో ఆమె రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది.ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందింది. ఈ జూలైలో ఆమె ఒక బాబుకు జన్మనిచ్చింది.


# డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం

ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి ఆడుతున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్ సాధించని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఎంత మంది స్టార్లు వచ్చినా.. ఎన్నిసార్లు కెప్టెన్సీ మార్చినా.. ఆ జట్టు ఫేట్ మాత్రం మారడం లేదు. కప్పు కల నెరవేరడం లేదు. 2020లో తొలిసారి ఫైనల్ చేరినా.. ముంబై చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2026లో ఎలాగైనా టైటిల్ సాధించాలని డీసీ భావిస్తోంది. ఇందులో భాగంగా ఐపీఎల్ 2026 మినీ వేలానికి ఆ జట్టు సిద్ధమైంది. డిసెంబర్ 16న వేలం జరగనుంది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ఢిల్లీ క్యాపిటల్స్ మంచి పర్స్‌తో వస్తోంది. ఆ జట్టు పర్స్‌లో రూ.21.8 కోట్లు ఉన్నాయి. ఈ వేలంలో ఆ జట్టు 8 మంది ఆటగాళ్లను తీసుకునే అవకాశం ఉంది. అందులో ఐదుగురు విదేశీ ప్లేయర్లు. ఐపీఎల్ 2026 వేలానికి ముందు.. ఢిల్లీ క్యాపిటల్స్ ఫాఫ్ డుప్లెసిస్, జాక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డోనావన్ ఫెర్రెరా(ట్రేడ్ ఔట్), సెదిఖుల్లా అటల్, మానవ్ కుమార్, మోహిత్ శర్మ, దర్శన్ నల్కండేను విడుదల చేసింది. ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, అషుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మాదవ్ తివారి, త్రిపుర విజయ్, అజయ్ మండల్, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత్ చమీరాను రిటైన్ చేసుకుంది. నితీశ్ రాణాను ట్రేడ్ చేసుకుంది. ఫాఫ్ డుప్లెసిస్, జేక్ ఫ్రెజర్ మెక్ గుర్క్‌లను డీసీ విడుదల చేసింది. దీంతో ఆ జట్టుకు ఓపెనర్ అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగా జానీ బెయిర్ స్టో, రెహ్మానుల్లా గుర్బాజ్ క్వింటన్ డికాక్, పృథ్వీ షా లాంటి ఆటగాళ్ల కోసం వెళ్లొచ్చు. తక్కువ ధరకు వస్తే.. మెక్ గుర్క్‌ను కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఫినిషర్ కోసం లియామ్ లివింగ్ స్టోన్, సర్ఫరాజ్ ఖాన్ కోసం ప్రయత్నించే అవకాశం ఉంది. ఇక డెత్ ఓవర్లలో 2 ఓవర్లు వేసే విదేశీ బౌలర్ కోసం కూడా డీసీ చూడనుంది. ఇందులో భాగంగా మతీశ పథిరాన, అన్రిచ్ నోర్జ్, ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ల కోసం డీసీ ప్రయత్నించే అవకాశం ఉంది.



# ఢిల్లీ హైకోర్టులో సునీల్ గవాస్కర్‌కు ఊరట

టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. తన పేరు, ఫొటోలను సోషల్ మీడియా, ఈ-కామర్స్ వేదికలపై అక్రమంగా వాడుకుంటున్నారని ఆరోపిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గవాస్కర్ అభ్యర్థనను అధికారిక ఫిర్యాదుగా పరిగణించి, ఆయన వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘిస్తున్న కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత సంస్థలను ఆదేశించింది.ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ విచారణ చేపట్టారు. ఆన్‌లైన్‌లో అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు కోరేవారు ముందుగా ఐటీ నిబంధనల ప్రకారం ఫిర్యాదుల యంత్రాంగాన్ని సంప్రదించాలని, ఆ తర్వాతే కోర్టును ఆశ్రయించాలని సూచించారు. గవాస్కర్ పిటిషన్‌ను ఫిర్యాదుగా స్వీకరించి, వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని మధ్యవర్తులుగా ఉన్న ప్రతివాదులను కోర్టు ఆదేశించింది. ఉల్లంఘనలకు సంబంధించిన యూఆర్ఎల్‌లను 48 గంటల్లోగా సమర్పించాలని పిటిషనర్‌కు సూచిస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 22కి వాయిదా వేసింది.



# సినిమా

# కృతి శెట్టిని వెంటాడుతున్న వాయిదాలు

ఉప్పెనతో టాలీవుడ్ లో సెన్సేషనల్ డెబ్యూ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత బంగార్రాజు, శ్యామ్ సింగ్ రాయ్ లాంటి హిట్లు పడ్డాక తనకిక తిరుగులేదని అందరూ అనుకున్నారు. ఆ తర్వాత కథ రివర్స్ అయ్యింది. ఒకదాన్ని మించి మరొకటి వరస డిజాస్టర్లతో తెలుగు నుంచి దూరమై తమిళంకు షిఫ్ట్ అయ్యింది. అక్కడా టైం కలిసి రావడం లేదు. సాలిడ్ బ్లాక్ బస్టర్ పడక అమ్మడు ఇబ్బందులు పడుతోంది. కార్తీతో నటించిన అన్నగారు వస్తారు మీద చాలా ఆశలు పెట్టుకుని ప్రమోషన్లలో యాక్టివ్ గా పాల్గొంది. నిర్మాత జ్ఞానవేల్ రాజా పరిష్కరించే పనిలో ఉన్నారు కానీ ఇప్పట్లో తెమిలేలా లేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి అంటున్నారు కానీ నో గ్యారెంటీ. ఇదొక్కటే కాదు డిసెంబర్ 18 విడుదల కావాల్సిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సైతం పోస్టు పోన్ చేస్తున్నట్టు కొద్దిరోజుల క్రితమే వెల్లడయ్యింది. దర్శకుడు విగ్నేష్ శివన్ తో బడ్జెట్ పరంగా నిర్మాతతో వచ్చిన విభేదాలే దీనికి కారణమని చెన్నై టాక్. ప్రదీప్ రంగనాథన్ లాంటి క్రేజీ హీరో నటించిన మూవీ కావడంతో బిజినెస్ లో క్రేజ్ నెలకొంది. కానీ దాన్ని క్యాష్ చేసుకునే దిశగా నిర్మాణ సంస్థ చొరవ తీసుకోవడం లేదు. ఈ లెక్కన ఒకే నెలలో వారం గ్యాప్ లో రిలీజ్ కావాల్సిన రెండు కృతి శెట్టి సినిమాలు ఆగిపోయాయి. కాకతాళీయంగా రెండింటి సమస్య ఒకటే కాగా సుదీర్ఘ కాలంగా నిర్మాణంలో ఉన్నవి కావడం గమనార్హం. ఈ మొత్తం వ్యవహారంలో కృతి శెట్టి చేసేది ఏమీ లేకపోయినా దురదృష్టం వల్ల టైంకి రావాల్సిన సినిమాలు వాయిదాల పర్వంలో మునిగిపోయాయి. మన దగ్గర ఆమెను మర్చిపోయిన ప్రేక్షకులే ఎక్కువ. రష్మిక మందన్న, శ్రీలీలలాగా కనిపిస్తూ ఉంటే ఆడియన్స్ తో కనెక్టివిటీ ఉంటుంది.




# క్యాన్సర్‌తో పోరాడుతున్న నటి.. సాయం చేయండి

టాలీవుడ్‌లో సహాయ నటిగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాహిని అలియాస్ పద్మక్క ప్రస్తుతం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఐసీయూలో చికిత్స పొందుతున్న వార్త పరిశ్రమలో కలకలం రేపుతోంది. 1978లో జన్మించిన వాహిని, టెలివిజన్ ప్రేక్షకులకు 'జయ వాహిని' పేరుతో బాగా దగ్గరైంది. చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాల కంటే టీవీ సీరియల్స్‌లో ఆమె ప్రయాణం మరింత బలంగా కొనసాగింది. జెమిని, ఈటీవీ వంటి ప్రముఖ చానెల్స్‌లో ప్రసారమైన అనేక సీరియల్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు సంపాదించారు. ఇటీవల ఆమె 'బహిర్భూమి' అనే సినిమాలో కూడా కనిపించారు. అయితే, ఈ టాలెంటెడ్ నటి ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి క్షీణించడంతో అవయవాల పనితీరులో లోపాలు కనిపించి ప్రస్తుతం ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యుల ప్రకారం, వాహినికి జరుగుతున్న నిరంతర చికిత్స, కీమోథెరపీ, శస్త్రచికిత్సలు, ఐసీయూ కేర్ కోసం ?25 లక్షల నుంచి ?35 లక్షల మధ్య ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సినీనటి కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో భావోద్వేగంతో చేసిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షించింది. వాహిని తమ చిన్ననాటి స్నేహితురాలని, విజయనగరంలో మా ఇళ్లు పక్కపక్కనే ఉండేవని గుర్తుచేసుకున్న కల్యాణి, ఇప్పుడు జీవన్మరణ పోరులో ఉన్న వాహినికి పరిశ్రమ, అభిమానులు తప్పకుండా చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# ఏజ్ గ్యాప్.. నో ప్రాబ్లం

తెలుగులో చాలా వేగంగా అగ్ర కథానాయికగా ఎదిగి.. కొన్నేళ్ల పాటు ఒక వెలుగు వెలిగింది రకుల్ ప్రీత్. కానీ వరుస ఫ్లాపుల వల్ల ఉన్నట్లుండి ఇక్కడ ఆమె కెరీర్ డౌన్ అయింది. అదే సమయంలో తన సొంత ఇండస్ట్రీ అయిన బాలీవుడ్ కు వెళ్ళి సెటిల్ అయిపోయింది. అక్కడ వరుసగా సినిమాలు చేస్తుండగానే తన లాంగ్ టైం బాయ్‌ఫ్రెండ్, నిర్మాత రాకీ భగ్నానీని పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడ్డ సంగతి తెలిసిందే.పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో తన జోరేమీ తగ్గలేదు. ఇప్పటికీ గ్లామర్ రోల్స్ కూడా కొనసాగిస్తోంది. ఇటీవలే రిలీజ్ అయిన 'దే దే ప్యార్ దే 2'లో రకుల్ సూపర్ సెక్సీగా కనిపించింది. ఈ చిత్రం 'దే దే ప్యార్ దే' లాగే బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ అయింది. ఈ చిత్రంలో అజయ్, రకుల్ మధ్య కెమిస్ట్రీ అదిరిపోయిందనే టాక్ వచ్చింది. రకుల్ కంటే అజయ్ వయసు డబుల్ కావడం విశేషం. సినిమాలో కథ పరంగా కూడా వీళ్ళ మధ్య ఏజ్ గ్యాప్ ఉంటుంది. ఇలాంటి పాత్రలు చెయ్యడం, ఎక్కువ వయసున్న హీరోలతో నటించడం పట్ల తనకు అభ్యంతరాలేమీ లేవంటోంది రకుల్. "దే దే ప్యార్ దే-2 పెద్ద సక్సెస్ అయింది. ఆ సినిమా మీద ప్రేక్షకులు అపారమైన ప్రేమ చూపించారు. భవిష్యత్తులోనూ నాకు ఇలాంటి పాత్రలు ఆఫర్ చేస్తే కచ్చితంగా చేస్తా. నిజ జీవితంలో నేను అలాంటి వయసు అంతరం ఉన్న జంటలను చాలానే చూశా. అలాంటి జంట కథతో తీయడం తేలిక కాదు. ఇలాంటి బంధాలను జనం అంగీకరిస్తారు అని మేం సినిమాలో చూపించలేదు. అందులో ఉండే ఇబ్బందులు, వాటి ప్రభావాన్నే చూపించాం. ఇక అజయ్ గారితో నా కెమిస్ట్రీ విషయానికి వస్తే నటించిన తర్వాత అంతా వేరుగా ఉంటుంది. ఆయన నాకు ఎప్పుడూ సారే. కెమెరా ఆఫ్ అవ్వగానే మనలోని వేరే వ్యక్తి బయటికి వస్తారు. ఆ మార్పు ఎలా జరుగుతుందో కూడా తెలీదు.



# వృద్ధాశ్రమంలో చేరిన నటి వాసుకి

దీనస్థితిలో ఉన్న హాస్య నటి వాసుకి (పాకీజా) వృద్ధాశ్రమంలో చేరారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. తమిళనాడుకు చెందిన ఆమె 1991లో మోహన్‌బాబు సినిమా 'అసెంబ్లీ రౌడీ'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. తర్వాత, మేజర్ చంద్రకాంత్, పెదరాయుడు, రౌడీగారి పెళ్లాం, బ్రహ్మ, పుణ్యభూమి నాదేశం తదితర సినిమాల్లో నటించారు. తదనంతరం చోటుచేసుకున్న పరిణామాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆమె దుర్భర జీవితం గడుపుతున్న విషయం సామాజిక మాధ్యమా ల్లో వెలుగులోకి రావ డంతో శ్రీరామ వృద్ధాశ్రమం నిర్వాహకుడు జల్లి కేశవరావు ఆశ్రయం కల్పించారు. వాసుకి మాట్లాడుతూ.. 'నన్ను సినిమాకు పరిచయం చేసిన గురువు మోహన్‌బాబు కుటుంబం రుణం తీర్చుకోలేనిది. ఆయన తనయుడు మంచు విష్ణు నా పరిస్థితిని చూసి నా కళ్లకు శస్త్రచికిత్స చేయించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆయన సోదరులు చిరంజీవి, నాగబాబు రూ.4 లక్షల ఆర్థిక సాయం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సహాయపడుతున్నారు. ఆధార్ కార్డులో చిరునామా మార్పునకు కేశవరావు సహకరించారు.



# ఏదైనా 'సూపర్‌గర్ల్' ఆధీనంలోనే..

'స్పైడర్ మ్యాన్', 'బ్యాట్‌మ్యాన్', 'సూపర్‌మ్యాన్'.. ఈ పేర్లు వింటే చాలు సినీప్రియుల్లో ఏదో తెలియని ఉత్సాహం. ఇప్పటి వరకు వీరు చేసిన సాహసాలతో థియేటర్లలో పండగ చేసుకున్న అభిమానులకు.. అంతకు మించి వినోదాన్ని పంచబోతున్నాను అంటూ రంగంలోకి దిగింది 'సూపర్ గర్ల్'. సూపర్‌గర్ల్ ఏంటి.. సాహసాలు చేయడమేంటని అనుకుంటున్నారా? ప్రముఖ నిర్మాణ సంస్థ డీసీ యూనివర్స్‌లో రాబోతున్న చిత్రమిది. మిల్లీ ఆల్కాక్ కథానాయికగా నటిస్తుంది. క్రెయిన్ గిల్లెస్పీ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. 'నిజం..న్యాయం.. ఇప్పుడు ఏదైనా సూపర్‌గర్ల్ ఆధీనంలోనే' అనే వ్యాఖ్యను జోడించింది. "సూపర్‌మ్యాన్ అందరిలో మంచిని వెతుకుతాడు.. నేను పంచ్‌ని వెతుకుతా" లాంటి సంభాషణలతో ఆద్యంతం ఆసక్తిగా సాగుతోందీ ట్రైలర్. ఇందులో మిల్లీ.. కారా జోర్-ఎల్ అనే సూపర్‌గర్ల్‌గా కనిపించనుంది. వచ్చే ఏడాది జూన్‌లో థియేటర్లలోకి రానుందీ చిత్రం.



# ఇంద్రజ షాకింగ్ కామెంట్స్

టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఇంద్రజ ఒకరు. జబర్దస్త్ షోలో జడ్జ్‌గా వ్యవహరిస్తున్న ఇంద్రజ ఇండస్ట్రీలో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. మళ్లీ సినిమాల్లో నటించే ప్రయత్నాలు చేస్తోంది. 'శ్రీదేవి డ్రామా కంపెనీ' వంటి షోల్లోనూ జడ్జిగా కొనసాగుతూ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటిస్తోంది. తాజాగా, వర్ష హోస్ట్ చేస్తున్న కిసిక్ టాక్ షోలో పాల్గొన్న ఇంద్రజ షాకింగ్ కామెంట్స్ చేసింది. సోషల్ మీడియాలో పబ్లిక్ ఫ్లాట్‌ఫామ్‌లలో కనిపించే కొన్ని ట్రెండ్స్, అవుట్‌ఫిట్స్‌పై అసహనం వ్యక్తం చేసింది. అలాగే వాటిని ధరించిన అమ్మాయిలు.. నా డ్రెస్ నా ఇష్టం నాకు నచ్చినట్లే ఉంటా నువ్వెవరు అడగడానికి అని అంటే కుదరని ఫైర్ అయింది. పబ్లిక్‌గా తిరుగుతూ అసభ్యకరంగా కాస్ట్యూమ్ ఉంటే.. ఎదుటివారికి కూడా కామెంట్ చేసే హక్కు ఉంటుదని చెప్పింది. అంతేకాకుండా ఇంట్లో ఎలా ఉన్నా కానీ ఫ్రెండ్స్, ప్రైవేట్ స్పేస్‌లో పద్ధతిగా, మర్యాద, డ్రెస్సింగ్ సెన్స్‌తో ఉండాలని వ్యాఖ్యానించింది. ఇంట్లో నచ్చినట్లు మాట్లాడినట్లుగా.. బయట స్టైల్‌గా ఉండి మాట్లాడతానంటే అది పనిచేయదు అని అన్నారు. నా డ్రెస్ నా ఇష్టం అంటే ఒకేకానీ ఎవరైనా కామెంట్ చేస్తే ఎందుకు అలా అంటున్నారనే రైట్ లేదని పేర్కొంది. అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఒకరి అభిప్రాయం నచ్చకపోయినా .. ఎదుటివారి నోరు మూయించలేం అని వివరించింది. మీ దుస్తులపై నెగిటీవ్ కామెంట్స్ చేసినా తట్టుకునే ధైర్యం ఉంటేనే అలాంటి అవుట్‌ఫిట్స్ ధరించాలని కోరింది. పబ్లిక్‌లోకి రాగానే, అసభ్యకరంగా కనిపించే విధంగా కాకుండా పద్ధతిగా ఉండాలి. ట్రోల్స్ వచ్చినా సరే అనుకుంటే బోల్డ్ డ్రెస్సింగ్ ప్రయత్నించండి అని సూచించింది.



# 'మోగ్లీ' కారణంగా అడవితో కనెక్ట్ అయ్యా..

'మోగ్లీ' జెన్యూన్ లవ్ స్టోరీ అని తెలిపాడు ఆ సినిమా హీరో రోషన్ కనకాల. కామెడీ, యాక్షన్.. ఇలా అన్ని ఎమోషన్స్ ఉన్నాయని.. మూవీ అందరికీ కనెక్ట్ అవుతుందని చెప్పాడు. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించగా.. టీజర్, పాటలు, ట్రైలర్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ప్రీమియర్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా మాట్లాడిన రోషన్.. 'ప్యూర్ అండ్ ఇన్నోసెన్స్ ఉండే లవ్ స్టోరీ. ఒక్క క్షణం కూడా బోర్ కొట్టకుండా డైరెక్టర్ సందీప్ ఈ సినిమాకి స్క్రీన్ ప్లే డిజైన్ చేశారు. స్క్రీన్ ప్లే చాలా రేసీగా ఉంటుంది. ఇందు లో హానెస్ట్ లవ్ స్టోరీ ఉంటుంది. ఆ ప్రేమ కథని అద్భుతంగా పండించాడు. ఈ కథలో కామెడీ యాక్షన్ అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. చాలా ఆర్గానిక్, జెన్యూన్ గా రాశాడు' అని తెలిపాడు. ఫారెస్ట్ బ్యాక్ గ్రౌండ్‌లో నడిచే సినిమాకు ప్రాక్టికల్‌గా చూసుకుంటే కొన్ని ఇబ్బందులు ఉన్నాయి కానీ తాను అన్ని ఎంజాయ్ చేస్తూ చేశానని... చేసే పనిని ప్రేమించి చేయడంతో అంతా సరదాగ గడిచిందన్నాడు. 60% ఆఫ్ షూటింగ్ ఫారెస్ట్‌లోనే చేశామని.. సినిమాలో అన్ని రియల్ లొకేషన్స్ ఉంటాయని.. ఈ సినిమా తర్వాత ఫారెస్ట్‌కు చాలా డీప్‌గా కనెక్ట్ అయ్యానని తెలిపాడు. ఈ సినిమాకు అమ్మానాన్న కొన్ని సజెషన్స్ ఇచ్చారని.. అవి చాలా బాగా వర్కౌట్ అయ్యాయని వివరించాడు రోషన్.



# ఆ సినిమా చూసి నిద్ర పోలేదు

యంగ్ హీరోయిన్ షాలినీ పాండే 'అర్జున్ రెడ్డి'తో సూపర్ ఫేమ్ అయిపోయింది. ఒక్క సినిమా సక్సెస్‌తోనే వరుస ఆఫర్లు అందుకుంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో పాగా వేసిన బ్యూటీ..తాజాగా కొత్త చిత్రాన్ని కూడా ప్రకటించింది. అయితే ఈ ధనుష్, కృతి సనన్ నటించిన 'తేరే ఇష్క్ మే' సినిమా చూసిన ఆమె.. ఇందుకు సంబంధించిన రివ్యూ ఇచ్చింది. '48 గంటలు నిద్రపోలేదు. నా హార్ట్‌లో 'తేరే ఇష్క్ మే' ఇంకా బర్న్ అవుతోంది. ఫినామినల్ ధనుష్ సార్ .. మీరు చెప్పే అంటే ఇదే. రెహమాన్ సార్ మ్యూజిక్ నెక్స్ట్ లెవల్. కృతి సనన్ బ్రెత్ టేకింగ్ పర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఆనంద్ ఎల్ రాయ్ ప్యూర్ మాస్టర్ క్లాస్ డైరెక్షన్' అంటూ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించింది. ఇక ఈ పోస్ట్‌పై స్పందిస్తున్న షాలిని ఫ్యాన్స్.. ఆమె మంచి మనసుపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చక్కగా, తిని పడుకోవాలని.. ఆరోగ్యం పాడు చేసుకోవద్దని సూచిస్తున్నారు.



మరో యంగ్ హీరోకు కూడా నచ్చిందని.. చైతన్య జొన్నలగడ్డ ఓ ఇంపార్టెంట్ రోల్‌కు ఒకే చెప్పాడని తెలిపారు. ఆ తర్వాత నరేష్ అగస్త్యకు కథ చెప్పామని.. డైరెక్టర్ కూడా నరేష్ ఈ కథకు యాప్ట్ అని ఫైనల్ చేశారని తెలిపాడు. ఇక ఫరియా అబ్దుల్లా సాధామినిగా కంప్లీట్ డిఫరెంట్ క్యారెక్టర్ చేసతుందని.. ఇందులో ఓ సాంగ్ రాసి, పాడి, కొరియోగ్రఫీ కూడా చేసిందని తెలిపారు. బ్రహ్మానందం గారు ఫుల్ లెంత్ రోల్ చేశారని.. యోగీ బాబు రోల్ చాలా బాగుంటుందని తెలిపారు. రాజ్ కుమార్ కాసిరెడ్డి, వంశీధర్ కోసిగి మధ్య హిలేరియస్ కామెడీ వర్కవుట్ అయిందని... వాళ్లిద్దరికీ ఈ సినిమా ఫేమ్ తీసుకొస్తుందన్నారు. క్యారెక్టర్స్‌కు తగిన ఆర్టిస్టులనే తీసుకోవాలని అనుకున్నామని.. దాంతో సినిమా బడ్జెట్ అనుకున్నదాని కంటే ఎక్కువైందన్నారు. అప్పుడు యూఎస్‌లో ఉండే మా మిత్రులు వేణు, డా. సంధ్య గారు ప్రొడక్షన్ లో భాగమైందన్నారు. మూవీ కంటెంట్ మీద పూర్తి నమ్మకంతో ఉన్నామని.. హిట్ కొడుతామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త..

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ హైప్ క్రియేట్ అవుతోంది. ఇప్పటికే షూటింగ్ స్పాట్ పిక్స్ లీక్ కాగా మంచి బజ్ క్రియేట్ అయింది. ప్రస్తుతం హీరోయిన్ రుక్మిణీ వసంత్, తారక్ మధ్య సీన్స్ చిత్రీకరణ జరుగుతుండగా.. సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన హాట్ టాపిక్ మరొకటి కూడా నడుస్తోంది. ఈ మూవీకి రెండు పార్ట్స్ చిత్రీకరణ ఒకేసారి జరుగుతుందని.. మొదటి భాగం రిలీజ్ చేశాక.. రెండో భాగం 15 రోజుల వ్యవధిలో విడుదల చేస్తారని టాక్. ప్రాజెక్ట్‌పై అంత నమ్మకంతో ఉన్నారని.. ఈ సినిమాతో ఇండస్ట్రీ రికార్డులన్నీ బ్రేక్ చేస్తాడని.. తారక్ చరిత్ర తిరగరాయడం ఖాయమని అంటున్నారు ఫ్యాన్స్. 'వార్ 2'తో నిరాశలో ఉన్న అభిమానులు.. ఈ న్యూస్‌తో ఫుల్ ఖుష్ అవుతున్నారు. అప్‌డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నట్లు కామెంట్స్ చేస్తున్నారు. ఎప్పటిలాగే ప్రశాంత్ నీల్.. బ్లాక్ అండ్ వైట్ బ్యాక్ గ్రౌండ్‌ను యూజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



# 'గుర్రం పాపిరెడ్డి' కడుపుబ్బా నవ్విస్తాడు..

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తుండగా..మురళీ మనోహర్ దర్శకుడు. ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుండగా.. సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు నిర్మాతలు. ఇప్పటి వరకు తెరపై చూడని డార్క్ కామెడీ స్టోరీని ప్రజెంట్ చేయబోతున్నామని.. సాధారణంగా కొత్త నిర్మాతలు లవ్ స్టోరీ, యూత్ ఫుల్ కంటెంట్ చేస్తుంటారు కానీ తాము ఈ జానర్‌ను ఎంచుకునేందుకు కారణం కథలో బలమని చెప్పారు. ఈ కథ విని తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ చేస్తానన్నారని.. కానీ కుదరలేదన్నారు.









# ఉప్పల్‌లో మెస్సీ పండగ

**మొదటి పేజీ తరవాత..**

ఈ సందర్భంగా ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ మాట్లాడుతూ.. హైదరాబాద్ వచ్చి తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగు ప్రజలు చూపించిన అభిమానం ఎంతో శక్తినిచ్చిందన్నారు.

**గూస్ బంప్స్ తెప్పించిన మెస్సీ..**

దాదాపు ఉప్పల్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 10 నిమిషాల వరకు ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్ లో ఒకటో నెంబర్ జెర్సీ ధరించిన సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి జట్టు తరఫున మైదానంలో సందడి చేశారు. అటు లియోనెల్ మెస్సీ మాత్రం జెర్సీ లేకుండానే అపర్ణ టీం తరఫున బరిలోకి దిగారు. మ్యాచ్ ముగిసిన తర్వాత లియోనెల్ మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి మధ్య ఆసక్తికర సంఘటన జరిగింది. ఫుట్ బాల్‌ను తన స్టైల్‌లో రేవంత్‌రెడ్డి డీల్ చేస్తే, లియోనెల్ మెస్సీ మాత్రం తన శైలిలో ఆడారు. ఆ తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఉన్న ప్రేక్షకుల గ్యాలరీ వైపు బంతి పంపారు లియోనెల్ మెస్సీ. ఒకే ఒక్క షాట్ కు బంతి ప్రేక్షకుల గ్యాలరీలోని టాప్ ఎండ్ కు తగిలింది. తదనంతరం, గ్రౌండ్‌లో ఉన్న ప్లేయర్లతో పాటు లియోనెల్ మెస్సీ సరదాగా గడిపారు. ఈ సందర్భంగా లియోనెల్ మెస్సీతో ప్లేయర్లు ఫోటోలు కూడా దిగారు. ఇక ఈ లియోనెల్ మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియానికి వచ్చిన ఫ్యాన్స్ పండగ వాతావరణం కనిపించింది. వీళ్ల ఫ్రెండ్లీ మ్యాచ్‌ను అభిమానులు బాగా ఎంజాయ్ చేశారు.

## మెస్సికి మమతా బెనర్జీ క్షమాపణ..


మెస్సికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనెల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. ఈ సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చెబుతున్నాను' అని ఆమె అన్నారు.

## ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తా అరెస్ట్...

దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో గందరగోళ పరిస్థితుల ఘటనకు శతద్రు దత్తాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మెస్సీ ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తాను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. మెస్సీ పాల్గొన్న కార్యక్రమాన్ని నిర్వహించడంలో విఫలమైనందుకు గానూ.. ఆయన్ను బాధ్యుణ్ని చేస్తూ అరెస్ట్ చేసినట్లు కోల్‌కతా లా అండ్ ఆర్డర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావెద్ షమీమ్ ధృవీకరించారు.

# పది నిమిషాల్లో వెళ్లిపోయిన మెస్సి.. అభిమానుల ఆగ్రహం

## కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేస్తూ అసహనం



**కోల్‌కతా :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో పాల్గొంటున్నాడు. ఈనేపథ్యంలో మెస్సిని దగ్గరి నుంచి చూడాలని, అతడి ఆటను వీక్షించాలని కొన్ని రోజులుగా అభిమానులు ఎదురుచూశారు. ఇలాంటి సమయంలో అతడు అలా వచ్చి.. ఇలా స్టేడియం నుంచి వెళ్లిపోవడాన్ని అభిమానులు తట్టుకోలేకపోయారు. స్టేడియంలో పట్టుమని 10 నిమిషాలు కూడా ఉండలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేసి తమ అసహనం వ్యక్తం చేశారు. శనివారం కోల్‌కతాలోని వివేకానంద యువ భారతి సాల్ట్ లేక్ స్టేడియంలో ఈ పరిణామం చోటుచేసుకున్నాయి. తెల్లవారుజామున కోల్‌కతాలో దిగిన మెస్సి.. ఉదయం 11.30 గంటల సమయంలో సాల్ట్ లేక్ స్టేడియానికి వెళ్లాడు. అప్పటికే భారీ స్థాయిలో అభిమానులు అక్కడికి తరలివచ్చారు. రాజకీయ నేతలు, ఫుట్‌బాల్ మాజీ క్రీడాకారులు, కోచ్‌లు, ఇతర సభ్యులు ఆయన్ను చుట్టుముట్టడంతో స్టాండ్స్ నుంచి ఈ స్టార్‌ను చూసే అవకాశం అభిమానులకు లభించలేదు. అతడి చుట్టూ ఉన్నవారిని దూరం జరిపే ప్రయత్నాలు జరిగినప్పటికీ అవికూడా ఫలించలేదు. ఈ గందరగోళ పరిస్థితుల వల్ల ముందుగా నిర్ణయించిన రెండు ఈవెంట్లను నిర్వహించలేకపోయారు. భద్రతా కారణాల దృష్ట్యా 10 నిమిషాల్లోనే అతడిని నిర్వాహకులు స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు. అతడు వెళ్లిపోవడాన్ని చూసిన అభిమానులు సహనం కోల్పోయారు. టికెట్ కోసం భారీగా వెచ్చించి, కొన్ని గంటల పాటు వేచి చూసినవారు.. కనీసం మెస్సి నోటి నుంచి ఒక్క మాట కూడా వినలేకపోవడం వారిని అసహనానికి గురిచేసింది. అతడు వెళ్లగానే సాల్ట్ లేక్‌లోకి దూసుకొచ్చారు. అక్కడ ఏర్పాటుచేసిన టెంట్లు, ఇతర తాత్కాలిక నిర్మాణాలను ధ్వంసం చేశారు. అక్కడి భద్రతా సిబ్బంది వారిని నియంత్రించలేకపోవడంతో గంటపాటు ఈ గందరగోళం కొనసాగింది. ఈ ఈవెంట్ కోసం ఒక్కొక్కరూ రూ.4,500 నుంచి రూ.10వేల వరకు వెచ్చించారని తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు అందడంతో నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను గవర్నర్ ఆదేశించారు.



## ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**వుదయం, హనుమకొండ**



కమలాపూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. ''సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలి'' అని ఈటల రాజేందర్ అన్నారు.

**కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..**

ఆరోపణలు వస్తున్న బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వల్లకాడులా మారే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పేదల ఇళ్లను కూలుస్తుందా?.. పెద్దల ఆస్తులను కాపాడుతుందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గ్రామాల అభివృద్ధిలో తన వంతు సహకారం తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. తన స్వగ్రామం కమలాపూర్‌లో తనను తొక్కేయాలని చూశారని ఆరోపించారు. కొంతమంది తన గురించి మాట్లాడారని.. వాళ్లను ప్రజలు తొక్కేశారని విమర్శించారు. నిస్వార్థంతో పనిచేసే తమ అభ్యర్థులను గెలిపించినందుకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబ్బు తిరిగి ఇవ్వాలని ఇంటింటికి తిరిగిన ఓడిన అభ్యర్థి

### ఓటర్లను బాలరాజుగౌడ్ వేడుకోలు

**వుదయం, నార్కెట్‌పల్లి**

ఎన్నికలన్నాక గెలుపోటములు సహజం.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలవడం అసాధ్యం. కొందరు మాత్రమే విజయం సాధిస్తుంటారు. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు కొందరికి మోదం మిగిల్చగా.. మరికొందరికి దుఃఖాన్ని మిగిల్చింది. నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం ఔరవాణిలో తొలి విడతలో 1577 ఓట్లు ఉన్న గ్రామపంచాయతీకి ఎన్నికలు జరిగాయి. ప్రధాన పార్టీల మద్దతుదారులతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థితో కలిసి నలుగురు బరిలో నిలిచారు. ఇందులో కాంగ్రెస్ మద్దతుదారుడు జక్కల పరమేష్ విజయం సాధించాడు. ద్వితీయ స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి బాలరాజుగౌడ్ నిలిచారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన 10 లక్షల పైగా ఖర్చు చేశాడట. అయినా ఓటమి చెందడంతో అతను తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. దీంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని ఓడిన అభ్యర్థి ఇంటింటికి తిరిగి అడుగుతున్నారు. దేవుడు చిత్రపటం పట్టుకొని డబ్బులు ఇవ్వాలంటూ తిరుగుతున్నారు. డబ్బులు తీసుకుని ఓటు వేయని వారు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని వేడుకుంటున్నారు. అప్పు చేసి ఎన్నికల్లో ఖర్చు పెట్టామని.. తమ డబ్బులు తమకు ఇవ్వాలంటూ అభ్యర్థి భార్య చేతిలో పురుగుల మందు డబ్బా చేత పట్టుకుని గ్రామ ఓటర్లను వేడుకుంటున్నాడు. అయితే ఓట్లు వేశామంటూ దేవుడిపై పలువురు ప్రమాణం చేశారు. అందరూ ఓట్లు వేశారు మరి తాను ఎలా ఓడిపోయానంటూ అభ్యర్థి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు.



## 14 వ తేదీన సమాచార శాఖ రిటైర్డ్ ఉద్యోగుల సమ్మేళనం

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

సమాచార, పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) వార్షిక ఆత్మీయ సమ్మేళనాన్ని14 వ తేదీ, ఆదివారం నిర్వహిస్తున్నట్టు శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలిపింది. ఖైరతాబాద్ లోని రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి, సమాచార శాఖ పూర్వ కమీషనర్ జీ.ఎన్. ఫణికుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో లీగల్ అంశాలపై ప్రసంగం , యోగా, ఆరోగ్య విషయాలపై ప్రత్యేక క్లాసులు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని సన్మానించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.

## మంత్రాల నెపంతో వ్యక్తి హత్య

### కాల్చి బూడిద చేసిన గ్రామస్తులు..

**వుదయం, నిర్మల్ :**

మంత్రాలు చేస్తున్నాడనే నెంపతో ఓ వృద్ధున్ని గ్రామస్తులు అత్యంత కిరాతకంగా హత్య చేసి కాల్చి చంపిన ఘటన నిర్మల్ జిల్లా ఉడుంపూర్ గ్రామపంచాయితీ పరిధిలో వెలుగు చూసింది. గండి గోపాల్‌పూర్‌కు దేశినేని భీమయ్య (55) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు మూతి మల్లేష్ (23), నరేష్ (21) అనే ఇద్దరు యువకులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా దట్టమైన అడవిలో కాల్చి పడేశారు. ఈ నెల 10న ఈ దారుణం చోటు చేసుకోగా ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పశువులను అడవిలోకి మేతకు తీసుకు వెళ్లిన స్థానిక పశువుల కాపారులకు అడవిలో బూడిద, కొంత భాగం మిగిలిన ఎముకలు కనిపించాయి. అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. గ్రామంలోని భీమయ్య కనిపించకుండా పోవడం అడవిలో మృతదేహాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించడంతో అనుమానం వచ్చి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానస్తులను అదుపులోకి తీసుకుని విచారించగా.. తామే హత్య చేసినట్లు నిందితులు మల్లేష్, నరేష్‌లు ఒప్పుకున్నారు. తన తల్లి అనారోగ్యానికి గురవడంతో భీమయ్యే మంత్రాలు చేశాడని బావించిన ఇద్దరు అన్నదమ్ములు.. భీమయ్యను కర్రలతో చితకబాది హత్య చేసినట్టు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. చనిపోయాడని నిర్ధారించుకున్నాక అడవిలో చితి పేర్చి కాల్చి వేశామని తెలిపారు. దీంతో నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.





# విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం

**మొదటి పేజీ తరవాత..**

మంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి ఉపాధ్యాయుల భర్తీ, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ ఎడ్యుకేషన్ వరకు విద్యారంగంలోని ప్రతి దశలో సమగ్ర మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. బ్రెయిన్ ఫీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహించిన ఈటీ టెక్ ఎక్స్ – 6వ ఎడిషన్ కార్యక్రమానికి శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వేగంగా మారుతున్న విద్యా ప్రపంచంలో ఈటీ టెక్ ఎక్స్ వంటి వేదికలు అత్యంత అవసరమని, టెక్నాలజీ–విద్య కలిసి భవిష్యత్తును ఎలా నిర్మించాలి అనే అంశంపై ఆలోచించేందుకు, చర్చించేందుకు ఇవి దిశా నిర్దేశం చేస్తున్నాయని అన్నారు.

కుల, మత భేదాలకు అతీతంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులందరూ ఒకే క్యాంపస్‌లో అన్ని సౌకర్యాలతో కలిసి చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.21,000 కోట్ల పెట్టుబడి పెడుతున్నామని చెప్పారు. ప్రతి పాఠశాలను 25 ఎకరాల విశాల ప్రాంగణంలో, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో 2024 డీఎస్సీ ద్వారా పది వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని మంత్రి తెలిపారు. 2024 సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అమలు చేస్తున్నామని, దీనికోసం ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.140 కోట్ల వ్యయాన్ని భరిస్తోందని మంత్రి వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (ఏఏపీసీ) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.642 కోట్ల వ్యయంతో 59 వేల మౌలిక సదుపాయాల పనులు పూర్తి అయ్యాయన్నారు. పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదుల మరమ్మతులు, నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకి అప్పగిస్తూ సుమారు రూ.146 కోట్ల నిధులు కేటాయింపు చేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ యూనివర్సిటీ ఈ సంవత్సరం నుంచే స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రారంభించనుందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి యువతకు తక్షణ ఉపాధి కల్పించడమే లక్ష్యమని అన్నారు. అదే విధంగా, యువత పరిశ్రమలకు తగిన నైపుణ్యాలు నేర్చుకునేలా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా తెలంగాణ ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది చారిత్రాత్మక ముందడుగు అని పేర్కొన్నారు. అన్ని చర్యలతో విద్యార్థులకు విస్తృత అవకాశాలు లభిస్తాయని, యువతకు ఉపాధి అవకాశాలు బలపడతాయని, రాష్ట్రంలో వృత్తి ఆధారిత విద్యకు బలమైన పునాది పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# ఉపాధిని బలహీనపర్చేందుకే కొత్త జీవోలు

- పేరు మార్పే కాదు రూ.2.50 లక్షల కోట్ల నిధులు ఇవ్వాలి
- ఏఐఏడబ్ల్యూయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



**న్యూ ఢిల్లీ :** కేంద్ర క్యాబినెట్‌లో ఇప్పటి వరకు ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూజ్య బాపూజీ చేరుస్తూ పూజ్య బాపు గ్రామీన్ రోజ్ గార్ యోజనగా పేరు మార్చుతున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించడం చాలా దారుణమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. శనివారం ఢిల్లీ కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసి మీడియా సమావేశంలో బి వెంకట్ పాల్గొని మాట్లాడారు. మోడీ అధికార పగ్గాలు చేపట్టాక ఉపాధి హామీపై కక్ష కొట్టారని విమర్శించారు. చట్టాన్ని బలహీన పర్చేందుకు కొత్త కొత్త జీవోలకు రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో క్రమంగా నిధులను తగ్గిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో 1.37 శాతంకు కుదించారని, మెరిటెయల్ కు 10% కు మించి ఖర్చు చేయకూడదని చట్టంలో ఉన్న దానిని అతిక్రమించి 40 శాతంకు పెంచి కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉపాధి హామీని మార్చారని విమర్శించారు. చట్టానికి ఆధార్ ప్రామాణికమే కాదని సుప్రీం కోర్టుకు చెప్పిన ఉపాధి హామీ ఆధార్‌కు అనుసంధానం చేసి కోటికి పైగా జాబ్ కార్డులు, 7 కోట్ల మంది ఉపాధి హామీని లబ్దిదారులకు రద్దు చేశారని వెంకట్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడే ఈ చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేస్తే వచ్చే లాభం ప్రారంభ అనుభవాలు ఉన్నవి కాబట్టి పేరు మార్చి జాతిపిత మహాత్మాగాంధీ పేరు మీద లబ్ది పొందాలని తపన తప్ప మోడీ ప్రభుత్వంకు ఉపాధి హామీ చట్టంపై అభిమానం లేదని తెలిపారు.

## రామేశ్వరం కేఫ్‌లో అఖిలేష్ యాదవ్, కేటీఆర్ భోజనం

**మొదటి పేజీ తరవాత..**

'రామేశ్వరం కేఫ్'లో మధ్యాహ్న భోజనం చేశారు. నగరంలో ఎంతో ఆదరణ పొందిన రామేశ్వరం కేఫ్ రుచుల గురించి, అక్కడ లభించే ప్రత్యేకమైన టిఫిన్స్ గురించి తెలుసుకున్న అఖిలేష్ యాదవ్ ఆసక్తి కనబరచడంతో, కేటీఆర్ అక్కడే మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేశారు. సరదాగా సాగిన ఈ విందులో ఇరువురు నేతలు దక్షిణాది రుచులను ఆస్వాదిస్తూనే.. పలు రాజకీయ, సమకాలీన అంశాలపై కాసేపు ముచ్చటించారు. వీరి రాక సందర్భంగా రామేశ్వరం కేఫ్ యజమాని శరత్ ఇరువురు నేతలకు ఘన స్వాగతం పలికి తగిన ఏర్పాట్లు చేశారు. అక్కడి వంటకాలను రుచి చూసిన అఖిలేష్ యాదవ్.. వాటి నాణ్యతను, రుచిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. హైదరాబాద్‌లోనూ రామేశ్వరం కేఫ్‌ను ఇంత విజయవంతంగా నడుపుతుండటం పట్ల యజమాని శరత్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు అఖిలేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. రామేశ్వరం కేఫ్‌లో లంచ్ కార్యక్రమం ముగిసిన అనంతరం, అఖిలేష్ యాదవ్ మరియు కేటీఆర్ అక్కడి నుండి బయలుదేరి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు.

# తెలంగాణ క్యూఆర్ కోడ్‌తో చేనేత శాలువా

- ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సిరిసిల్లకు చెందిన నేతన్న నల్ల విజయ్ కుమార్‌కు అభినందన

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ క్యూఆర్ కోడ్‌తో రూపొందించిన చేనేత శాలువాను నంది నగర్ నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా పోగు బంధంతో పాటు ఫోన్ బంధం ఏర్పడేలా, తెలంగాణ చరిత్రను తెలిపే ప్రత్యేక శాలువాను సిరిసిల్లకు చెందిన నేతన్న నల్ల విజయ్ కుమార్ నేసారు. తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు, విశిష్ట కట్టడాలు, సంప్రదాయాలు, కేసీఆర్ గారు చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ఈ శాలువాను రూపొందించారు. ఈ సందర్భంగా నేతన్న నల్ల విజయ్ కుమార్‌ను కేటీఆర్ అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగా గెలిచిన సర్పంచులకే అభినందన...**

వచ్చే 10 రోజుల పాటు జిల్లాల వారీగా కొత్తగా గెలిచిన సర్పంచులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ కానున్నారు. శనివారం హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో పలు జిల్లాల నుంచి తరలివచ్చిన నూతన సర్పంచులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వందలాదిగా తరలివచ్చిన సర్పంచులు, పార్టీ నేతలతో కేటీఆర్ నివాసం కోలాహలంగా మారింది. రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి అద్భుత విజయం సాధించిన నూతన సర్పంచులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# తిరువనంతపురం కార్పొరేషన్ బీజేపీ వశం

- కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర..
- కార్యకర్తలు చేసిన కృషి వల్లే ఓడించాం
- ప్రధాని నరేంద్ర మోడీ హర్షం

**తిరువనంతపురం :** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో బీజేపీ 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు.

**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించగలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి బీజేపీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.



ఎన్నికల ఫలితాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి: శశిథరూర్ తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలా సార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# డిసెంబర్ 19 నుంచి 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్

- పుస్తక స్ఫూర్తి, బాలోత్సవంతో ప్రణాళికాబద్ధంగా నిర్వహణ: హెచ్‌బిఎఫ్ సొసైటీ
- తెలుగు ప్రముఖులు అందెశ్రీ, అనిశెట్టి రజిత, కొంపల్లి వెంకట్‌గౌడ్ పేర్లతో వేదికలు

**వుదయం, హైదరాబాద్ :**

తెలంగాణ సాహితీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ఈ నెల 19 నుంచి 29 వరకు 11 రోజుల పాటు అద్భుత రీతిలో, ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. పుస్తకం విశిష్టత, దాని ప్రయోజనాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే తమ అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు కవి యూకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్. వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి మాట్లాడారు. పుస్తకాన్ని, దాని ప్రాముఖ్యతను సమాజానికి తెలియజెప్పడంతో పాటు, మంచి సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈసారి పుస్తక విక్రయాలు, కొనుగోళ్లతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా.. పుస్తక స్ఫూర్తి కార్యక్రమం ఉంటుందన్నారు. బాలోత్సవం (పిల్లల కోసం ప్రత్యేక సెషన్లు), పుస్తకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తాజాగా హైదరాబాద్‌పై జాతీయ స్థాయిలో వచ్చిన పుస్తకాలపై ప్రత్యేక సెషన్, బాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిపై ప్రత్యేక సెషన్, పుస్తక ప్రదర్శన ప్రాంగణాలు, వేదికలకు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా సాహిత్య రంగానికి విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను కమిటీ చర్చించి, విజ్ఞాపనల తర్వాత నిర్ణయించింది. ప్రజాకవి అందెశ్రీ ప్రాంగణంగా ఏర్పాటు చేయనుండగా.. ప్రధాన వేదికకు కొంపల్లి వెంకట్‌గౌడ్‌గా.. రైటర్స్ పాయింట్ (రైటర్స్ స్టాల్స్) ప్రొఫెసర్ ఎస్.వి.రామారావు, మీడియా పాయింట్ (జర్నలిస్ట్ స్టాల్స్) స్వేచ్ఛ ఒటారికర్ ఏర్పాటు చేస్తున్నారు.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.